# మనం

/manamnews
www.manamnews.com

జనం కోసం అక్షర యజ్ఞం..

హైదరాబాద్ | సోమవారం • 6-2-2022 • సంపుటి:7 • సంచిక:7 • పేజీలు:12 • వెల:రూ.5

HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA


మాఘమాసం, సోమవారం, తిథి: పాడ్యమి, రేపు ఉ.2.18 వరకు, నక్షత్రం: మఖ, మ.3.13 నుంచి రేపు మ.3.03 వరకు, వర్జ్యం: ఉ.4.24-6.11 వరకు, దుర్ముహూర్తం: మ.12.07-12.52 వరకు, రాహుకాలం: ఉ.8.15-9.40 వరకు

## దా'రుణ' యాప్‌లపై కేంద్రం కొరడా!

138 బెట్టింగ్ యాప్‌లు,
94 లోన్ యాప్‌లపై కేంద్రం కఠిన నిర్ణయం

2

## కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు 'డీఏ' పెంపు?

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5:** కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పింఛన్దారులకు కేంద్ర ప్రభుత్వం చెల్లించే కరవు భత్యాన్ని నాలుగు శాతం మేర పెంచే అవకాశం ఉంది. దీంతో మూల వేతనంలో డీఏ ప్రస్తుతం ఉన్న 38 శాతం నుంచి 42 శాతానికి పెరగనుంది. ఈ విషయమై ఆల్ ఇండియా రైల్వేమెన్ ఫెడరేషన్ జనరల్ సెక్రటరీ శివ గోపాల్ మిశ్ర ఓ వార్తాసంస్థ తో మాట్లాడారు. 'గతేడాది డిసెంబరుకు సంబంధించిన 'పారిశ్రామిక కార్మికుల కోసం వినియోగదారుల ధరల సూచీ ఆధారంగా డీఏ నాలుగు శాతం పెరిగి 42 శాతానికి చేరుకునే అవకాశం ఉంది' అని చెప్పారు. ఆర్థిక శాఖ ఈ మేరకు డీఏ పెంపు ప్రతిపాదనను ..మిగతా 2లో

# నాగలి పట్టే చేతులు.. శాసనాలు చేయాలి

### బీఆర్ఎస్‌కు అధికారమిస్తే జలవిధానం పూర్తిగా మార్చేస్తాం

ఎన్నో ప్రభుత్వాలు మారినా.. కనీస వసతులు కరువు

రైతుల ఆత్మహత్యలు ఆగడం లేదు

'అబ్ కీ బార్.. కిసాన్ సర్కార్' మా నినాదం

దేశంలోని రైతులందరికీ 24 గంటల ఉచిత విద్యుత్

దేశవ్యాప్తంగా 'దళితబంధు' అమలుచేస్తాం

మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్‌లిస్తాం

భారత్ పేద దేశం ఎంతమాత్రం కాదు

ప్రైవేటీకరణ పేరుతో ప్రభుత్వ ఆస్తులు అమ్మేస్తున్నారు

బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్

**నాందేడ్, ఫిబ్రవరి 5 (మనం న్యూస్):** దేశ పరిస్థితులను చూసిన తర్వాత టీఆర్ఎస్ బీఆర్ఎస్‌గా మార్చామని తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. దేశంలో మార్పు తీసుకొచ్చేందుకే ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. పార్టీని దేశమంతటా విస్తరించాలనే లక్ష్యంతో నాందేడ్‌లోని సచ్ఖండ్ బోర్డ్ మైదానంలో ఏర్పాటు చేసిన బహిరంగసభకు కేసీఆర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మహారాష్ట్రలోని పలువురు నాయకులకు బీఆర్ఎస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ.. ఛత్రపతి శివాజీ, అంబేద్కర్, పూలే వంటి మహనీయులకు జన్మనిచ్చిన పుణ్యభూమి మహారాష్ట్రలో సభ నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. 'దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లయింది. ఎన్నో ప్రభుత్వాలు మారాయి. ఎందరో నేతలు ఎన్నో మాటలు చెప్పారు. కానీ, ఆ మేరకు మార్పులు రాలేదు. 75 ఏళ్ల స్వాతంత్ర్యం తర్వాత కూడా కనీసం తాగునీరు, విద్యుత్ ఇవ్వలేని పరిస్థితులు ఉన్నాయి. మహారాష్ట్రలో ఎందరో రైతులు ఆత్మహత్య చేసుకుంటున్నారు. రైతులు ఎంతో కష్టపడి పంటలు పండించినప్పటికీ ఆత్మహత్యలు తప్పట్లేదు. అందుకే 'అబ్కీ బార్.. కిసాన్ సర్కార్' నినాదంతో భారాస వచ్చింది. ఎన్నాళ్లో ఎదురు చూశాం. ఇప్పుడు సమయం వచ్చింది. నాగలి పట్టే చేతులు.. శాసనాలు చేయాల్సిన రోజులు వచ్చాయి.' అని కేసీఆర్ అన్నారు.

**రాజకీయ పోరాటం కాదు.. జీవన్మరణ పోరాటం**

ఎన్నికల్లో గెలవాల్సింది నేతలు కాదని, ప్రజలు, రైతులు గెలవాలని సీఎం కేసీఆర్ అన్నారు. ''భారత్ పేద దేశం ఎంతమాత్రం కాదు. భారత్ అమెరికా కంటే ధనిక దేశం ..మిగతా 2లో

## నేడు రాష్ట్ర బడ్జెట్

రూ. 3 లక్షల కోట్లు ఉండే అవకాశం..

కొత్త పథకాలను ప్రకటించనుందా?

ఆమోదం తెలిపిన మంత్రివర్గం

2

## పాకిస్థాన్ మాజీ అధ్యక్షుడు ముషారఫ్ కన్నుమూత!

**దుబాయ్, ఫిబ్రవరి 5:** పాకిస్థాన్ మాజీ అధ్యక్షుడు పర్వేజ్ ముషారఫ్ (79) కన్నుమూసినట్లు ఆ దేశ వార్తాసంస్థలు కథనాలు వెలువరిస్తున్నాయి. గతకొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన దుబాయ్‌లోని అమెరికన్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచినట్లు పేర్కొంటున్నాయి. ఈ విషయాన్ని ముషారఫ్ కుటుంబసభ్యులు ధ్రువీకరించినట్లు పాకిస్థాన్‌కు చెందిన 'జియో న్యూస్' వెల్లడించింది. దేశ విభజనకు ముందు 1943 ఆగస్టు 11న ఢిల్లీలో జన్మించిన ముషారఫ్.. దేశ విభజన తర్వాత కుటుంబంతో కలిసి పాకిస్థాన్‌కు వెళ్లిపోయారు. ఆ తర్వాత సైన్యంలో చేరి ..మిగతా 2లో

## మధ్యప్రదేశ్‌లో దారుణ ఘటన



58 ఏళ్ల మహిళపై 16 ఏళ్ల బాలుడు అత్యాచారం..

అనంతరం కొడవలితో నరికి హత్య

**భోపాల్, ఫిబ్రవరి 5:** మధ్యప్రదేశ్‌లో రేవా జిల్లాలో దారుణం జరిగింది. 16 ఏళ్ల బాలుడు 58 ఏళ్ల మహిళపై అత్యాచారం చేసి ఆమెను దారుణంగా కొడవలితో నరికి హత్య చేశాడు. ఆ బాలుడు రెండేళ్ల క్రితం ఓ ఫోన్ చోరీ కూడా చేశాడని పోలీసులు ఆదివారం వెల్లడించారు. ఈ సంఘటన ..మిగతా 2లో

## నేటి నుంచే రేవంత్ పాదయాత్ర..

సమ్మక్క సారలమ్మ జాతర నుంచి ప్రారంభం

రెండు నెలల పాటు కొనసాగే ఛాన్స్..

**హైదరాబాద్, ఫిబ్రవరి 5 (మనం న్యూస్):** తెలంగాణలో పాదయాత్రల ట్రెండ్ నడుస్తోంది. నడిస్తే.. అధికారంలోకి వస్తామన్న దృఢ నమ్మకంతో పాదయాత్ర చేసేందుకు ఒక్కొక్కరుగా క్యూ కడుతున్నారు. బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు బండి సంజయ్, వైఎస్ఆర్టీపీ అధ్యక్షురాలు ..మిగతా 2లో

## యువత క్రీడలపై దృష్టి సారించాలి

దేశానికి మంచి పేరు తీసుకురావాలి

ఫిట్‌గా ఉన్న మీరందరూ సూపర్ హిట్ అవుతారు..

మహాఖేల్‌లో క్రీడాకారులను ఉద్దేశించి ప్రధాని మోదీ వ్యాఖ్యలు

**జైపూర్, ఫిబ్రవరి 5:** యువత క్రీడలపై దృష్టి సారించి, దేశానికి మంచి పేరు తీసుకురావాలని ప్రధాని నరేంద్ర మోదీ ఆకాక్షించారు. క్రీడల్లో కొనసాగేందుకు యువతను కేంద్రం ప్రోత్సహిస్తోందన్నారు. భారత యువతకు సాధ్యం కానిది ఏదీ లేదన్న ప్రధాని.. జైపూర్ మహాఖేల్ క్రీడా ప్రతి భకు ఒక వేదుక అని ..మిగతా 2లో

## విండ్‌ఫాల్ ట్యాక్స్ రూ.1900 నుంచి రూ.5050కి పెంపు!

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5:** దేశీయంగా ఉత్పత్తి చేసే ముడి చమురుపై విధించే అదాటు పన్నును ప్రభుత్వం పెంచింది. డీజిల్, విమాన ఇంధనం ఎగుమతిపై విధించే సుంకాన్ని సైతం పెంచుతున్నట్లు ప్రకటించింది. టన్ను చమురుపై అదాటు పన్నును రూ.1,900 నుంచి రూ.5,050కు పెంచింది. ఎగుమతి చేసే లీటర్ డీజిల్‌పై పన్నును రూ.5 నుంచి రూ.7.5కు సవరించింది. లీటర్ విమాన ఇంధనంపై రూ.3.5 నుంచి రూ.6కు పెంచింది. ఫిబ్రవరి 4 నుంచే కొత్త పన్నులు అమల్లోకి వచ్చాయి. గత నెల అదాటు పన్ను, ..మిగతా 2లో

## నెలాఖరులోపు తెలంగాణలో రాష్ట్రపతి పాలన..

### కాంగ్రెస్ ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డి

**కోదాడ, ఫిబ్రవరి 5 (మనం న్యూస్):** కాంగ్రెస్ ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో ఈనెల చివరి నాటికి శాసనసభ రద్దయ్యి.. రాష్ట్రపతి పాలన రానుందని వ్యాఖ్యానించారు. రాష్ట్రపతి పాలనలో ముందస్తు ఎన్నికలు జరపాలని కేంద్రాన్ని కోరతామని చెప్పారు. రాహుల్ గాంధీ పాదయాత్రతో దేశంలో కాంగ్రెస్ గాలి వీస్తోందన్నారు. బీజేపీ మతపరంగా దేశాన్ని చిన్నాభిన్నం చేస్తోందని విమర్శించారు. సూర్యాపేట ..మిగతా 2లో

## ప్రతి పౌరుడికి అందుబాటులో న్యాయవ్యవస్థ

న్యాయవ్యవస్థ పట్ల ప్రజా విశ్వాసం సంరక్షణకు కృషి చేయాలి

పెండింగ్ కేసుల పరిష్కారానికి అందరూ సహకరించాలి

రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఉజ్జల్ భూయాన్

**పెద్దపల్లి, ఫిబ్రవరి 5 (మనం ప్రతినిధి):** న్యాయ వ్యవస్థపై ప్రజలకు ఉన్న నమ్మకాన్ని సంరక్షించే దిశగా మనమంతా కృషి చేయాలని రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఉజ్జల్ భూయాన్ అన్నారు. ధర్మారం మండలంలోని నంది మేడారం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన జూనియర్ సివిల్ జడ్జి కోర్టును ఆదివారం ఆవిష్కరించేందుకు ..మిగతా 2లో

2

## డీజీపీ అంజనీకుమార్‌ను తక్షణమే ఏపీకి పంపాలి

బీజేపీ ఎమ్మెల్యే రఘునందన్

## కూకట్‌పల్లిలో ఐదుగురు సభ్యులు గల డ్రగ్స్ ముఠా అరెస్టు

**హైదరాబాద్, ఫిబ్రవరి 5 (మనం న్యూస్):** జల్సాలకు అలవాటు పడ్డ ఐదుగురు యువకులు సులభంగా డబ్బులు సంపాదించాలనే ఆశతో నగరంలో డ్రగ్స్‌ను విక్రయిస్తూ పోలీసులకు చిక్కారు. వీరి వద్ద నుంచి 18 గ్రాముల ఎండీఎంఏ అనే డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఆదివారం కూకట్‌పల్లి ..మిగతా 2లో

## మంచిమాట

విత్తు మంచిదైతే మొక్క ఎక్కడైనా మొలుస్తుంది. నీ ఆలోచన మంచిదైతే ఎన్ని అడ్డంకులు వచ్చినా తప్పక గెలుస్తావు.

శుభోదయం

## తెలుగు రాష్ట్రాలను వణికిస్తున్న చలి

ఏజెన్సీ ప్రాంతాల్లో చలి చంపేస్తోంది

**అమరావతి/హైదరాబాద్, ఫిబ్రవరి 5 (మనం న్యూస్):** తెలుగు రాష్ట్రాల్లో చలిపులి పంజా విసురుతోంది. ఏపీలోని ఏజెన్సీ ప్రాంతాల్లో చలి చంపేస్తోంది. కొండ ప్రాంతాల్లో ఉండేవారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అరకు, లంబసింగిలలో కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఇటు తెలంగాణలో చలి కొనసాగుతోంది. ఉమ్మడి మెదక్ జిల్లాలో చలి తీవ్రత ఏర్పడింది. సంగారెడ్డి జిల్లాలో 10.4 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రత నమోదు అయింది. సిద్దిపేట జిల్లాలో 11.2 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది. మెదక్ జిల్లాలో 12.5 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు ..మిగతా 2లో

## హైదరాబాద్‌లో ఉగ్రదాడులకు పాకిస్థాన్ ప్లాన్..

భారత్‌లో అలజడి సృష్టించేందుకు ప్రయత్నిస్తోంది

ఎన్ఐఏ రిపోర్టులో వెల్లడి..

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5:** దాయాది దేశం పాకిస్థాన్ మరోసారి భారత్‌లో అలజడి సృష్టించేందుకు ప్రయత్నిస్తోంది. ఉగ్రవాద దాడులకు ప్లాన్ చేస్తున్నట్లు జాతీయ దర్యాప్తు సంస్థ(ఎన్ఐఏ) ..మిగతా 2లో

# దా'రుణ' యాప్‌లపై కేంద్రం కొరడా!

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5: దేశంలో అడ్డగోలుగా పుట్టుకొస్తూ ప్రజలను ఆకర్షించి ఆ తర్వాత వారి మానసిక వేదనకు కారణమవుతున్న రుణ, బెట్టింగ్ యాప్‌లపై కొరడా ఝుళిపించేందుకు కేంద్రం రంగం సిద్ధమైంది. ఈ యాప్‌ల ద్వారా చిన్న మొత్తంలో రుణాలు పొందిన సామాన్యుల్ని ఘోరంగా దోపిడీకి, వేధింపులకు గురిచేసి అనేకమంది ఆత్మహత్యలకు దారితీస్తోన్న ఈ దా'రుణ' యాప్‌ల వ్యవహారంపై కేంద్రం కఠిన నిర్ణయం తీసుకుంది. ప్రజల నుంచి వస్తోన్న ఫిర్యాదులను దృష్టిలో ఉంచుకొని చైనాతో సంబంధం ఉన్న 138 బెట్టింగ్ యాప్‌లు, 94 రుణ చెల్లింపుల యాప్‌లను అత్యవసర ప్రాతిపదికన నిషేధించేందుకు సిద్ధమైంది. ఈ మేరకు కేంద్ర ఐటీ శాఖకు హోంశాఖ వ్యవహారాల శాఖ నుంచి ఈ వారంలో ఆదేశాలు జారీ అయినట్టు సమాచారం. ఈ యాప్‌లను బ్లాక్ చేసే ప్రక్రియను ఇప్పటికే కేంద్ర ఐటీశాఖ ప్రారంభించినట్టు ప్రభుత్వ ఉన్నత వర్గాలు పేర్కొన్నట్టు సమాచారం. ఐటీ చట్టంలోని సెక్షన్ 69 ప్రకారం ఈ యాప్‌లు దేశ సార్వభౌమత్వం, సమగ్రతకు విఘాతం కలిగించేలా ఉన్నాయని నిర్ధారణకు వచ్చిన తర్వాత ఈ చర్యలు తీసుకుంటున్నట్టు సమాచారం. చైనా వ్యక్తులు ఈ యాప్‌లకు డైరెక్టర్లుగా భారతీయుల్ని నియమించి తమ వ్యూహాలను అమలు చేస్తున్నట్టుగా తెలుస్తోంది. నిరాశకు గురైన వ్యక్తులు ఈ యాప్‌ల ద్వారా రుణాలు తీసుకొనేందుకు ఆకర్షితలవుతున్నారు.. ఆ తర్వాత యాప్ నిర్వాహకులు ఏటా దాదాపు 3వేల శాతం మేర వడ్డీని పెంచేస్తున్నారు. రుణం తీసుకున్నవారు ఒకవేళ ఏదైనా పరిస్థితుల వల్ల వడ్డీని చెల్లించలేని పరిస్థితి ఏర్పడితే ఈ యాప్‌లకు చెందిన ప్రతినిధులు వారిపట్ల చాలా దారుణంగా వేధింపులకు పాల్పడుతున్నారు. వారికి అసభ్యకరమైన సందేశాలు పంపడంతో పాటు వారి ఫోన్‌లో ఉన్న ఫొటోలను తీసుకొని మార్ఫింగ్ చేసి వాటిని బయటపెడతామని బెదిరించడం వంటి కిరాతక చర్యలకు పాల్పడుతున్నారు. మరీ ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో ఇలాంటి రుణాలు తీసుకున్నవారు లేదా బెట్టింగ్ యాప్‌లలో డబ్బులు పోగొట్టుకొని కొందరు ఆత్మహత్యలకు పాల్పడటంతో ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. తెలంగాణతో పాటు ఒడిశా, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలతో పాటు కేంద్ర ఇంటెలిజెన్స్ ఏజెన్సీలు సైతం ఈ యాప్‌లపై చర్యలు తీసుకోవాలని కేంద్రాన్ని కోరడంతో.. రంగంలోకి దిగిన కేంద్ర హోంశాఖ గత ఆరు నెలల క్రితం 28 చైనా రుణ చెల్లింపు యాప్‌లను విశ్లేషించింది. అయితే, 94 యాప్‌లు ఈ-స్టోర్లలో అందుబాటులో ఉన్నాయని, మరికొన్ని థర్డ్-పార్టీ లింక్‌ల ద్వారా పనిచేస్తున్నట్టు గుర్తించింది. ఇదిలా ఉండగా.. 2020 జూన్ నుంచి కేంద్ర ప్రభుత్వం 2వేలకు పైగా చైనా యాప్‌లపై నిషేధం విధించిన విషయం తెలిసిందే. వీటిలో టిక్‌టాక్, షేరిట్, వియ్‌చాట్, హలో, లైకీ, యూసీ న్యూస్, బిగో లైవ్, యూసీ బ్రౌజర్ తదితర అనేక యాప్‌లు ఉన్నాయి.

## కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు 'డీఏ' పెంపు?

(మొదటిపేజీ తరువాయి)

కేంద్ర కేబినెట్ ముందు ఉంచనుందని తెలిపారు. ఒకవేళ ఈ ప్రతిపాదనను కేంద్రం ఆమోదిస్తే.. తాజా డీఏ పెంపు జనవరి 1, 2023 నుంచి అమల్లోకి వస్తుంది. ప్రస్తుతం కోటి మంది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు 38 శాతం కరవు భత్యం పొందుతున్నారు. డీఏలో చివరి సవరణ సెప్టెంబర్ 28, 2022న జరిగింది. ఇది జులై 1, 2022 నుంచి అమల్లోకి వచ్చింది. ఏటా రెండుసార్లు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల డీఏను కేంద్రం సవరిస్తూ ఉంటుంది. పెరుగుతున్న ధరలకు పరిహారంగా ఉద్యోగులు, పెన్షనర్లకు డీఏ అందజేస్తారు.

## పాకిస్థాన్ మాజీ అధ్యక్షుడు ముషారఫ్ కన్నుమూత!

(మొదటిపేజీ తరువాయి)

అంచెలంచెలుగా ఆ దేశాధ్యక్షుడి స్థాయికి ఎదిగారు. 2001 నుంచి 2008 వరకు పాకిస్థాన్ అధ్యక్షుడిగా పనిచేశారు. అభిశంసనను తప్పించుకొనేందుకు తన పదవికి రాజీనామా చేశారు. పాక్ సైనికదళాల ప్రధానాధికారిగా పనిచేసిన ముషారఫ్.. 1999లో నవాజ్ షరీఫ్ సర్కార్‌పై తిరుగుబాటు చేసి సైనిక పాలకుడిగా పగ్గాలు చేపట్టారు. రెండేళ్ల తర్వాత పాక్ అధ్యక్ష బాధ్యతలు స్వీకరించారు. కార్గిల్ యుద్ధానికి ముషారఫ్ ప్రధాన కారకుడు. 2016 నుంచి ఆయన దుబాయిలోనే ఆశ్రయం పొందుతున్నారు. అమైలాయిడోసిస్ అనే జబ్బుతో బాధపడుతున్న ముషారఫ్ గతకొంత కాలంగా దుబాయిలోనే చికిత్స పొందుతున్నారు. కొన్ని వారాల క్రితం ఆయన ఆరోగ్యం బాగా క్షీణించడంతో కుటుంబ సభ్యులు ఆస్పత్రికి తరలించినట్లు పాక్ మీడియా వర్గాలు పేర్కొన్నాయి. ఆరోగ్యం క్రమంగా క్షీణిస్తుండడంతో తన చివరి రోజుల్లో పాక్‌లో గడపాలని ముషారఫ్ ఆశించినట్లు కుటుంబ సభ్యులను ఉటంకిస్తూ పలుసార్లు అక్కడి మీడియాలో కథనాలు వచ్చాయి. త్వరలోనే ఆయన తిరిగి పాక్‌కు రానున్నారని గత ఏడాది ప్రచారం కూడా జరిగింది.

## విండ్ఫాల్ ట్యాక్స్ రూ.1900 నుంచి రూ.5050కి పెంపు!

(మొదటిపేజీ తరువాయి)

డీజిల్, ఏటీఎఫ్‌ఏ విధించే ఎగుమతి సుంకం కనిష్ఠానికి చేరాయి. తాజా పెంపుతో అవి మళ్లీ ఎగబాకాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో చమురు ధరలు తగ్గడంతో జనవరి 17న ప్రభుత్వం ఈ పన్నులను తగ్గించింది. ఆ తర్వాత అంతర్జాతీయ మార్కెట్లో ధరలు మళ్లీ పెరిగాయి. దీంతో పన్నులు పెంచాల్సిన పరిస్థితి ఏర్పడింది. మార్చి 31తో ముగియనున్న ఈ ఆర్థిక సంవత్సరంలో విండ్‌ఫాల్ ట్యాక్స్ ద్వారా రూ.25వేల కోట్లు వసూలు కానున్నట్లు ఇటీవలే సీబీఐసీ ఛైర్మన్ వివేక్ జోహ్రి తెలిపారు. దేశీయంగా ఉత్పత్తి చేస్తున్న ముడి చమురు, డీజిల్, ఏటీఎఫ్ ఎగుమతుల పై గతేడాది జులై 1 నుంచి పన్ను విధిస్తున్న విషయం తెలిసిందే. అంతర్జాతీయ ధరలకు అనుగుణంగా 15 రోజులకోసారి వీటిని సవరిస్తున్నారు. ఎగుమతుల వల్ల కంపెనీలు అదనపు లాభాలు పొందుతున్న నేపథ్యంలో ఈ పన్నులను తీసుకొచ్చారు. గతేడాది ఎక్సైజ్ సుంకంలో కోత విధించడం ద్వారా ఏర్పడిన లోటును కూడా ఈ ఆదాయం ద్వారా భర్తీ చేసుకోవాలన్నది ప్రభుత్వ ఆలోచన.

## డీజీపీ అంజనీకుమార్‌ను తక్షణమే ఏపీకి పంపాలి

హైదరాబాద్, ఫిబ్రవరి 5 (మనం న్యూస్): ఐపీఎస్‌ల పోస్టింగుల్లో తెలంగాణ అధికారులకు అన్యాయం జరిగిందని బీజేపీ ఎమ్మెల్యే రఘునందన్ రావు ఆరోపించారు. కీలక పోస్టుల్లో ఒక్క తెలంగాణ అధికారిని కూడా ప్రభుత్వం నియమించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో రఘునందన్ మాట్లాడారు. ఏపీ కేడర్‌కు చెందిన డీజీపీ అంజనీ కుమార్‌ను తక్షణమే ఆ రాష్ట్రానికి పంపించాలని.. మిగతా ఐపీఎస్‌లకు న్యాయం చేయాలని రఘునందన్ డిమాండ్ చేశారు. ఇటీవల జరిగిన 93 మంది ఐపీఎస్‌ల బదిలీల్లో నాలుగు కీలక పోస్టులను బిహార్ అధికారులు అంజనీకుమార్, సంజయ్‌కుమార్ జైన్, షానవాజ్ ఖాసిం, స్వాతిలక్రాకు కేటాయించారని ఆయన అసహనం వ్యక్తం చేశారు. భారాసకు ఎంఐఎం బీ టీమ్ అని రఘునందన్ ఆరోపించారు. తెలంగాణలో ఇటీవల జరిగిన ఐపీఎస్ బదిలీలపై బీజేపీ ఎమ్మెల్యే రఘునందన్‌రావు విమర్శలు చేశారు. బిహార్‌కు చెందిన నలుగురు ఐపీఎస్లకు కీలక పోస్టులు కేటాయించారని ఆరోపించారు.

# నాగలి పట్టే చేతులు.. శాసనాలు చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

భారత్లో సమృద్ధిగా వనరులు ఉన్నప్పటికీ.. ప్రజలు వంచనకు గురవుతున్నారు. భారత్‌లో ఉన్నంత సాగుయోగ్యమైన భూమి ఇంకెక్కడా లేదు. మహారాష్ట్రలో ఇన్ని నదులున్నా నీటి కరవు ఎందుకు? స్వాతంత్ర్యం తర్వాత 54 ఏళ్లు కాంగ్రెస్.. 16 ఏళ్లు బీజేపీ పాలించాయి. ఆ పార్టీలు ఏం సాధించాయి. ఆ రెండు పార్టీలు పరస్పరం అవినీతి ఆరోపణలు చేసుకుంటూ ఉంటాయి. నువ్వు అంత తిన్నావంటే.. నువ్వు ఇంత తిన్నావని తిట్టుకుంటాయి. అని కేసీఆర్ విమర్శించారు. మాంజాలు, పతంగులు, దైవ ప్రతిమలు చివరకు జాతీయ జెండాలు కూడా చైనా నుంచే వస్తున్నాయన్న కేసీఆర్.. దేశమంతటా చైనా బజార్లు ఎందుకు ఉన్నాయని ప్రశ్నించారు. నాందేడ్‌లో ఎన్ని చైనా బజార్లు ఉన్నాయో లెక్కపెట్టారా? అని అన్నారు. బీఆర్‌ఎస్ చేస్తున్నది రాజకీయ పోరాటం కాదని జీవన్మరణ పోరాటమని అన్నారు.

### తెలంగాణలో సాధ్యం.. ఇక్కడెందుకు అసాధ్యం?

ప్రపంచంలోనే అతిపెద్ద రిజర్వాయర్ చిన్న దేశంలో ఉందన్న కేసీఆర్.. సువిశాల భారత్లో కనీసం 2 వేల టీఎంసీల రిజర్వాయర్ ఎందుకు లేదని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాల మధ్య జలవివాదాలను పరిష్కరించడం లేదు. ట్రైబ్యునళ్ల పేరుతో సంవత్సరాల కొద్దీ జలవివాదాలు పెండింగ్‌లో పెడుతున్నారు. ప్రాజెక్టులకు అనుమతివ్వకుండా తిప్పుతున్నారు. చిత్తశుద్ధితో కృషి చేస్తే దేశంలో ప్రతి ఎకరాకు నీళ్లు ఇవ్వొచ్చు. గట్టిగా అనుకుంటే ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీరు ఇవ్వొచ్చు. 8 ఏళ్ల క్రితం తెలంగాణలోనూ ఎన్నో సమస్యలు ఉండేవి. సాగునీరు, తాగునీరు, విద్యుత్ కొరత ఉండేది. క్రమంగా అన్ని సమస్యలను అధిగమించాం. తెలంగాణలో సాగుకు 24 గంటల ఉచిత విద్యుత్ ఇస్తున్నాం. రైతులకు ఏడాదికి ఎకరానికి రూ.10వేల చొప్పున రైతుబంధు ఇస్తున్నాం. రైతు ఏ కారణంతో చనిపోయినా రూ.5లక్షల బీమా ఇస్తున్నాం. తెలంగాణలో ఇంటింటికీ నల్లా ద్వారా మంచినీళ్లు ఇస్తున్నాం. ఇవన్నీ తెలంగాణలో సాధ్యమైనప్పుడు.. మహారాష్ట్రలో ఎందుకు సాధ్యం కాదు'' అని కేసీఆర్ ప్రశ్నించారు. ఇలాంటి పథకాలు కావాలంటే రైతు సర్కార్ రావాలని పిలుపునిచ్చారు.

### అధికారమిస్తే.. 24 గంటల విద్యుత్

దేశంలో బొగ్గు నిల్వలు పుష్కలంగా ఉన్నాయని సీఎం కేసీఆర్ అన్నారు. కేవలం బొగ్గుతోనే దేశమంతటా 24 గంటల విద్యుత్ ఇవ్వొచ్చని ఆయన తెలిపారు. భారాసకు అధికారం ఇస్తే రెండేళ్లలో మహారాష్ట్రలో 24 గంటల విద్యుత్ ఇస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణలో వచ్చిన మార్పు..దేశమంతా రావాల్సిన అవసరముందన్నారు. వచ్చే పరిషత్ ఎన్నికల్లో మరాఠా ప్రజలు భారాసను గెలిపించాలని కేసీఆర్ కోరారు. దేశమంతా గులాబీ జెండా ఎగరాలనీ, కిసాన్ సర్కార్ రావాలనీ అన్నారు. భారాస అధికారంలోకి వస్తే దేశమంతా రైతుబంధు, దళితబంధు అమలు చేస్తామని కేసీఆర్ హామీ ఇచ్చారు.

### ప్రైవేటీకరణ పేరుతో ప్రభుత్వ ఆస్తుల అమ్మకం

స్వాతంత్ర్యం వచ్చి 75ఏళ్లు గడిచినా ఎన్నో విషయాల్లో భారత్ వెనకబడి ఉందని కేసీఆర్ విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ నాయకులంతా సమస్యల పరిష్కారం వదిలేసి మాటలతో కాలం గడుపుతున్నారని అన్నారు. భారాసకు అధికారమిస్తే జలవిధానం పూర్తిగా మార్చేస్తామని చెప్పారు. దేశంలో కీలక ప్రాంతాల్లో భారీ నీటి ప్రాజెక్టులు నిర్మిస్తామన్నారు. వ్యాపారం ప్రభుత్వ విధానం కాదని మోదీ చెబుతున్నారనీ, ప్రభుత్వం ఎందుకు వ్యాపారం చేయకూడదని ప్రశ్నించారు. ప్రైవేటీకరణ పేరుతో ప్రభుత్వ సంస్థలను అమ్ముతున్నారని ఆరోపించారు. లాభాల్లో ఉన్న ప్రభుత్వ సంస్థలను కూడా విక్రయించారని విమర్శించారు.

### బొగ్గు దిగుమతిపై మతలబు ఏంటి?

దేశంలో పుష్కలంగా బొగ్గు లభ్యమవుతుండగా విదేశాల నుంచి ఎందుకు కొనాలని కేసీఆర్ ప్రశ్నించారు. విదేశాల నుంచి బొగ్గు దిగుమతి వెనకున్న మతలబు ఏంటని అన్నారు. దేశంలో 360 టన్నుల బొగ్గు నిల్వలు ఉన్నాయన్న కేసీఆర్.. మన దేశ బొగ్గు నిల్వలతో 125 ఏళ్లపాటు దేశమంతటికీ విద్యుత్ ఇవ్వొచ్చని చెప్పారు. విద్యుత్ రంగంలో ప్రైవేటు సంస్థలను కేంద్రం ఎందుకు ప్రోత్సహిస్తోంది భారాస అధికారంలోకి వచ్చాక 90శాతం విద్యుత్ ఉత్పత్తి సంస్థలు ప్రభుత్వం చేతుల్లోనే ఉంటాయి. అని కేసీఆర్ అన్నారు.

### అదానీ అంత వేగంగా ఎలా ఎదిగారు?

ప్రపంచంలోనే అతిపెద్ద బీమా సంస్థ ఎల్ఐసీ లాభాల్లో కొనసాగుతుండగా, దాన్ని ఎందుకు అమ్ముతున్నారని కేసీఆర్ ప్రశ్నించారు. అదానీ కంపెనీల్లో ఎల్ఐసీ భారీగా పెట్టుబడి ఎందుకు పెట్టాల్సి వచ్చింది. సాధారణ వ్యాపారి అయిన అదానీ.. రెండేళ్లలోనే ప్రపంచ కుబేరుల్లో మూడో స్థానానికి ఎలా ఎదిగారు?ప్రధాని మిత్రుడైన అదానీ అంత వేగంగా ఎలా డెవలప్ అయ్యారు? అదానీ వ్యవహారంపై సంయుక్త పార్లమెంటరీ కమిటీ వేయాలి. అదానీ వ్యవహారంపై పార్లమెంట్లో సమాధానం చెప్పి తీరాలి.'' అని కేసీఆర్ డిమాండ్ చేశారు. మహిళ ప్రాతినిధ్యం ఉన్న సమాజం అద్భుత ప్రగతి సాధిస్తుందన్న కేసీఆర్.. భారాస అధికారంలోకి వస్తే చట్ట సభల్లో 33 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామన్నారు. చైనా నుంచి వెళ్లిపోతున్న కంపెనీలను భారత్ ఎందుకు ఆకర్షించడం లేదని ప్రశ్నించారు. భారత్ ఆర్థిక వ్యవస్థను ప్రక్షాళన చేయాల్సిన అవసరముందన్నారు.

# హైదరాబాద్‌లో ఉగ్రదాడులకు పాకిస్తాన్ ప్లాన్..

(మొదటిపేజీ తరువాయి)

వెల్లడించింది. ప్రశాంతంగా ఉన్న హైదరాబాద్ నగరంలతో ఉగ్రదాడికి పాల్పడేందుకు ప్రణాళికలు వేస్తున్నట్లు కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. పాకిస్తాన్‌కు చెందిన ఐఎస్ఐ, లష్కరే తోయిబా ఉగ్రసంస్థలు కుట్ర పన్నుతున్నట్లు ఎన్ఐఏ హెచ్చరించింది. హైదరాబాద్‌లో బహిరంగ సభలు, ఊరేగింపులపై హ్యాండ్ గ్రెనేడ్స్ విసరాలని పాకిస్తాన్ సూచించినట్లు ముగ్గురు వ్యక్తులపై ఎన్ఐఏ దాఖలు చేసి ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారు. పాకిస్తాన్ తన సానుభూతిపరులకు హ్యాండ్ గ్రెనేడ్స్ పంపి హైదరాబాద్ నగరంతో ''లోన్ ఊల్ఫ్'' అటాక్స్ చేయాలని కుట్ర పన్నింది. పాకిస్తాన్ ఇంటర్-సర్వీసెస్ ఇంటెలిజెన్స్ (ఐఎస్ఐ), ఉగ్రవాద సంస్థ లష్కరే తోయిబా (ఎల్ఈటీ) హైదరాబాద్‌లో ఉగ్రదాడులకు ప్లాన్ చేస్తున్నాయని జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) పేర్కొంది. జనవరి 25న ముగ్గురు హైదరాబాద్ వాసులపై ఎన్ఐఏ ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. నిందితులు మతపరమైన ఉద్రిక్తతలను సృష్టించేందుకు బహిరంగ సభలు, ఊరేగింపులపై హ్యాండ్ గ్రెనేడ్లు విసరాలని పాకిస్తాన్ ఆదేశించినట్లు ఎఫ్ఐఆర్‌లో పేర్కొంది. ఐఎస్ఐ, లష్కరేతోయిబా ఆదేశాలపై అబ్దుల్ జాహెద్ అలియాస్ మహ్మద్ నగరంలో ఉగ్రవాద దాడులకు పాల్పడేందుకు యువకులను రిక్రూట్ చేసుకునే పనిలో ఉన్నాడు. ఇతరు గతంలో పలు ఉగ్రవాద కేసుల్లో నిందితుడిగా ఉన్నాడు. అక్టోబరు 2022లో హైదరాబాద్‌లో ఉగ్రవాద దాడులకు కుట్ర పన్నినందుకు మాజ్ హసన్ ఫరూక్, సమీయుద్దీన్‌లపై కూడా ఎన్ఐఏ కేసు నమోదు చేసింది. ఈ ముగ్గురిపై చట్టవిరుద్ధ కార్యకలాపాల (నివారణ) చట్టం (యూఏపీఏ) కింద అభియోగాలు నమోదు అయ్యాయి. హైదరాబాద్ పోలీసులు అక్టోబర్ 1, 2022 న జాహెద్ ఇంట్లో రెండు హ్యాండ్ గ్రెనేడ్లు, రెండు మొబైల్స్, రూ. 3,31,800 స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసు తీవ్రతను పరిగణలోకి తీసుకుని ఇందులో అంతర్రాష్ట్ర, అంతర్జాతీయ సంబంధాలు ఉండటంతో హో మంత్రిత్వ శాఖ 'కౌంటర్ టెర్రరిజం అండ్ కౌంటర్ రాడికలైజేషన్' విభాగం ఈ కేసును ఎన్ఐఏకి అప్పగించింది.

# ప్రతి పౌరుడికి అందుబాటులో న్యాయవ్యవస్థ

(మొదటిపేజీ తరువాయి)

రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఉజ్జల్ భూయాన్, హైకోర్టు జడ్జీలు పి.నవీన్‌రావు, అడ్మినిస్ట్రేషన్ జడ్జి ఎన్. వి. శ్రవణ్‌కుమార్, 14 మంది హైకోర్టు జడ్జీలు పాల్గొన్నారు. రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి, హైకోర్టు జడ్జీలకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం.నాగరాజు, జిల్లా కలెక్టర్ సంగీత సత్యనారయణ, రామగుండం పోలీస్ కమీషనర్ రెమా రాజేశ్వరీ, బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఆర్.సురేష్‌బాబు స్వాగతం పలికారు. వేద పండితులు వేద మంత్రాల మధ్య పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన అనంతరం రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి, జూనియర్ సివిల్ జడ్జి కోర్టును ప్రారంభించి సర్వమత ప్రార్థ నలు చేశారు. అనంతరం రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఉజ్జల్ భూయాన్ మాట్లాడుతూ.. తనకు తెలుగు భాషపై మక్కువ ఉందని, చిన్నతనంలో స్వర్గీయ ఎన్‌టీఆర్ ప్రసంగం విని, ఆయన హిందీ భాషపై ఆశ్చర్యపోవడం జరిగిందని తెలిపారు. తెలుగు భాషలో ఇంకా ఆకర్షణీయంగా మాట్లాడేవారు అని తెలిపారు. కోర్టులలో వాడే భాష స్థానిక ప్రజలకు అర్థమయ్యే రీతిలో ఉంటే మరింత చేరువగా న్యాయ వ్యవస్థ పనిచేయగలుగుతుందని ప్రధాన న్యాయమూర్తి అభిప్రాయపడ్డారు. సుప్రీం కోర్టు న్యాయమూర్తి జస్టిస్ నరసింహ ఇటీవల నిర్వహించిన సమావేశంలో న్యాయ పుస్తకాలను తెలుగులో ముద్రించడం, తెలుగు భాషలో న్యాయ కోర్సులు, బోధనకు గల అవశ్యకత ప్రాముఖ్యతను వివరించారని అన్నారు. క్షేత్రస్థాయిలో, న్యాస్థానాల్లో స్థానిక భాష ఉపయోగించడం వలన మంచి పలితాలు, ప్రజలలో నమ్మకాలు పెరుగుతాయని అన్నారు. భాషకేవలం ఇతరులకు కమ్యూనికేట్ చేసే సాధన మాత్రమేనని, దీనికి సంబంధించి గౌహతిలో జూనియర్ సెలక్షన్ కమిటీలో జరిగిన సంఘటనను హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి వివరించారు. మంచి పరిజ్ఞానం ఉన్న జడ్జిలను తాను ఎంపిక చేశానని తెలిపారు. ముంబై హైకోర్టులో మరాఠీలో కోర్టు ప్రోసిడింగ్స్ అందజేస్తే అదనపు లాభాలు కలిగాయని, అదేవిధంగా జిల్లా స్థాయి కోర్టుల లో తెలుగులో ప్రొసీడింగ్స్ అందించేందుకు అవసరమైన చర్యలు ప్రణాళిక బద్ధంగా తీసుకోవడం జరుగుతుందని ప్రధాన న్యాయమూర్తి పేర్కొన్నారు. నంది మేడారంలో జూనియర్ సివిల్ జడ్జీకోర్టు ఏర్పడటం చారిత్రాత్మక అంశమని,దీని వలన ప్రజల సమీపంలో న్యాయం అందే అవకాశాలు మెరుగువుతాయన్నారు. హైకోర్టు జస్టిస్ పి.నవీన్‌రావు పట్ల ఉన్న గౌరవంతో 14మది హైకోర్టు జడ్జిలు వచ్చి జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ప్రారంభించడంతో మరింత శోభ సంతరించుకుందన్నారు. పెద్దపల్లి జిల్లా చాలా చారిత్రాత్మకమైన జిల్లాఅని, రెండో శతాబ్దానికి చెందిన బౌద్ద స్థూపాలు, ఓదెల మల్లికార్జునస్వామి, కమాన్‌పూర్ ఆదివరహాస్వామి ఆలయాలు, రామగిరిఖిల్లా వంటి ప్రాంతాలు ఉన్నాయని తెలిపారు. పెద్దపల్లి జిల్లాలోని అన్ని కోర్టుల పరిధిలో 16 వేల 465 కేసులు పెండింగ్‌లో ఉన్నాయని, న్యాయవ్యవస్థలో ఉన్న పెండింగ్ కేసుల పరిష్కారానికి మౌళిక వసతుల మెరుగుదల, నూతన కోర్టుల ఏర్పాటు వంటి చర్యలు తీసుకుంటున్నామని, న్యాయవాదులు, ప్రజలు సైతం సహకరించాలని అయన కోరారు. జూనియర్ సివిల్ జడ్జి కోర్టు భవనాన్ని త్వరగా తయారు చేసేందుకు సహకరించిన జిల్లా కలెక్టర్, అధికార యంత్రానికి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి అభినందనలు తెలిపారు. ఈకార్యక్రమంలో అడ్మినిస్ట్రేటీవ్ జడ్జి ఎన్‌వి శ్రవణ్‌కుమార్ మాట్లాడుతూ పెండింగ్ కేసుల పరిష్కారానికి సాంకేతికతను వినియోగిస్తూ నూతన కోర్టు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. నంది మేడారంలో ఏర్పాటు చేసిన జూనియర్ సివిల్ జడ్జీ కోర్టు పరిధికి 281సివిల్ కేసులు,732క్రిమినల్ కేసులు మొత్తం 1013కేసులు బదిలీ చేయడం జరిగిందని ఆయన తెలిపారు. స్థానిక ప్రజాప్రతినిధులు, జిల్లా బార్ అసోసియేషన్ సభ్యులు రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి, హైకోర్టు జడ్జీలను సత్కరించారు. ఈకార్యక్రమంలో పెద్దపల్లి ప్రిన్సిపాల్ జిల్లా సేషన్స్ జడ్జి ఎం నాగరాజు, పెద్దపల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఆర్ సురేష్‌బాబు,సెక్రటరీ భాస్కర్, ప్రజాప్రతినిధులు, న్యాయాధికారులు, న్యాయవాదులు, పోలీసులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## నేటి నుంచే రేవంత్ పాదయాత్ర..

(మొదటిపేజీ తరువాయి)

వైఎస్ షర్మిల పాదయాత్ర చేస్తుండగా.. తాజాగా టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి పాదయాత్ర చేసేందుకు రెడీ అయ్యారు. ప్రజా సమస్యలు, ప్రభుత్వ వైఫల్యాలే అజెండాగా పాదయాత్రకు శ్రీకారం చుట్టేందుకు రాష్ట్ర కాంగ్రెస్ సిద్ధమవుతోంది. 'హాత్ సే హాత్ జోడో అభియాన్'లో భాగంగా సోమవారం నుంచి టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్రెడ్డి పాదయాత్ర చేపట్టనున్నారు. మేడారం సమ్మక్క సారలమ్మ జాతర నుంచి రేవంత్రెడ్డి పాదయాత్ర ప్రారంభం కానుంది. ఉదయం 8 గంటలకు హైదరాబాద్ నుంచి బయలుదేరనున్న రేవంత్‌రెడ్డి.. ములుగు చేరుకుంటారు. గట్టమ్మ, సాయిబాబా దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అనంతరం ఉదయం 11 గంటలకు మేడారం సమ్మక్క సారలమ్మల వద్ద ప్రత్యేక పూజలు చేస్తారు. ఆ తర్వాత మధ్యాహ్నం 12 గంటలకు పాదయాత్ర స్టార్ట్ చేస్తారు. తొలి రోజులో భాగంగా మేడారం నుంచి కొత్తూరు, నార్లాపూర్, ప్రాజెక్ట్ నగర్ వరకు పాదయాత్ర కొనసాగనుంది. పస్రా గ్రామంలో టీ విరామం తర్వాత పస్రా కూడలిలో సమావేశం నిర్వహిస్తారు. అక్కడి నుంచి రాత్రి 8 గంటలకు రామప్ప గ్రామానికి చేరుకుని అక్కడే బస చేస్తారు. కాగా.. రాష్ట్రంలో హాత్ సే హాత్ జోడో అభియాన్ నిర్వహణపై ఠాక్రే నేతృత్వంలో శనివారం గాంధీభవన్‌లో ముఖ్యనేతల సమావేశం జరిగింది. రేవంత్ రెడ్డి, ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డి, ప్రచార కమిటీ, ఏఐసీసీ ప్రచార కమిటీల చైర్మన్లు మధుయాష్కీ గౌడ్, ఏలేటి మహేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. 6న ప్రారంభం కానున్న రేవంత్ పాదయాత్ర మొత్తం రెండు నెలల పాటు ఈ యాత్ర కొనసాగుతుందని పార్టీ వర్గాలు తెలిపాయి.

## కూకట్‌పల్లిలో ఐదుగురు సభ్యులు గల డ్రగ్స్ ముఠా అరెస్టు

(మొదటిపేజీ తరువాయి)

పోలీస్‌స్టేషన్‌లో బాలానగర్ జోన్ డీసీపీ శ్రీనివాసరావు, ఏసీపీ చంద్రశేఖర్ మీడియా సమావేశంలో వివరాలను వెల్లడించారు. విజయవాడ, హైదరాబాద్‌కు చెందిన దాసరి హరికృష్ణ, నెమలికంటి పవన్ కుమార్, జనగాం కిరణ్, రఘునందన సాంబమూర్తి, సాయికుమార్ అనే ఐదుగురు స్నేహితులు డ్రగ్స్‌ను విక్రయిస్తున్నారని తెలిపారు. బెంగుళూర్లో ప్రైవేటు జాబ్ చేస్తున్న సాయికుమార్ అనే యువకుడు బెంగళూరులో నైజీరియాకు చెందిన ప్రధాన డ్రగ్ సప్లయిర్ ఆలీతో పరిచయం అయ్యాడు. ఆలీ వద్ద డ్రగ్స్ కొనుగోలు చేసిన సాయికుమార్ హైదరాబాద్‌కు తీసుకువచ్చి స్నేహితులతో విక్రయిస్తున్నారని తెలిపారు. కూకట్‌పల్లి ఐడీఎల్ చెరువు బేబిపాండ్ వద్ద మాదాపూర్ ఎస్ఓటీ, కూకట్‌పల్లి పోలీసులు వాహనాలు తనిఖీలు చేస్తుండగా అనుమానంగా కన్పించిన ఐదుగురిని పట్టుకుని తనిఖీలు చేశారు. దీంతో వారి వద్ద 18 గ్రాముల ఎండీఎంఏ డ్రగ్స్ లభించింది. వారి వద్ద నుంచి నాలుగు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నామని డీసీపీ వెల్లడించారు. కేసు నమోదు చేసుకుని వారిని అరెస్టు చేసిన రిమాండ్‌కు తరలించినట్లు ఆయన తెలిపారు. నిందితులంతా యువకులేనని వివరించారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ఎప్పటికప్పుడూ కనిపెడుతూ జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. సమావేశంలో సీఐలు నర్సింగ్‌రావు, అంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## మధ్యప్రదేశ్‌లో దారుణ ఘటన

(మొదటిపేజీ తరువాయి)

జనవరి 30వ తేదీ రాత్రి హనుమాన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కైలాష్ పురి గ్రామంలో జరిగింది. బాలుడు ఆమె నోటిలో ప్లాస్టిక్ బ్యాగ్, గుడ్డను నింపి, ఆమె నివసించే భవనంలోని నిర్మాణంలో ఉన్న ప్రాంతానికి ఆమెను లాగి, ఆమె తలపై, ఇతర శరీర భాగాలపై కొడవలితో నరికాడు. ఆమె ప్రైవేట్ భాగాల్లో గాయాలు చేశాడని పోలీసులు వెల్లడించారు. రెండేళ్ల క్రితం బాలుడు మొబైల్ ఫోన్ దొంగిలించాడని మహిళ కుటుంబ సభ్యులు ఆరోపించారని, దానికి ప్రతీకారం తీర్చుకోవాలని బాలుడు భావించాడని తెలిపారు. నిర్మాణంలో ఉన్న భవనం వద్ద 58 ఏళ్ల మహిళ మృతదేహం పడి ఉన్నట్లు ఫిబ్రవరి 1న సమాచారం అందిందని అడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ వివేక్ లాల్ వెల్లడించారు.పోలీసులు, ఫోరెన్సిక్ బృందం ఘటనా స్థలానికి చేరుకుని మహిళను గుర్తుతెలియని వ్యక్తులు దారుణంగా హత్య చేసినట్లు తేలిందని తెలిపారు. ఇన్‌ఫార్మర్ల నుండి వచ్చిన సమాచారం, దర్యాప్తు ఆధారంగా, పోలీసులు ఆమె పొరుగున నివసిస్తున్న బాలుడి కోసం గాలించారని పేర్కొన్నారు. రెండేళ్ల క్రితం టీవీ చూసేందుకు తమ ఇంటికి వచ్చే అబ్బాయిపై మహిళ కుటుంబ సభ్యులు కూడా అనుమానం వ్యక్తం చేశారని అధికారి తెలిపారు. బాలుడు, కుటుంబానికి మధ్య శత్రుత్వం ఏర్పడటానికి దారితీసిన మొబైల్ ఫోన్‌ను దొంగిలించాడని ఆమె కుటుంబ సభ్యులు ఆరోపించారని పోలీసులు తెలిపారు. దొంగతనం ఆరోపణతో గ్రామంలో తనకు ఎదురైన ఇబ్బంది కారణంగా బాలుడు ప్రతీకారం తీర్చుకోవాలని భావించాడని అధికారి తెలిపారు. జనవరి 30న, బాధితురాలి కుమారుడు, భర్త స్టేషన్ బయట ఉన్నప్పుడు, బాలుడు ఆమె ఇంట్లోకి ప్రవేశించాడు. అతను మంచం మీద నిద్రిస్తున్న మహిళను గాయపరచాడని, ఆమె కేకలు వేయడానికి ప్రయత్నించినప్పుడు అతను ఆమె నోటిలో పాలిథిన్ బ్యాగ్, గుడ్డను నింపాడని పోలీసు అధికారి తెలిపారు. ఆపై తాడు, వైర్‌తో ఆమె ముఖంపై ప్లాస్టిక్ బ్యాగ్‌ను కట్టి, భవనంలోని నిర్మాణంలో ఉన్న భాగానికి ఆమెను లాగినట్లు వివేక్ లాల్ చెప్పారు. ఆమెను తలుపుకు కట్టేసిన తర్వాత, బాలుడు మహిళను పదే పదే కొట్టి, ఊపిరాడక కదలకుండా ఆమెపై అత్యాచారం చేశాడని అధికారి తెలిపారు. అతను కొడవలితో బాధితురాలి తల, చేతులు, గొంతు, ఛాతీపై గాయపరిచాడు. కర్రతో ఆమె ప్రైవేట్ భాగాల్లో గాయాలు చేశాడని అడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ వివేక్ లాల్ చెప్పారు. మహిళ ఇంట్లో ఉంచిన రూ.1,000 నగదు, నగలు తీసుకుని బాలుడు పరారయ్యాడని తెలిపారు. అదుపులోకి తీసుకున్న తర్వాత, విచారణలో బాలుడు నేరం అంగీకరించాడని అధికారి తెలిపారు. అతడిని జువైనల్ హోంకు పంపారు.

## తెలుగు రాష్ట్రాలను వణికిస్తున్న చలి

(మొదటిపేజీ తరువాయి)

అయినట్టు వాతావరణ శాఖ తెలిపింది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో సింగిల్ డిజిట్‌కి పడిపోయాయి కనిష్ట ఉష్ణోగ్రతలు. ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్‌లో 6.9 కనిష్ట ఉష్ణోగ్రతగా నమోదు అయింది. కొమురం భీం జిల్లా సిర్పూర్ 7.7 డిగ్రీలుగా కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదవగా.. నిర్మల్ జిల్లా కుంటాలలో 9.9 డిగ్రీలుగా వుంది. మంచిర్యాల జిల్లా ర్యాలీలో 11.5గా కనిష్ట ఉష్ణోగ్రత లు నమోదు. సంక్రాంతి తర్వాత చలి తీవ్రత పెరిగిందని.. తెలంగాణలో దీని ప్రభావం మరింతగా ఉంటుందని వాతావరణ శాఖ తెలిపింది. సాధారణంగా చలి తీవ్రత 11 నుంచి 15 డిగ్రీల మధ్య ఉష్ణోగ్రత నమోదయ్యే అవకాశం ఉంటే ఎల్లో అలెర్ట్ జారీ చేస్తారు. రాబోయే వారం రోజుల పాటు తెలంగాణలో ఉష్ణోగ్రతలు అతి తక్కువగా నమోదవుతాయని తెలిపింది. తెలుగు రాష్ట్రాల్లో చలి తీవ్రత కారణంగా తెల్లవారు జామునుంచి చలిగాలులు బాగా వీస్తున్నాయి. పొగమంచు కూడా వ్యాపిస్తోంది.

## యువత క్రీడలపై దృష్టి సారించాలి

(మొదటిపేజీ తరువాయి)

కొనియాడారు. ఖేల్ మహాకుంభ్ వంటి కార్యక్రమాలు క్రీడా ప్రతిభను బయటకు తీసేందుకు ఉపయోగపడతాయన్నారు. దేశం 75 సంవత్సరాల స్వాతంత్ర్య వేడుకలను జరుపుకుంటున్న తరుణంలో కొత్త వ్యవస్థలను నిర్మిస్తోందన్నారు. టార్గెట్ ఒలింపిక్ పోడియం స్కీమ్(టాప్) వంటి అవిష్కరణలు యువతకు ముఖ్యమైన క్రీడా ఈవెంట్లలో పాల్గొనేందుకు ప్రయోజనం చేకూరుస్తుందని చెప్పారు. క్రీడాకారులకు పోషకాహారం చాలా ముఖ్యమని, అంతర్జాతీయ తృణధాన్యాల సంవత్సరాన్ని పురస్కరించుకుని యువత దానిని ప్రమోట్ చేయాలని కోరారు. క్రీడలకు బడ్జెట్ కేటాయింపులు మూడింతలు పెరిగాయి. కేవలం ఖేలో ఇండియాకే రూ.1000 కోట్లు కేటాయించాం. క్రీడా వస్తువులను అందివ్వడం ద్వారా క్రీడా రంగాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నాం. మీలో ఉన్న వారే దేశానికి పతకాలు తీసుకువస్తారు. ఫిట్‌గా ఉన్న మీరందరూ సూపర్ మిట్ అవుతారు. మకర సంక్రాంతి రోజున రాజస్థాన్‌లో బాల్-దాదా ఆడినా, సిటోలియా, కబడ్డీ ఆడినా అవి చాలా కాలంగా ప్రచారంలో ఉన్నాయి. ఆటల్లో అమ్మాయిలు పెద్ద సంఖ్యలో పాల్గొనడం చాలా అభినందనీయమని ప్రధాని మోదీ తెలిపారు. జైపూర్ రూరల్ ఎంపీ రాజ్యవర్ధన్ సింగ్ రాథోడ్.. జనవరి 15 నుంచి జైపూర్ లోక్‌సభ నియోజకవర్గంలో మహాఖేల్‌ను ప్రారంభించారు. ఇందులో 630 జట్లు పాల్గొన్నాయి. కోట్‌పుట్లీ, బస్సూర్, జామ్వరంగఢ్, జోత్వారా, విరాట్ నగర్, అమెర్, షాపురా, పూలేరా అసెంబ్లీ నియోజకవర్గాల్లోని 32 క్రీడా మైదానాల్లో 512 పురుషులు, 128 మహిళల జట్లు పాల్గొన్నాయి. 6 వేల మందికి పైగా క్రీడాకారులు హాజరయ్యారు.

# నేడు రాష్ట్ర బడ్జెట్

హైదరాబాద్, ఫిబ్రవరి 5 (మనం న్యూస్): తెలంగాణ ప్రభుత్వం కొత్త బడ్జెట్‌ను ప్రవేశపెట్టనుంది. సోమవారం అసెంబ్లీలో ప్రకటించనుంది. బీఆర్ఎస్ ప్రభుత్వానికి ఇదే చివరి బడ్జెట్ కానుండడంతో అందరి దృష్టి పడింది. మరీ ఎన్నికల బడ్జెట్ ఎలా ఉండబోతోంది? ఏయే రంగాలు ప్రాధాన్యం ఇస్తారు? కొత్త పథకాలు ఉంటాయా..? అన్న ఊహాగానాలు వినిపిస్తున్నాయి. 2023-24 వార్షిక బడ్జెట్ దాదాపు 3 లక్షల కోట్లు ఉండే అవకాశం ఉంది. ఎన్నికలకు ముందు ప్రవేశపెట్టే పద్దు కావడంతో ప్రభుత్వం పెద్ద కసరత్తే చేసినట్లు తెలుస్తోంది..! ముఖ్యంగా సంక్షేమ రంగానికి అధిక కేటాయింపులు ఉంటాయని తెలుస్తోంది. ఆదివారం ఉదయం ప్రగతిభవన్‌లో సమావేశమైన కేబినెట్ బడ్జెట్‌ను ఆమోదించింది. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తోన్న నాలుగు సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రుల నిర్మాణానికి ఋణాలు తీసుకోవాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. సమావేశాలకు మంత్రులు అందరు తప్పకుండా హాజరు కావాలిని కేసీఆర్ ఆదేశించారు. రైతుబంధు, దళితబంధు, రుణమాఫీ, ఉచిత విద్యుత్ వంటి పథకాలకు కేటాయింపులు ఎక్కువగా ఉంటాయని తెలుస్తోంది. వీటికే దాదాపు 50 వేల కోట్లకుపైగా ఇవ్వాలని ప్రతిపాదనలు అందాయి.. సాగునీరు, వ్యవసాయం, విద్యుత్ రంగాలకు భారీగానే నిధులు ఇవ్వాల్సి ఉంది. సొంత స్థలం ఉన్నవాళ్లు ఇళ్లు నిర్మించుకోవడం కోసం రూ. 3 లక్షల ఆర్థిక సాయాన్ని కూడా చేరుస్తారని తెలుస్తోంది. నిరుద్యోగభృతి విషయంలో ఇప్పటికే ప్రతిపక్షాల నుంచి తీవ్ర విమర్శలు వస్తున్నాయి.. మరి ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందనేది ఆసక్తికరంగా మారింది. సోమవారం రేపు ఉదయం 10.30కు అసెంబ్లీలో ఆర్థికశాఖ మంత్రి హరీష్ రావు.. శాసనమండలిలో మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి బడ్జెట్ ప్రవేశపెడతారు. సాధారణంగా బడ్జెట్ సమావేశాలు మార్చిలో పెడతారు. కానీ ఈసారి మాత్రం ఫిబ్రవరి రెండో వారంలో సమావేశాలు ముగుస్తున్నాయి. అంటే బడ్జెట్ ఆమోదం పొందిన 47 రోజుల వరకూ పాత పద్దే అమల్లో ఉంటుంది. ఏప్రిల్-1 తర్వాత కొత్త బడ్జెట్ అమల్లోకి వస్తుంది. పద్దుల అధ్యయనం కోసం 7వ తేదీ సభకు సెలవు ఇచ్చారు. 8న బడ్జెట్ పద్దులపై చర్చఉంటుంది.

## నెలాఖరులోపు తెలంగాణలో రాష్ట్రపతి పాలన..

(మొదటిపేజీ తరువాయి)

జిల్లా కోదాడ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తలతో ఆయన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దళితబంధు, మట్టి, ఇసుక, మద్యం సిండికేటులో కోదాడ ఎమ్మెల్యే కమీషన్లకు కక్కుర్తిపడుతున్నారని ఆరోపించారు. వచ్చే ఎన్నికల్లో కోదాడ, హుజుర్నగర్లో కాంగ్రెస్కు 50వేల మెజార్టీ వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. తాను చెప్పిన మెజార్టీ రాకుంటే రాజకీయ సన్యాసం తీసుకుంటానని ఉత్తమ్ అన్నారు.

# కోరుట్ల కోటపై పాగా వేసేదెవరు..?

**- నియోజకవర్గంలో ఆరంభమైన ఎన్నికల వేడి**

**- టిక్కెట్ల కోసం కసరత్తులు షురూ..**

కోరుట్ల, ఫిబ్రవరి 5 (మనం న్యూస్): కోరుట్ల నియోజకవర్గంలో ఎన్నికల వేడి ఆరంభమైంది. ఈ ఏడాది సార్వత్రిక ఎన్నికలు జరుగనున్న నేపధ్యంలో ఈ ప్రాంతానికి చెందిన వివిధ పార్టీల నేతలు టిక్కెట్లు దక్కించుకునేందుకు కసరత్తులు ప్రారంభించారు. అధికార బిఆర్ఎస్ పార్టీ మినహా బిజెపి, కాంగ్రెస్ పార్టీల కు చెందిన పలువురు నాయకులు ఇప్పటి నుంచే ప్రయ త్నాలను ముమ్మరం చేస్తున్నారు. పార్టీ కార్యకర్తలతో సమాలోచనలు సాగిస్తూ, ఆయా పార్టీల ముఖ్య నేతల వద్ద టిక్కెట్ల కోసం యత్నాలు సాగిస్తున్నారు.

**భారతీయ జనతా పార్టీ**

భారతీయ జనతా పార్టీకి కోరుట్ల నియోజకవర్గంలో బలమైన క్యాడర్ ఉంది. గతంలో బిజెపి నుంచి ఎన్నికైన చెన్నమనేని విద్యాసాగర్ రావు పలు అభివృద్ధి కార్యక్ర మాలు చేపట్టి ప్రజల్లో మంచి పట్టు సాధించడంతో పాటు పార్టీని బలోపేతం చేశారు. కోరుట్లతో పాటు కథలాపూర్, మేడిపల్లి మండలాల్లో బిజెపికి పటిష్టమైన క్యాడర్ ఉంది. ఇప్పటికీ భారతీయ జనతా పార్టీలో అనేకమంది క్రియాశీలకంగా వ్యవహరిస్తూ పార్టీని వీడకుండా కొనసాగుతూ ఉండడం గమనార్హం.

**కాంగ్రెస్ పార్టీ**

గతంలో కాంగ్రెస్ కంచుకోటగా ఉన్న కోరుట్ల నియోజకవర్గంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు జువ్వాడి రత్నాకర్ రావు అనేకమార్లు ఎమ్మెల్యేగా ఎన్నికై, రాష్ట్ర మంత్రిగా వ్యవహరించి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బుగ్గారం నియోజకవర్గంలో సర్పంచ్ నుండి అనేక మెట్లు ఎక్కుతూ శాసనసభ్యునిగా జువ్వాడి రత్నాకర్ రావు పలుమార్లు ఎమ్మెల్యేగా, దేవాదాయ శాఖ మాత్యులుగా ఇతర శాఖల బాధ్యతలు నిర్వహిస్తూ

అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి కోరుట్ల నియోజకవర్గంలో బలమైన, తిరుగులేని నాయకుడిగా ఎదిగి ప్రజల మంచి ఆదరణ చూరగొన్నారనడంలో ఎలాంటి సందేహం లేదు.

**భారత రాష్ట్ర సమితి**

తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక కోరుట్ల నియోజకవర్గం నుండి 4 సార్లు ఎమ్మెల్యేగా గెలుపొంది వరుస విజయాలతో గ్రామాల్లో పట్టణాల్లో పలు రకాల కార్యక్రమాలు చేపట్టి నియోజకవర్గం అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడంలో కల్వకుంట్ల విద్యాసాగర్ రావు విజయం సాధించారు. వృద్ధాప్య, వితంతు పెన్షన్లలో రాష్ట్రంలోనే కోరుట్ల నియోజకవర్గం ముందుండేలా కృషి చేశారు. ప్రజల ఆదరణతో, నాయకుల సహకారంతో, అధికారులతో కలిసి చేస్తున్న కార్యక్రమాలు, బిఆర్ఎస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలతో ప్రజలకు అందుబా టులో ఉంటూ తమదైన ముద్ర వేసుకొని ప్రజల నుండి ఆదరణ పొందుతున్నారు. తాము చేసిన అభివృద్ధి పనులు, అమలు చేస్తోన్న సంక్షేమ పథకాల ద్వారా వచ్చే ఎన్నికల్లో కూడా తామే విజయం సాధిస్తామన్న ధీమాతో కల్వకుంట్ల విద్యాసాగర్ రావు ఉన్నారు.

**పునర్ వైభవం కోసం బిజెపి యత్నాలు**

గతంలో మూడు సార్లు కోరుట్ల నియోజకవర్గాన్ని కైవసం చేసుకుని సత్తా చాటిన బిజెపి రాబోయే ఎన్నికల్లో ఘన విజయం సాధించేందుకు యత్నాలు ప్రారంభించింది. బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కుమార్‌తో పాటు నిజామాబాద్ ఎంపి ధర్మపురి అర్వింద్ ఈ ప్రాంతంపై ప్రత్యేక దృష్టి సారించి పలు కార్యక్రమాల్లో స్వయంగా పాల్గొంటున్నారు. నియోజకవర్గంలో పార్టీ క్యాడర్‌ను మరింత బలోపేతం చేస్తూ, రాబోయే ఎన్నికల్లో విజయం సాధించేందుకు ప్రణాళికలు రచిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ పార్టీ క్యాడర్‌ను ప్రజల్లోకి వెళ్లేలా కార్యాచరణ రూపొందించి, పక్కాగా అమలుపరిచే పనిలో నిమగ్నమయ్యారు. ఎన్నికల సందర్భంగా కెసి ఆర్ ఇచ్చిన హామీలు, పార్టీ ప్రజాప్రతినిధులు చేపడు తోన్న అవినీతి కార్యకలాపాలు, కుటుంబ పాలన ప్రధా నాస్త్రాలుగా ఇప్పటికే నియోజకవర్గానికి చెందిన పలు వురు బిజెపి నాయకులు ఇంటింటా ప్రచారం సాగి స్తున్నారు. బిజెపి కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జిగా ఉన్న డాక్టర్ జెఎన్. వెంకట్ అనేక మందికి ఉచితంగా వైద్య సేవలందిస్తూ ప్రజల్లో పేరు సంపాదించారు. గతంలో ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓటమి పాలయి నప్పటికీ, నియో జకవర్గంలో అందరితో కలిసిపోయి వివిధ కార్యక్రమా లను నిర్వహిస్తున్నారు. ఈ నేపధ్యం లోనే బిజెపి టికెట్ తప్పకుండా తమకే లభిస్తుందన్న సంకల్పంతో ఉన్నారు. వెంకట్ సతీమణి మాజీ జెడ్పి టిసి సభ్యులు సునీత

గ్రామాల్లో పర్యటిస్తూ ప్రజలతో మమేకమవుతూ ఆమె కూతురి పేరిట ట్రస్ట్ ఏర్పాటు చేసి అనేకమంది నిరుపేద పిల్లలకు సేవ చేస్తున్నారు. బిసి కోటాలో వచ్చే ఎన్నికల్లో టికెట్ వచ్చే అవకాశాలు మెండుగా ఉన్నాయన్న ధీమాతో నిత్యం భార్యాభర్తలు వేరువేరుగా కోరుట్ల నియోజకవర్గంలో పర్యటిస్తూ ప్రజలతో మమే కమవుతున్నారు. బిజెపికి చెందిన మరో నాయకుడు సురభి నవీన్‌కుమార్ కూడా ఇక్కడ నుంచి టికెట్ ఆశిస్తున్నారు. ఆయన తండ్రి భూమారావుకు పార్టీలో ఉన్న మంచి గుర్తింపుతో తనకు టికెట్ దక్కడం ఖాయ మన్న విశ్వాసంతో ప్రజల్లోకి వెళ్తున్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా పలు కార్యక్ర మాలను నిర్వహిస్తూ, పార్టీ నాయకులు, కార్యకర్తలతో టచ్‌లో ఉంటున్నారు.

**జువ్వాడి చేసిన అభివృద్ధితో కాంగ్రెస్ నాయకులు**

గతంలో కాంగ్రెస్ కు కంచుకోటగా ఉన్న కోరుట్ల నియోజకవర్గంలో కాంగ్రెస్ నుంచి టికెట్ ఆశిస్తూ స్థానిక ముఖ్య నాయకులు ఎవరికి వారే యత్నాలు సాగిస్తు న్నారు. మాజీ మంత్రి జువ్వాడి రత్నాకర్‌రావు హయాం లో చేసిన అభివృద్ధి, అమలైన సంక్షేమ కార్యక్రమాల వివరాలతో ప్రజల్లోకి వెళ్తూ వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఎన్నికల సందర్భంగా కెసిఆర్ ఇచ్చిన హామీలు, అవి అమలుకు నోచుకోని విధానంతో పాటు ప్రస్తుత పాలనలో చోటుచేసుకుంటోన్న అవినీతి ఆరోపణలే ప్రధానాస్త్రాలుగా ఎన్నికల బరిలో దిగేందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు సమాయత్తమవుతున్నారు.

## భక్త రామదాసు లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా చెరువులకు నీరు విడుదల

**- బీడు భూములకు జలకళ**

**- రైతు కళ్లలో ఆనందం పరవళ్లు తొక్కుతున్న గంగమ్మ**

**- డీసీసీబీ డైరెక్టర్ చావా వేణు గోపాల్ కృష్ణ**

తిరుమలాయపాలెం, ఫిబ్రవరి 5 (మనం న్యూస్) : ఎన్నో ఏళ్లుగా నిత్యం కరువుతో అల్లాడుతున్న కరువు కి కేరాఫ్ గా నిలిచిన తిరుమలాయపాలెం మండలంలో కనీస నీటి సౌకర్యం లేక సాగుకు పనికిరాకుండా ఉన్న బీడు భూములు నేడు పాలేరు ఎంఎల్ఏ కందాళ ఉపేందర్ రెడ్డి ప్రత్యేక చొరవతో సరికొత్త రూపురేఖలు సంతరించుకో బోతున్నాయని కోపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ చావా వేణుగోపాల్ కృష్ణ అన్నారు. పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి ఆదేశాల మేరకు చావా వేణుగోపాల్ కృష్ణ శనివారం భక్తరామదాసు ఎత్తిపోతలపథకం ద్వారా మండలంలోని కొక్కిరేణి,ఎర్రగడ్డ,గోపాల పురం,తిమ్మక్క పేట గ్రామాల చెరువులకి నీరు విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంట సాగు కోసం వాన చినుకుల పై ఆధారపడిన రైతుల కళ్ళలో ఆనందం వెల్లివిరిసేలా సాగుకు ఉపయుక్తంగా అన్ని చెరువులు,కుంటలకు నీరు విడుదల చేయడం జరుగుతుందని తెలిపారు.దీంతో లక్ష ఎకరాలకు సాగు నీరు అందించాలన్న సిఎం కేసీఆర్ లక్ష్యం నెరవేరబోతుందని గుర్తు చేశారు.బీడు భూములకు సాగునీటి సౌకర్యం కల్పించిన అపర భగీరథుడుగా పాలేరు ఎంఎల్ఏ కందాళ ఉపేందర్ రెడ్డి కర్షకుని మనస్సులో సుస్థిర స్థానం సంపాదించుకున్నారని చావా వేణుగోపాల్ కృష్ణ చెప్పారు.ఈ సందర్భంగాగ్రామస్తులు,రైతులతో కలిసి కందాళకి కృతజ్ఞతలు తెలియజేశారు.కాగా తొలుత సర్పంచ్ గంట నిర్మల కృష్ణ,సొసైటి డైరెక్టర్ చావా విజయలక్ష్మి వెంకట్రావు పసుపు,కుంకుమతో కొబ్బరికాయ కొట్టి హారతి గంగమ్మ కి హారతి ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ గుగ్గిళ్ల అంబేద్కర్, ఉప సర్పంచ్ సిరిగద్దె.ఉపేందర్, మండల బి ఆర్ ఎస్ నాయకులు చావా వెంకటరావు,గద్దల.వెంకటేశ్వర్లు,గద్దల. విజయకుమార్ మన్నేపల్లి, జనార్దన్, చావా రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## అధికారులంతా అప్రమత్తంగా పని చేయాలి: ఎస్పీ

**ఎస్పీ అనంతరం, వికలాంగులకు దుప్పట్లను పంపిణీ చేస్తున్న దృశ్యం**

సూర్యాపేట ఫిబ్రవరి 05 మనం ప్రతినిధి: పెద్దగట్టు జాతర సందర్భంగా పలు రాష్ట్రాల నుండి ఇక్కడికి అనేక మంది భక్తులు వస్తున్న నేపథ్యంలో పోలీస్ అధికారులు, సిబ్బంది సమన్వయంతో కలిసి పని చేసి భక్తులకు ఏలాంటి ఇబ్బంది కలుగకుండా చూసుకుని, వారికి మార్గాన్ని చూపాలని, అప్రమత్తంగా ఉంటు బాధ్యతగా తమ విధులను నిర్వర్తించాలని ఎస్పీ రాజేంద్ర ప్రసాద్ పోలీస్ సిబ్బందికి సూచించారు. ఆదివారం జాతర సందర్భంగా కంట్రోల్ రూమ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... నిత్యం పోలీస్ అధికారులు ఇక్కడి పరిస్థితు లను కంట్రోల్ రూంకు సమాచారం అందిస్తు, సమస్యలు తలెత్తినప్పుడు కలిసికట్టుగా విధి నిర్వహించాలని, ఈ సందర్భంగా పోలీస్ అధికారులకు, సిబ్బందికి శుభకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా జాతర వద్ద ఉన్న ఆలేటి ఆటంలోని మానసిక వికలాంగులకు దుప్పట్లు, వస్త్రాలను అందజే శారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీలు నాగభూషణం, రవి, స్పెషల్‌బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, ఎస్సైలు తదితరులు ఆయన వెంట ఉన్నారు.

## మండలాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తా

**- సీసీ రోడ్ల నిర్మాణంతోనే గ్రామాల అభివృద్ధి**

**- అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన**

**- మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి**

మునుగోడు, ఫిబ్రవరి 5 (మనం న్యూస్) : సీసీ రోడ్ల నిర్మాణం తోనే గ్రామాలు మరింత అభివృద్ధి చెందుతాయని మునుగోడు నియోజకవర్గ శాసన సభ్యులు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు. మునుగోడు మం డల పరిధిలోని కొరటికల్ గ్రామాలలో సీసీ రోడ్ల మరియు డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేసారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలను శ్రీకారం చుట్టి రాష్ట్రాన్ని బంగారు తెలంగాణ లో బాగంగా మరింత అభివృద్ధి చేస్తున్నారని కొనియాడారు తెలంగాణ రాష్ట్రమే కాకుండ దేశంలో ఉన్న అన్ని రాష్ట్రాలు అభివృద్ధి పథంలో నడవాలని జాతీయ పార్టీని పెట్టి దేశ ప్రజలను భాగస్వా మ్యులను చేస్తున్నారని అన్నారు. దేశ ప్రజలందరూ కెసిఆర్ పాలనను కోరు కుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కర్నాటి స్వామి యాదవ్, సర్పంచ్ వంగూరి పద్మ లింగస్వామి, ఎంపీటీసి మిర్యల లక్ష్మమ్మ బీరప్ప, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బండపురుషోత్తంరెడ్డి, మార్కె ట్ కమిటీ డైరెక్టర్ వెంకట్ రెడ్డి, ఉప సర్పంచ్ ఎల్లంకియాదగిరి, నాయకులు లాల్ బహదూర్ గౌడ్,దండు యాదయ్య, పర్వతాలు, మందుల సత్యం, ఈద శరత్, ఐతగొని శేఖర్, దండు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ నామ పరామర్శలు - ఆశీర్వాదాలు

**- ఆలయాల్లో ప్రత్యేక పూజలు**

**- వాడవాడలా ఘన స్వాగతం**

ఖమ్మం, ఫిబ్రవరి 5 (మనం బ్యూరో) : బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు ఆదివారం ఖమ్మం జిల్లా ఖమ్మం, వైరా, కొణిజర్ల, మధిర , నేలకొండపల్లి మండలాల్లో విస్తృతంగా పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మధిర లో శ్రీ మృత్యుంజయ స్వామి దేవస్థానంలో అంగరంగ వైభవంగా జరిగిన ధ్వజ స్తంభ ప్రతిష్ట మహోత్స వానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ధర్మకర్తల మండలి సభ్యులు, పార్టీ నాయకులు, ప్రజా ప్రతిని ధులు , పుర ప్రముఖులు పెద్ద ఎత్తున ఎదురేగి నామకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నామ ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అన్నదానాన్ని ప్రారం భించారు.తర్వాత మధిరలో పార్టీ మండల అధ్యక్షులు రావూరి శ్రీనివాసరావు ఇంటికి వెళ్లి ఆయన్ని పరామర్శించారు.ఈ కార్యక్రమంలో రైతు బంధు జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు, చిత్తారు సింహాద్రి యాదవ్, ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులుతో పాటు మొండితోక లతా జయకర్, వంకాయలపాటి నాగేశ్వరరావు, కె. నరేందర్ రెడ్డి, వాసిరెడ్డి నాగేశ్వరరావు, అప్పారావు, భాస్కర్ రెడ్డి, పల్లబోతుల వెంకటేశ్వర్లు, ఆవుల



రామకృష్ణ, తాళ్లూరి హరీష్, నామ సేవా సమితి నాయకులు పాల్వంచ రాజేష్, చీకటి రాంబాబు, రేగళ్ల కృష్ణ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

**వైరాలో పర్యటన**

తర్వాత అక్కడి నుంచి వైరా క్యాంప్ కార్యాలయానికి వెళ్లి ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్యే రాములు నాయక్ తో కలసి పాల్గొన్నారు. అనంతరం వైరాలో దాసాంజనేయ ఆలయాన్ని సం దర్శించారు. అనంతరం వాసవీ కల్యాణ మండ పంలో, శాంతి నగర్ లో పిల్లలను ఆశీర్వదించారు . పల్లిపాడులో కౌన్సిలర్ దనేకుల వేణు ఇంటికెళ్లి ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. ఇటీవల వేణు తండ్రి మరణించిన సంగతి తెలిసిందే. అనంతరం కొణిజర్లలో బోడపోతుల వెంకటేశ్వర్లు ( బాబు ) ఇంటికెళ్లి ఆయన మనవడిని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే రాము లు నాయక్, పార్టీ నాయకులు బాణాల వెంకటే శ్వర్లు, కట్టా కృష్ణార్జునరావు, పోట్ల శ్రీను, చిరంజీవి, చెరుకుమల్లి రవి, ఏలూరి శ్రీనివాసరావు, దేరెంగుల

బ్రహ్మం,కృష్ణ,పాసంగులపాటి శ్రీనివాసరావు, పొగులశ్రీను, కొలిపాక వెంకటేశ్వర్లు, సోషల్ మీడి యా నుంచి ఎస్. నరేష్, తదితరులు పాల్గొన్నారు.

**డాక్టర్ పాపారావుకు ఓదార్పు**

ఇటీవల తల్లిని కోల్పోయిన ఖమ్మానికి చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ శీలంపాపారావును, ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి, నామ ఓదార్చారు.పాపారావు తల్లి చిత్ర పటానికి పూల మాలవేసి,శ్రద్ధాంజలి ఘటించి,సంతాపం తెలిపారు.

**నాచేపల్లిలో నూతన జంటకు ఆశీర్వాదం**

నేలకొండపల్లి మండలం నాచేపల్లిలో నల్లాని నరసింహారావు - మంగమ్మ కుమారుడి వివాహాన్ని పురస్కరించుకొని గ్రామంలో ఆదివారం ఏర్పాటు చేసిన రిసిప్షన్కు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈకార్యక్రమంలో దండా పుల్లయ్య, నల్లాని నరసింహారావు,మల్లికార్జున్,రమ్య, మంకెన వెంకటేశ్వరరావు, మంకెన అజయ్, కర్నాటి భాను ప్రసాద్, నర్రా కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా లింగమంతుల జాతర

**- మంత్రి జగదీష్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించడంతో**

**- అర్ధరాత్రి కేసారం నుండి పెద్దగట్టుకు చేరిన దేవరపెట్టె**

**- గుడిని విద్యుత్ దీపాల అలంకరించటంతో కొత్త శోభ**

**- గంపకట్టి మల్లన్నను దర్శించుకుని మొక్కులు తీర్చుకున్న భక్తులు**

**- తొలిరోజు కావడంతో మందకొడిగా భక్త జనాలు**

సూర్యాపేట, ఫిబ్రవరి 5, మనం ప్రతినిధి: రాష్ట్రంలోనే అతిపెద్ద రెండో జాతర అయిన పెద్దగట్టు లింగమంతుల స్వామి జాతర ఆదివారం తొలిరోజు భక్తులు ఉదయం నుండి సాయంత్రం వరకు స్వామి వారిని దర్శించుకునేందుకు విచ్చేశారు. దేవేర పెట్టె అర్ధరాత్రి పెద్దగట్టుకు చేరడంతో భక్తుల సంఖ్య పెరిగింది. యాదవుల ఆనావాయితీ ప్రకారం కుల పెద్దల సమక్షంలో, విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి చేతుల మీదుగా మండల పరిధిలోని కేసారం గ్రామంలో కొలువైన పెద్దగట్టు దేవేర పెట్టెను యాదవ సోదరులు భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించి బేరేల దరువులతో స్వామివారి పెట్టెను అక్కడ నుండి ప్రత్యేక వాహనంలో పెద్దగట్టు గర్భగుడిలో ప్రతిష్టించడం జరిగింది. దీంతో జాతర ప్రారంభం అవుతుందనే భక్తుల నమ్మకం. అర్ధరాత్రి నుండి యాదవ సోదరులు భక్త జనాలు గంప కట్టి ఊరేగింపుగా గుట్ట పరిసర ప్రాంతాలలో గుడారాలను ఏర్పాటు చేసుకుని సోమవారం తెల్లవారు జామున స్వామివారికి బోనం సమర్పించడం ఆనవాతిగా వస్తున్న తంతు అని భక్తులు చెబుతున్నారు. చిన్న పెద్ద పిల్ల పాప తెల్లవారుజామున స్నానాన్ని ఆచరించి తలనీలాలు భక్తులు దేవుడికి సమర్పించుకుని కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. ఆదివారం రాత్రి గుట్టపై ఉన్న లింగమంతుల స్వామి ఆలయాన్ని విద్యుత్ దీప కాంతులతో అలంకరించడంతో కొత్త శోభను సంతరించుకుంది. అర్ధరాత్రి నుండి భక్తులు తండోప తండా లుగా తరలి వస్తున్న సందర్భంలో ఏలాంటి ఇబ్బందులు భక్తులకు ఎదురుకాకుండా ఇప్పటికి అధికారులు పూర్తిస్థాయిలో ఏర్పాట్లను చేశారు. ఎప్పటికప్పుడు రోడ్లను శుభ్రపరుస్తు పారిశుధ్య సిబ్బంది శానిటేషన్ చేస్తుంటారు. స్నానాల ఘాట్‌వద్ద మహిళా భక్తులకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన గదులను అందుబాటులో ఉంచారు. త్రాగు నీరు సమస్య తలెత్తకుండా మంచినీటి కుళాయిలను గుట్టచు ట్టు, పరిసర ప్రాంతాలలో ఏర్పాటు చేశారు. వైద్య సిబ్బంది, మున్సి పాలిటి, వివిధ శాఖల అధికారులు ఇక్కడ విధులు నిర్వహిస్తున్నారు. దర్శనానికి వచ్చే భక్తులు పెరుగుతుండటంతో కట్టుదిట్టమైన భద్రతను పోలీసులు ఇప్పటికే గుట్ట ఆలయ పరిసర ప్రాంతాలు ఏలాంటి అవంచానీయ సంఘటనలు జరగకుండా నిరంతరం సిసి కెమెరాలతో నిఘా పెట్టారు. వాటికి అనుసందానంగా ఒక కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు జారత తీరును సమీ క్షిస్తున్నారు. ప్రధాన రహదారులు, ఆలయ ముఖద్వారం నుండి ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా బారి కేండ్లను ఉంచారు. పార్కింగ్ వాహానాలను పోలీసులు నిర్దేశించిన ప్రాంతాలలోనే వాహానాలను పార్క్ చేసే విధంగా ఇప్పటికే చర్యలు తీసుకున్నారు.



# మట్టిలో మాణిక్యం.. లాన్ టెన్నిస్‌లో గోల్డ్ మెడల్ విజేత ముక్తి మశ్రేఖ

**-'విసిరేసినట్లున్న గ్రామం నుండి వెల్లి విరుస్తున్న క్రీడా కుసుమం'**

**- లాన్ టెన్నిస్‌లో సత్తా చూపుతున్న 'ముక్తి మశ్రేఖ'**

భద్రాద్రి కొత్తగూడెం, ఫిబ్రవరి 5 (మనం ప్రతినిధి) : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరు పాడు మండల కేంద్రానికి సుమారు 8 కిలోమీటర్ల దూరంలో గుట్టల నడుమ ఉన్న గిరిజన (ఆదివాసి) పల్లె 'నల్లబండ బోడు' గ్రామానికి చెందిన 'ముక్తి మశ్రేఖ' చిన్నతనం నుండే క్రీడల పట్ల ఆసక్తి కనపరుస్తూ, తన నైపుణ్యాన్ని ప్రదర్శిస్తూ అంచెలంచలుగా సత్తా చాటుతూ, పాఠశాలల, రాష్ట్రస్థాయి, జాతీయ స్థాయి క్రీడా పోటీలలో, రాణిస్తూ బంగారు పతకం సాధించింది.

**- నేపథ్యం.....**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఏజెన్సీ మండలమైన జూలూరుపాడు మండల కేంద్రానికి సుమారు 8 కిలోమీటర్ల దూరంలో ఉన్న పూర్తి ఆదివాసి పల్లె నల్లబండబోడు గ్రామానికి చెందిన, ముక్తి బక్కులు, తిరుపతమ్మల మనుమరాలు 'ముక్తి మశ్రేఖ' ఏకలవ్య పాఠశాలలో విద్యన భ్యసిస్తూ, దినదినప్రవర్ధమానం చెందుతూ 'లాన్ టెన్నిస్'లో ప్రతిభ కనబరుస్తోంది. అసలే 'ఆదివాసి పల్లె' సరైన రహదారి సౌకర్యం కూడా లేదు. దీనికి తోడు నిరక్షరాస్యత. అయినా కూడా తమ సం తానం తమలా ఉండిపోకూడదని, ప్రభుత్వం అమ లు చేస్తున్న పథకాల ద్వారా తమ సంతానం చదు వుకోవాలని ఉన్నత శిఖరాలు అధిరోహించాలనే కాంక్షతో పిల్లలను విద్యాభ్యాసం వైపు మళ్ళించారు. రెండెకరాల సేద్యం... నీటివసతుంటేనే పంట ... కూలో నాలో చేసుకొని కుటుంబాన్ని పోషించుకునే పరిస్థితుల్లో కొడుకు, ప్రస్తుత నల్లబండబోడు (ప్రస్తుతం 55 ఇండ్లు 137 ఓట్లు తెలంగాణ రాష్ట్రంలోనే ఒకటైన అతి చిన్న పంచాయతీ) సర్పంచ్ ముక్తి నరసింహారావు ను చదివించాడు.. ఆర్థిక పరిస్థితులు కుటుంబ పరిస్థితులు అనుకూ లించకపోవడంతో నరసింహారావు చదువు

మధ్యలోనే ఆపేయాల్సి వచ్చింది. కానీ తన తండ్రిలా, తనలా తమ సంతానం ఉండకూడదని, వారు చదువులోనూ క్రీడల్లోనూ రాణించాలని ఉద్దేశంతో తాము కష్టపడుతూ పిల్లలను వృద్ధులకు తెచ్చేందుకు అహర్నిశలు శ్రమిస్తున్నారు.

**- సరైన రోడ్డు కూడా లేదు....**

తామున్న పరిస్థితుల్లో జూలూరుపాడు నుండి చంద్రుగొండ వెళ్లే రహదారిలో, అనంతారం నుండి సుమారు నాలుగు కిలోమీటర్ల దూరంలో పూర్తిగా గుట్టల నడుమ, సరైన రహదారి సౌకర్యం లేకుం డా, ఒకప్పుడు దశాబ్దాల క్రితం వేసిన మెటల్ రోడ్డు కూడా పూర్తిగా శిథిలమై డొంక రహదారిలా ఉన్న దారినే రహదారిగా వాడుకుంటున్న గ్రామమే నల్లబండబోడు. అసలే 'ఆదివాసి పల్లె' అక్షరాస్యత అంతంత మాత్రమే. అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న పల్లెనుండి ఏకలవ్య పాఠశాలకు ఎంపికై అక్కడనుండి క్రీడలలో స్వతఃసిద్ధంగా తనకున్న నైపుణ్యంతో, తల్లిదండ్రులు తాతల ప్రోత్సాహంతో పాఠశాల క్రీడల్లో తన నైపుణ్యం కనబరుస్తూ బంగారు పతకం సాధించిన ముక్తి మాశ్రేఖకు,

మండలానికి చెందిన వారే కాకుండా జిల్లా స్థాయిలో పలువురు ప్రశంసలు కురిపిస్తున్నారు.

**- పాఠశాల నుండి ...**

గోల్ మెడల్ విజేత మశ్రేఖ ఒకటి నుండి 5వ తరగతి వరకు నల్లబండబోడు పాఠశాలలోనే విద్యనభ్యసించింది. అనంతరం ఏకలవ్య పాఠశా లలో చేరింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విజయ వాడలో డిసెంబర్ లో జరిగిన 2022 జాతీయ ఏకలవ్య పాఠశాలల క్రీడా పోటీలలో 'లాన్ టెన్నిస్ ' విభాగంలో నల్లబండబోడుకు చెందిన మశ్రేఖ దమ్మపేట మండలం గండుగులపాడు ఏకలవ్య పాఠశాల నుండి గోల్ మెడల్ కైవసం చేసుకుంది. కనీసం రహదారి సౌకర్యం కూడా లేని గ్రామం నుండి, గ్రామాలకు పరిచయం లేని లాన్ టెన్నిస్ విభాగంలో జాతీయ స్థాయిలో జరిగిన పోటీలలో బంగారు పతకం సాధించడం పట్ల మండల ప్రజానీకం తోపాటు జిల్లాలో పలువురు 'మశ్రేఖ'ను అభినందిస్తున్నారు. గోల్ మెడల్ విజేత మశ్రేఖ భవిష్యత్తులో ఎన్నో పతకాలు సాధించాలని, జీవితంలో మరెన్నో ఉన్నత శిఖరాలు అధిరోహిం చాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం.

# ఊట్లపల్లి పోచమ్మకు మొక్కులు చెల్లించి ప్రజా చైతన్య యాత్రను ప్రారంభించిన బీజేపీ నాయకులు

### మంథని గడ్డపైన ఎగిరేది కాషాయపు జెండానే: మాజీ ఎంపీ గడ్డం వివేక్

### కాళేశ్వరం ప్రాజెక్టు వల్ల నష్టపోతున్న రైతులు: సునీల్ రెడ్డి

మహదేవపూర్, ఫిబ్రవరి 5, మనం న్యూస్: మహదేవపూర్ మండల కేంద్రంలోని ఊట్ల పెళ్లి పోచమ్మ తల్లికి మొక్కులు చెల్లించి ప్రజా చైతన్య యాత్రను ప్రారంభోత్సవం చేస్తున్నామని బిజెపి నాయకులు తమ పత్రిక ప్రకటనలు పేర్కొన్నారు. ఆదివారం రోజున బిజెపి రాష్ట్ర నాయకులు చందుపట్ల సునిల్ రెడ్డి తో పాటు మాజీ ఎంపీ బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి ఊట్ల పెళ్లి పోచమ్మ తల్లి దగ్గర ప్రత్యేక పూజలు చేసి పోచమ్మ తల్లికి మొక్కులు చెల్లించిన అనంతరం మహదేవపూర్ మండల కేంద్రంలోని అన్నారం గ్రామంలోని వీధులలో ప్రజా చైతన్య పాదయాత్ర చేసి అన్నారంలో జెండా ఆవిష్కరణ చేశామని తెలిపినారు. ఈ సందర్భముగా మాజీ ఎంపీ డాక్టర్ గడ్డం వివేక్ మాట్లాడుతూ మంథిని గడ్డపైన ఎగిరేది కాషాయం జెండాని అన్నారు. బిజెపి రాష్ట్ర నాయకులు చందుపట్ల సునీల్ రెడ్డి చేపట్టిన మంథిని ప్రజా చైతన్య యాత్ర బిజెపి భరోసా యాత్రను బిజెపి నాయకులు కార్యకర్తలు కలిసి ఐక్యతగా బిజెపి పార్టీని బలోపితం చేసేందుకు కృషి చేయాలని అన్నారు. అలాగే టిఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న మోసపూరిత విధానాలను ప్రజలకు వివరించాలని గడ్డం వివేక్ అన్నారు. బిజెపి రాష్ట్ర నాయకులు చందుపట్ల సునీల్ రెడ్డి మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టు వల్ల ఈ ప్రాంత రైతందానికి బ్యాక్ వాటర్ రావడంతో తీవ్ర నష్టం జరుగుతుందని సునీల్ రెడ్డి అన్నారు అనంతరం సునీల్ రెడ్డి మాట్లాడుతూ. ఈ పాదయాత్ర అన్నారం గ్రామంలో ప్రారంభం చేయడానికి ఈ కారణం కాలేశ్వరం ప్రాజెక్టు ప్రాజెక్టు వల్ల అన్నారం గ్రామం రైతులతో పాటు ఈ ప్రాంత రైతాంగానికి ఎక్కువ నష్టం జరిగిందని అందువల్లనే ఇక్కడ నుండి ప్రజల్లో చైతన్యం తీసుకురావడానికి ఈ యాత్రను ప్రారంభించడం జరిగింది. కెసిఆర్ అవినీతి కుటుంబ పాలనను ఈ రాష్ట్రం నుండి తరిమి వేయడానికి బిజెపి పార్టీ కంకణం కట్టుకుంది రాష్ట్ర ప్రభుత్వం మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రాన్ని అప్పుల కుప్పలుగా మార్చి వేసింది కేంద్ర పథకాల వల్లే గ్రామాలు దినదినము అభివృద్ధి చెందుతున్నాయి గ్రామాలలో స్మశాన వాటికలు రైతు వేదికలు డ్రింపింగ్ యార్డులు ఇలాంటి ఎన్నో అభివృద్ధి పథకాలను కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టింది గ్రామపంచాయతీలకు కేంద్ర ప్రభుత్వం నిధులు ఇస్తే దొంగల్లాగా రాత్రికి రాత్రి మళ్ళించిన ప్రభుత్వం కెసిఆర్ ప్రభుత్వమని గొప్పగా కాళేశ్వరం గురించి చెప్పి ఈ ప్రాంత ప్రజలకు పూర్తిగా మోసం చేయడం జరిగింది బ్యాక్ వాటర్ తోనే పొలాలు మునిగి ఇక్కడ రైతాంగం కోసం పడుతున్నారు అన్నారంలో కరెంట్ వ్యవస్థ సరిగా లేదు డబ్బులు బెడ్ రూమ్ లేవు రైతు రుణమాఫీ లేదు ఇలా అనేక సమస్యలు ప్రజలు ఎదుర్కొంటున్నారు. రేపటి రోజున బిజెపి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తమలో ఒక ప్రాథమిక వైద్యశాల కరెంటు సబ్ స్టేషన్ .అలాగే కాళేశ్వరం

నుండి అన్నారం బస్సు సౌకర్యం కల్పిస్తామని మాట ఇవ్వడం జరిగింది .ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చందుపట్ల రామిరెడ్డి బిజెపి జిల్లా అధ్యక్షుడు కన్నం జగదీశ్వర్ యాత్ర ప్రముఖు వెన్నంపల్లి పాపయ్య పెద్దపెల్లి జిల్లా ఇన్చార్జి రావుల రామనాథ్ మంథిని నియోజక వర్గం ప్రబారి అనిల్ రెడ్డి మాదాపూర్ మండల అధ్యక్షులు సిరిపురం శ్రీమన్నారాయణ . బిజెపి నాయకులు సూరం మహేశ్వర్ రెడ్డి ఆకుల శ్రీధర్ వివిధ మండలాల అధ్యక్షులు పాల్గొన్నారు.

## ఉమ్మడి వరంగల్ జిల్లా

### జఠగిరి దేవాలయ నిర్మాణానికి భూమి పూజ

మహదేవపూర్ పిబ్రవరి 5మనం.న్యూస్ మండల కేంద్రంలో మేరేకుల సంఘం మండల అధ్యక్షులు కోక్కు రమేష్ ఆధ్వర్యంలో ఆదివారం రోజున జఠగిరి దేవాలయ నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం నిర్వహించినారు. భూమి పూజ కార్యక్రమానికి భూపాల్ పల్లి జిల్లా మేరే కుల సంఘం అధ్యక్షులు గట్ల రమేష్ హాజరై ఆలయ నిర్మాణానికి తొలి విరాళం 11.116 రూపాయలు నగదును అందజేశారు. ఈ సందర్భముగా సర్పంచ్ శ్రీపతి బాపు మాట్లాడుతూ. దేవాలయ నిర్మాణం పనుల్లో మావంతుగా సహాయం చేస్తామన్నారు. సంఘం భవనానికి స్లాబ్ వేయటకు2.5లక్షలు గ్రామపంచాయతీ నిధులు అందజేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి గుడాల అరుణ శ్రీనివాస్ మేరెకుల సంఘం మండల ప్రధాన కార్యదర్శి అడుప రాజా రమణయ్య గౌరవ అధ్యక్షులు కోక్కుశ్రీనివాస్ .ఉపాధ్యక్షులు మధుకర్ కోశాధికారి పెండ్యాల రాజయ్య. సంఘ కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### వర్ధన్నపేట నియోజకవర్గ స్థాయి కేసీఆర్ క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే అరూరి

పర్వతగిరి, ఫిబ్రవరి 5, మనం న్యూస్: అరూరి గట్టుమల్లు మెమోరియల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కేసీఆర్ ప్రీమియర్ లీగ్ పేరుతో నిర్వహిస్తున్న వర్ధన్నపేట నియోజకవర్గ స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి బీఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పర్వతగిరి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మైదానంలో అరూరి గట్టుమల్లు ఫౌండేషన్ సెక్రెటరీ అరూరి విశాల్ తో కలిసి టాస్ వేసి టోర్నమెంట్ ను ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే బ్యాటింగ్ చేసి సందడి చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే అరూరి రమేష్ మాట్లాడుతూ యువతను క్రీడా రంగంలో ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంతో అరూరి గట్టుమల్లు మెమోరియల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కేసీఆర్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అరూరి గట్టుమల్లు మెమోరియల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వర్ధన్నపేట నియోజకవర్గంలోనే కాకుండా ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా అనేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే ఎంతో మంది నిరుపేదలకు, విద్యార్థులకు, క్రీడాకారులకు ఆర్థికంగా అండగా నిలవడంతో పాటు కరోనా విపత్కర పరిస్థితులలో వేలాది మంది నిరుపేదలకు నిత్యావసర సరుకులతో పాటు ఆర్థికంగా ఏజిఎఫ్ అండగా నిలిచిందని పేర్కొన్నారు. ముఖ్యంగా యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో భోజన వసతితో 100 రోజుల పాటు ఉచిత శిక్షణ ను 2018, 2022 లలో సుమారు 4 వేల ఉద్యోగార్థులకు అందించడం జరిగిందని వెల్లడించారు. అలాగే ప్రభుత్వ రంగంతో పాటు ప్రయివేట్ రంగాలలో కూడా ఉపాధి అవకాశాలు అందిపుచ్చుకోవాలని అనేక సందర్భాలలో మెగా జాబ్ మేళాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. వీటితో పాటు వద్ధులకు, వికలాంగులకు చేయూత అందించడమే కాకుండా ఉపాధ్యాయులకు, చర్చి ఫాస్టర్లను వివిధ వర్గాలకు సమూచిత స్థానం కల్పిస్తూ గౌరవిస్తోందని అన్నారు. ఇందులో భాగంగానే యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలతో పాటు క్రీడా రంగంలో సైతం ప్రోత్సాహాన్ని అందించాలనే సంకల్పంతో ఈ క్రికెట్ టోర్నమెంట్ ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ టోర్నమెంట్ లో మొదటి బహుమతి 1,00,000/- రూపాయలు, రెండవ బహుమతి 50 వేల రూపాయలతో పాటు సూపర్ 8 కు అర్హత సాధించిన ప్రతీ టీంకు (ఫైనల్ కు అర్హత సాధించిన టీంలు మినహా) 10,000 వేల రూపాయల నగదు ప్రోత్సాహకాన్ని అందజేయడం జరుగుతుందని ఎమ్మెల్యే అరూరి రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, క్రీడాకారులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పరకాల నియోజకవర్గంలో కొనసాగుతున్న చేరికల పరంపర

### బీఆర్ఎస్‌లోకి భారీగా చేరికలు

### గీసుగొండ మండలంలో ఖాలైన కాంగ్రెస్

### ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమక్షంలో

### 300 మందికి పైగా చేరికలు

గీసుగొండ, ఫిబ్రవరి 5, మనం న్యూస్ : జాతీయ రాజకీయాల్లో బిజెపి కి ప్రత్యామ్నాయం బీఆర్ఎస్ పార్టీనేనని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. ఆదివారం గీసుగొండ మండల నాయకులు రడం భరత్ ఆధ్వర్యంలో గీసుగొండ, మనుగొండ, ఎలుకుర్తి, గట్టుకిందిపల్లి, రాంపూర్, మచ్చాపూర్, గొర్రెకుంట గ్రామాల నుండి సుమారు 300 మందికిపైగా పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి, రాష్ట్ర ఆర్డీసీ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ సమక్షంలో బిఆర్ఎస్ లో చేరారు. వారిని గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీని మరింత బలోపేతం చేయడం కోసం ప్రతి కార్యకర్త శక్తివంచన లేకుండా కషి చేయాలని పిలుపునిచ్చారు. పార్టీ కోసం కష్టపడే ప్రతి కార్యకర్తను కంటికిరెప్పలా కాపాడుకుంటామని అన్నారు. దేశ రాజకీయాల్లో బిజెపి పార్టీకి ప్రత్యామ్నాయం బిఆర్ఎస్. పార్టీనేనన్నారు ఆ దిశలోనే ముఖ్యమంత్రి కేసీఆర్ అడుగులువేస్తున్నారని తెలిపారు. సీఎం కేసీఆర్ నేతత్వంలో యువతకు పెద్దపీట వేస్తామన్నారు యువకులు ఉరిమే ఉత్సాహంతో పార్టీ అభివద్ధికి కషి చేయాలని కోరారు ముఖ్యమంత్రి కేసీఆర్ చేపడుతున్న అభివద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులమై బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారాని అన్నారు. ప్రజా సంక్షేమమే ఎజెండాగా బీఆర్ఎస్ ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను, అభివద్ధి గురించి ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. పార్టీలో చేరినవారిలో మంద బాబు, సరోజ, సారవ్వ, లక్ష్మి, సుజాత, బాబు, గొర్రె ప్రభాకర్, దయాకర్, జన్ను

రమేష్, నమిండ్ల మామయ్య, గొర్రె రాజు, మంద రాంబాబు, గుండేటి సమ్మయ్య, మామిండ్ల స్వామి, కుమారస్వామి, ఆంద్రయ్య, గట్టయ్య, యాకయ్య, రాజు, పులి కోర్నెలు, సుజాత, రజిత, అన్నమ్మ, రజిని, శైలజ, దొడు రఘు, అశోక్, శ్రీధర్, శివాజీ, రాజేష్, రవి, కోట రఘు, అశోక్, లడ్డు, మోహన్, రాజు, కట్టయ్య, సిద్ధూ, సాయికుమార్, శివ, సాయిబాబా, రాజేష్, పద్వి, విజయ్, రాకేష్, శ్రావణ్, మహేందర్, అభిలాష్, జీవం, రోహిత్, ఎల్లబోయిన చేరాలు, కుమార్, గాడుదుల బొండాలు, పేర్ల రాజీరు, మేకల కట్టమల్లు, గాడుదుల సమ్మక్క, చాపర్తి సుభద్ర లతో పాటు 300 కు పైగా చేరారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి పోలీస్ ధర్మారావు, నాయకులు రడం భరత్, అల్లం మల్లారెడ్డి, సర్పంచులు గొనె మల్లారెడ్డి, గాజర్ల గోపి, డొలే చిన్ని, మామిండ్ల రాజు, నాయకులు మామిండ్ల మానయ్య, కోట ప్రమోద్, జూలూరి లెనిన్ తదితరులు పాల్గొన్నారు.

### మెట్టుగుట్ట శ్రీ రామలింగేశ్వర స్వామి శివరాత్రి బ్రహ్మోత్సవాలకు ఎమ్మెల్యే అరూరిని ఆహ్వానించిన ఆలయ కమిటీ

కాజీపేట, ఫిబ్రవరి 5, మనం న్యూస్ : మడికొండలోని మెట్టుగుట్ట శ్రీ మెట్టు రామలింగేశ్వర స్వామి ఆలయంలో శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని నిర్వహించే స్వామి బ్రెత్సవాలకు బిఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ ను ఆలయ ఈవో భారతి, చైర్మన్ దువ్వ నవీన్ కమిటీ సభ్యులు హన్మకొండ ప్రశాంత్ నగర్ లోని ఎమ్మెల్యే నివాసంలో కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శివరాత్రి బ్రెత్సవాల వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మునిగాల సరోజన, డివిజన్ ప్రెసిడెంట్ వినోద్, డివిజన్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### పెద్దమ్మగుడికి విరాళం ఇచ్చిన ముదిరాజ్ యువత జిల్లా అధ్యక్షులు అట్టెం రమేష్

మహముత్తారం, ఫిబ్రవరి 5, (మనం న్యూస్): భూపాలపల్లి జిల్లా లో ముదిరాజ్ కులస్తులు నిర్మిస్తున్న పెద్దమ్మగుడి నిర్మాణానికి ముదిరాజ్ మహాసభ జిల్లా యువత అధ్యక్షులు అట్టెం రమేష్ ముదిరాజ్ ఐదు వేల రూపాయలను విరాళంగా ముదిరాజ్ సంఘం నాయకులకు ఆదివారం అందజేశారు.ఈ సందర్భంగా అట్టెం రమేష్ మాట్లాడుతూ ముదిరాజ్ కులస్తులు ఐక్యంగా ఉండి పెద్దమ్మ గుడితో పాటు ముదిరాజ్ ఫంక్షన్ హాల్ కూడా కట్టుకోవాలని పేర్కొన్నారు.రాబోయే రోజుల్లో ముదిరాజ్ కులస్తులు ఐక్యంగా ఉండి సామాజికంగా, రాజకీయంగా, ఆర్థికంగా రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ అధ్యక్షులు తూటి దేవేందర్, జిల్లా నాయకులు జోరు ఈశ్వర్, జోరు వెంకటేశ్వర్లు, చొప్పరి గట్టయ్య, ముదిరాజ్ కులపెద్దలు, మత్స్యకార సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

### బాధిత కుటుంబానికి మాజీ సర్పంచ్ చేయూత

రేగొండ, ఫిబ్రవరి 05, మనం న్యూస్: రేగొండ మండలంలోని జూబ్లీ నగర్ గ్రామంలో ఇటీవల ప్రమాదవశాత్తు ఇల్లు దగ్ధమైన పరిష లక్ష్మి కుటుంబానికి ఆ గ్రామ మాజీ సర్పంచ్ లెంకల రత్నమాల శ్రీనివాస్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించి భరోసా కల్పించి అన్ని విధాలుగా ఆదుకుంటామని ఆదివారం రోజున పదివేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్ ఆరుట్ల రఘు రమ, రగుల రమేష్ పసుల కిషన్, కావటి రాజు, అడుప రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

### పెద్దమ్మగుడికి విరాళం ఇచ్చిన ముదిరాజ్ యువత జిల్లా అధ్యక్షులు అట్టెం రమేష్



మహముత్తారం, ఫిబ్రవరి 5, (మనం న్యూస్): భూపాలపల్లి జిల్లా లో ముదిరాజ్ కులస్తులు నిర్మిస్తున్న పెద్దమ్మగుడి నిర్మాణానికి ముదిరాజ్ మహాసభ జిల్లా యువత అధ్యక్షులు అట్టెం రమేష్ ముదిరాజ్ ఐదు వేల రూపాయలను విరాళంగా ముదిరాజ్ సంఘం నాయకులకు ఆదివారం అందజేశారు.ఈ సందర్భంగా అట్టెం రమేష్ మాట్లాడుతూ ముదిరాజ్ కులస్తులు ఐక్యంగా ఉండి పెద్దమ్మ గుడితో పాటు ముదిరాజ్ ఫంక్షన్ హాల్ కూడా కట్టుకోవాలని పేర్కొన్నారు.రాబోయే రోజుల్లో ముదిరాజ్ కులస్తులు ఐక్యంగా ఉండి సామాజికంగా, రాజకీయంగా, ఆర్థికంగా రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ అధ్యక్షులు తూటి దేవేందర్, జిల్లా నాయకులు జోరు ఈశ్వర్, జోరు వెంకటేశ్వర్లు, చొప్పరి గట్టయ్య, ముదిరాజ్ కులపెద్దలు, మత్స్యకార సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

### శివాలయ పునఃనిర్మాణ భూమి పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే

దామెర, ఫిబ్రవరి 5, మనం న్యూస్ : పరకాల నియోజకవర్గం దామెర మండలంలోని పసరగొండ గ్రామంలో కాకతీయుల కాలం నాటి పురాతన శివాలయం పునఃనిర్మాణ భూమి పూజ మెత్సవంలో పరకాల శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి ఆదివారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆలయ పున నిర్మాణంలో గ్రామస్తులు అంతా భాగస్వాములు కావాలని కోరారు. ఆలయ నిర్మాణానికి తన వంతు సహకారం చేస్తానని తెలిపారు. ప్రభుత్వం ద్వారా కూడా నిధులు మంజూరుకు కషి చేసి ఆలయ అభివద్ధికి కషి చేస్తానన్నారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల, గ్రామ స్థాయి ప్రజాప్రతినిధులు, మార్కెట్, సొసైటీ చైర్మన్లు, కమిటీ సభ్యులు, భారాస నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సంగెం మండలంలో ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సుడిగాలి పర్యటన

### వరంగల్, పల్లారుగూడ, మొండ్రాయి, ముమ్మడివరం గ్రామాలలో రూ 7 కోట్ల 11 లక్షలతో అభివద్ధి పనులకు శంఖుస్థాపన

### పాల్గొన్న ఆర్డిసి చైర్మన్ మెట్టు శ్రీనివాస్‌ఘన స్వాగతం పలికిన ఆయ గ్రామ ప్రజలు

### గ్రామాల అభివద్ధే లక్ష్యంగా సిఎం కేసీఆర్ పరిపాలన: ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

వరంగల్, ఫిబ్రవరి 5, మనం ప్రతినిధి : తెలంగాణ రాష్ట్రంలోని గ్రామాల అభివద్ధే లక్ష్యంగా ముఖ్యమంత్రి కేసీఆర్ పరిపాలన కొనసాగుతున్నదని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు.ఆదివారం సంగెం మండలంలోని పల్లారుగూడ, మొండ్రాయి, ముమ్మడివరం గ్రామాలలో పర్యటించారు. పర్యటనలో భాగంగా రూ 7 కోట్ల 11 లక్షలతో సీసీ రోడ్లు,మహిళ భవన నిర్మాణ పనులకు రాష్ట్ర రహదారుల సంస్థ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ తో కలిసి శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తర్వాత గ్రామాలలో జరిగిన అభివద్ధిని ప్రజలు గమనించాలన్నారు. సీఎం కేసీఆర్ సహకారంతో ప్రతి గ్రామంలో అభివద్ధి చేస్తున్నామన్నారు. గ్రామాల అభివద్ధికి ఎన్ని నిధులైన వెచ్చించిచడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. గత ప్రభుత్వాలలో ఎన్నడూ లేని విధంగా ప్రతి గ్రామం అభివద్ధి చేశామన్నారు. 200 ఉన్న పెన్షన్ 2016 పెంచిన ఘనత సీఎం కెసిఆర్ కు ప్రజల పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. గ్రామాలలో నెలకొల్పుతున్న మహిళ భవనాల వల్ల మహిళల ఆర్థికాభివద్ధికి తోడ్పడుతుందన్నారు. కేసీఆర్ ముఖ్యమంత్రి గా ఉంటేనే ఇప్పుడు వస్తున్న సంక్షేమ పథకాలకు మరింత రెట్టింపు అవుతాయన్నారు. వలసలకు వెళ్లిన కూలీల తిరిగి తెలంగాణ రాష్ట్రంలో ఆర్థికంగా స్థిరపడుతున్నరన్నారు గ్రామాల్లో తప్పుడు ప్రచారం చేస్తున్న బిజెపి నాయకులను గ్రామ మహిళలు, యువలకు సరైన రీతిలో బుద్ధి చెప్పాలన్నారు. వారు పరిపాలిస్తున్న రాష్ట్రాలలో ఏమేమి సంక్షేమ పథకాలకు అమలవుతున్నాయో ప్రశ్నించాలన్నారు.
ఆర్డిసి చైర్మన్ మెట్టు శ్రీనివాస్ మాట్లాడుతూ.....

నిత్యం నియోజకవర్గ అభివద్ధికి, ప్రజల సంక్షేమానికి కషిచేసి ఎమ్మెల్యే ఉండడం ఇక్కడి ప్రజల అదష్టం గత నాయకులు పరకాల నియోజకవర్గ అభివద్ధిని విస్మరించారాన్నారు దేశంలో ఏ రాష్ట్రంలో లేని సంక్షేమ పథకాలు మన రాష్ట్రంలో అమలుచేస్తున్న ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌దన్నారు. కేంద్రంలో అధికాంలో ఉన్న బిజెపి పార్టీని గద్దె దించాలనే కేసీఆర్ జాతీయ రాజకీయాల్లో దూసుకెళ్తున్నారన్నారు. మత రాజకీయాలు ప్రోత్సహిస్తున్న బిజెపి పార్టీ నాయకులు ప్రజలు చేతుల్లో గుణపాఠం తప్పదని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ముఖ్య నాయకులు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### పలు కార్యక్రమాలలో పాల్గొన్న ఎమ్మెల్యే నన్నపునేని

వరంగల్ టౌన్, ఫిబ్రవరి 6, మనం న్యూస్ : స్కై జిమ్ వారు నిర్వహించే తెలంగాణ బాడీ బిల్డింగ్ పోటీలు, ఎన్ఎన్ చారి ట్రబుల్ ట్రస్టు కప్ పోటీల పోస్టర్ ను వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ఆదివారం ఆవిష్కరించినారు. అనంతరం వరంగల్ చౌరస్తా లోని కే కన్వెన్షన్ హాల్ ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ గందె కల్పన నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన కార్మికుల వేతనాలు పెంపు

తాండూర్ టౌన్ ఫిబ్రవరి 5. ( మనం న్యూస్) తాండూర్ పట్టణంలో బి ఆర్ టి యు కార్మిక విభాగం మధ్యాహ్న భోజన కార్మికులతో కార్మిక విభాగ అధ్యక్షులు, న్యాయవాది గోపాల్ గారి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్న భోజన కార్మికుల వేతనాలు గతంలో ఉన్న వెయ్యి రూపాయల నుండి 3000 రూపాయల వరకు పెంచినందుకు, కెసిఆర్ నిర్ణయాన్ని స్వాగతిస్తూ న్యాయవాది గోపాల్ గారి ఆధ్వర్యంలో కేసీఆర్ చిత్రపటానికి మరియు తాండూర్ శాసనసభ్యులు పైలెట్ రోహిత్ రెడ్డి గారి చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ సందర్భంగా న్యాయవాది గోపాల్ మాట్లాడుతూ.. భారతదేశంలో ఏ రాష్ట్రంలో కూడా లేనివిధంగా కార్మికుల యొక్క వేతన పాలసీని అమలు చేస్తున్న ఏకైక రాష్ట్రం మన తెలంగాణ రాష్ట్రమని, దీంట్లో తెలంగాణ ప్రభుత్వం వాటా రూ. 2400 అయితే, కేంద్ర ప్రభుత్వం వాటా కేవలం600

రూపాయలు మాత్రమే అని, ఈ యొక్క పెంపుదల వల్ల54,201 మంది కార్మికులు లబ్ది పొందే అవకాశం ఉందని, అసంఘటిత రంగంలోని కార్మికులు ఇలాంటి ధర్నాలు, డిమాండ్స్ చేయనిదే జీవో నెంబర్ 3 ప్రకారం వేతనాలు పెంచుతూ నిర్ణయం తీసుకోవడం వల్ల సీఎం కేసీఆర్ గారు మరొకసారి కార్మిక పక్షపాతి అని మరొకసారి రుజువు చేసుకున్నారని , డిఏ పెంచినప్పుడల్లా అసంఘటిత రంగ కార్మికుల కు కూడా డిఏ ఇవ్వడం జరిగిందని మరియు పిఆర్సి రెగ్యులర్ ఉద్యోగస్తులకు ఇచ్చినప్పుడల్లా కార్మికుల యొక్క వేతనాలు కూడా పెంచడం జరిగిందని ఆయన పేర్కొన్నారు.

ఇట్టి కార్యక్రమంలో మధ్యాహ్న భోజన యూనియన్ అధ్యక్షులు నూరుద్దీన్, కార్యదర్శి నరసమ్మ, బి ఆర్ఎస్ ఇంచార్జ్ జిలాని, మధ్యాహ్న భోజన కార్మికులు గిరి, కైసర్ బేగం, వెంకటయ్య, కరీమా ఫాతిమా, శారద, అనసూయ, సౌమ్య తదితరులు పాల్గొన్నారు.

## మేడ్చల్ | రంగారెడ్డి వికారాబాద

### ఫిబ్రవరి 13న జాతీయ రహదారి దిగ్బంధన కార్యక్రమం

**జయప్రదం చేయండి: రాగటి సత్యం మాదిగ**

ఎల్బీనగర్, ఫిబ్రవరి5, ( మనం న్యూస్): ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ బిల్లును పార్లమెంట్లో ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించడంలో నిర్లక్ష్యం వ్యహిస్తున్న కేంద్ర ప్రభుత్వానికి నిరసనగా విజయవాడ జాతీయ రహదారిని దిగ్బందము విజయవంతం చేయడం కోసం హైదరాబాద్, ఎల్బీనాగర్ నియోజకవర్గ ముఖ్య నాయకుల సమావేశం కొత్తపేట బాబు జగ్జీవన్ భవన్ లో ఎమ్మార్పీఎస్ ఎల్బీ నగర్ ఇంచార్జి బత్తిని సుధాకర్ మాదిగ అధ్యక్షున నిర్వహించారు. ఈ కార్యక్రంలో ముఖ్యఅతిధిగా ఎమ్మార్పీఎస్ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ రాగటి సత్యం మాదిగ పాల్గొని మాట్లాడుతూ వందరోజుల్లో వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి మాదిగలకు న్యాయం చేస్తామని చెప్పిన బీజేపీ న్యాయం చేయకుండా మోసం చేస్తూ వస్తుంది. మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఫిబ్రవరి 13న భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ రాకను నిరసిస్తూ విజయవాడ జాతీయ రహదారిని దిగ్బంధం చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో ఎం ఎస్ ఎఫ్ జాతీయ అధ్యక్షులు చిప్పలపల్లి సోమశేఖర్ మాదిగ, మహాజన సోషలిస్ట్ పార్టీ హైదరాబాద్ జిల్లా కన్వినర్ రాజు మాదిగ, ఉపాధ్యక్షులు తోకల చిరంజీవి మాదిగ, కార్యదర్శి చెడిపల్లి రఘు మాదిగ సీనియర్ నాయకులు ఏర్పల విష్ణు మాదిగ, ఉప్పయ్య, నరేందర్, శామ్యూల్, దర్శనం పవన్ మాదిగ, రాజు, రాజశేఖర్, రవి, బాలు, నర్సింహా, ప్రకాష్, చిరంజీవి, మౌలాలి, సాయి తదితరులు పాల్గొన్నారు.

### అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

కోడంగల్, ఫిబ్రవరి 5, మనం న్యూస్: కోడంగల్ నియోజకవర్గ పరిధిలోని బొంరాస్ పేట్ మండలం లోని బురన్ పూర్ గ్రామంలో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. వీరభద్ర స్వామి దేవస్థాన విగ్రహ ప్రతిష్టాపన మరియు ధ్వజస్తంభ ప్రతిష్టాపన, ఈద్గా ప్రహరీ నిర్మా ణానికి, సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈద్గా ప్రహరీ నిర్మాణానికి రూ.5 లక్షల రూపాయలు,సీసీ రోడ్డు నిర్మాణానికి రూ.17 లక్షలు మంజూరు అయినట్లు ఆయన తెలిపారు.ఈకార్యక్రమంలో మండల ఎంపిపి హేమిబాయి, వైస్ ఎంపిపి సుదర్శన్ రెడ్డి, మండల అధ్యక్షుడు కోట్ల యాదగిరి, మహేందర్ రెడ్డి, నారాయణ రెడ్డి, మహేందర్, సలాం, తదితరులు పాల్గొన్నారు.

### తెలుగు, హిందీ భాషా ఉపాధ్యాయులు కోసం మహాత్మా గాంధీ, బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలకు వినతి పత్రం సమర్పించి నిరసన

బషీరాబాద్ ఫిబ్రవరి 5 మనం న్యూస్: భాషా పండితులు జేఏసీ రాష్ట్ర పిలుపుమేరకు నిన్న వికారాబాద్ జిల్లా కేంద్రంలో తెలుగు హిందీ భాషా ఉపాధ్యాయులు కోసం మాత్మ గాంధీ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహా లకు వినతి పత్రం సమర్పించి నిరసన వ్యక్తం చేశారు రాష్ట్రంలోని ఉన్నత పాఠశాలలలో ఫిబ్రవరి 1 నుండి 9 మరియు 10 తరగతుల విద్యా బోధనలో సహాయ నిరాకరణ జరుపుతున్న భాషోపాధ్యాయులు దశాబ్దాలుగా అన్యాయానికి గురౌతున్న మేం ఎన్నేళ్ళని వెట్టి చాకిరి చే యాలనీ ముఖ్యమంత్రి ప్రపంచ తెలుగు మహాసభల్లోఇచ్చిన మాట ప్రకారం ఈ పదోన్నతుల్లోనే భాషోపాధ్యాయుల కు పదోన్నతులు కల్పిం చి ఇటు రాష్ట్ర భాష తెలుగుకూ మరియు దేశ భాష హిందీ కి సరియైన గౌరవం హోదా కల్పించాలని పండిత పరిషత్ అధ్యక్షులు డా. మాను పురి వెంకటేశ్వర్లు ప్రధానకార్యదర్శి ఎజాస్ అహ్మద్ రాష్ట్ర కార్యదర్శి రఘు ప్రభుత్వాన్ని కోరారు ఈ కార్యక్రమంలో పండిత జే.ఏ.సి. జిల్లా నాయకులు,భాషోపాధ్యాయులు పాల్గొని మాట్లాడుతూ ఇప్పటికైనాభా షోపాధ్యాయులకు పదోన్నతులు కల్పించాలనీ లేని పక్షంలో రాష్ట్ర పండిత జేఏసీ పిలుపుమేరకు ఉద్యమాన్ని మరింత తీవ్రం చేస్తామన్నారు ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ పాఠశాలల తెలుగు, హిందీ, ఉర్దూ పండితులు పాల్గొనడం జరిగింది.

**జీవన్గి జడ్.పి.హెచ్.ఎస్ స్కూల్ చైర్మన్ టీ, గోపాల్**

వెనుకబడిన ప్రాంతం ఇక్కడ విద్యార్థులకు 9 10 తరగతిలో తెలుగు

హిందీ పండితుల ఫిబ్రవరి ఒకటో తారీకు నుంచి పాటలు బోధించడం నిలిపివేయడం జరిగింది. పదవ తరగతి విద్యార్థులకు పరీక్షల సమయం కాబట్టి విద్యార్థులు నష్టపోతారు ప్రభుత్వం వెంటనే భాషా పండితుల సమస్యలు వెంటనే తీర్చాలని కోరుచున్నాము.

### సుద్ద గుంతలో పడి వ్యక్తి మృతి

పెద్దేముల్ (మనం న్యూస్) తాగిన మైకంలో సుద్ద గుంతలో పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన పెద్దేముల్ మండలం మారేపల్లి గ్రామంలో సంఘటన చోటు చేసుకుంది స్థానిక ఎస్సై అబ్దుల్ రావుఫ్ తెలిపిన వివరాల ప్రకారం శనివారం నాడు మారేపల్లి గ్రామ సమీపంలో గల సుద్ద గుంతలో బోయిని వెంకటప్ప వయస్సు 36. సంవత్సరాలు అనే వ్యక్తి తాగిన మైకంలో స్నానం చేయడానికి సుద్ద గుంత లోకి వెళ్లి తిరిగి రాకపోవడంతో గ్రామస్తులకు అనుమానం వచ్చి వెంటనే పోలీసులకు సమాచారం అందించరు సమాచారం తెలుసుకున్న పోలీసు సిబ్బంది సుద్ద గుంత దగ్గరికి వెళ్లి పరిశీలించగా వెంకటప్ప నీళ్లపై కణపడకపోవడంతో. స్థానిక పోలీసులు మరియు గజయితగాళ్లతో సహాయంతో మృతి చెందిన వెంకటప్ప మృతదేహాన్ని పాతాళ గడియ సాయంతో సుద్ద గుంత నుండి బయటకు తీశారు అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తాండూర్ జిల్లా ఆస్పత్రికి తరలించారు. వెంకటప్ప భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామన్నారు.

### నేడు ప్రత్యంగిరా దేవి ఆలయంలో బ్రహ్మోత్సవాలు ప్రారంభం

ఎల్బీనగర్, ఫిబ్రవరి 5 (మనం న్యూస్): ఆర్కే పురం డివిజన్ లో నీ ప్రత్యంగిరా దేవి ఆలయం లో నేటి నుండి బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి అని దేవాలయ సెక్రటరీ మునిపల్లె శ్రీనివాస్ ఆదివారం జరిగిన సమావేశం లో ఆయన తెలిపారు. మాట్లాడుతూ బ్రహ్మోత్సవాల సందర్భంగా వివిధ రకాల పూజ కార్యక్రమం లు ఉంటాయన్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలవకుండా అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు.

### నిరుద్యోగులు జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి

**ప్రధాన కార్యదర్శి బేరా బాలకిషన్**

ఎల్బీనగర్ ఫిబ్రవరి 5 (మనం న్యూస్): ఈ నెల 11న సరూర్నగర్ స్టేడియంలో ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో యువజన సర్వీసుల శాఖ సహకారంతో పెద్ద ఎత్తున జాబ్ మేళా నిర్వహించబ డుతుందనీ, నిరుద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మహేశ్వరం నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బేరా బాలకిషన్.(బాలన్న ) అన్నారు.అదివారం ఉదయం సరూర్నగర్ వి.యం హోం గ్రౌండ్ లో పీఎం హోమ్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జాబ్ మేళా పోస్టర్ను విడుదల చేశారు. ఆయన మాట్లాడుతూ తెలంగాణా లో మొట్ట మొదటి సారీగా 108 కంపెనీలతో పదివేల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించే జాబ్ మేళాను ఎల్బీనగర్ నియోజకవర్గం తో పాటు మహేశ్వరం నియోజకవర్గంలోని సరూర్ నగర్, ఆర్కేపురం డివిజన్ నిరుద్యోగులు కూడా ఉపయోగించుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. ముఖ్య అతిథులుగా యువజన సర్వీసుల శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్, విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ,హోం మంత్రి మహమూద్ అలీ హాజరవుతారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జక్కుల శ్రీశైలం యాదవ్ , వియంహోమ్ వాకర్స్ అసోసియేషన్ నర్సింగ్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్ ,గిరి గౌడ్, ఐలయ్య యాదవ్, రామారావు, విజయ్, రమణ, ధనంజయ, పార్షపు శ్రీధర్ దుబ్బాక శశిధర్ రెడ్డి, కొత్ర వెంకట్రావు పాల్గొన్నారు.

### శాలివాహన సంఘం మండల కమిటీ ఎన్నిక

కోనరావుపేట, ఫిబ్రవరి 5 (మనం న్యూస్): రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం కుమ్మరి శాలివాహన సంఘ భవనంలో వంగపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన సమావేశంలో మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సంఘం మండల అధ్యక్షునిగా వంగపల్లి పరశురాములు, ఉపాధ్యక్షులుగా ఇద్దగిరి రవి, గుమ్మడిదారి దుర్గయ్య, ప్రధాన కార్యదర్శిగా వంగపల్లి దేవరాజు, కోశాధికారి బిక్కునూరి భూమలింగం, ప్రచార కార్యదర్శిగా వంగపల్లి రామచంద్రం, ముఖ్య సలహాదారులుగా ఏనుగందుల రాజయ్య, సహాయ కార్యదర్శిగా వంగపల్లి శోభన్బాబు, కార్యవర్గ సభ్యులుగా శ్రీనివాస్, నారాయణ, లింగం, రాములు, గోవర్ధన్, ముత్తయ్య, ప్రభాకర్, చంద్రయ్య, రవి, శ్రీనివాస్, రాములు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

### ఆర్థిక ఇబ్బందుల్లో ఖమ్మం పట్టణ చిత్రకారుల కుటుంబాలు

ఖమ్మం టౌన్, ఫిబ్రవరి 5 (మనం న్యూస్) : జనవరి 5 ఖమ్మం పట్టణంలోని పేరుగాంచిన చిత్రకారులు అనేకమంది ఉన్నారు గతంలో ఖమ్మం పట్టణాన్ని వాల్ పెయింటింగ్స్ వేసి ఖమ్మం పట్టణాన్ని అనేక చిత్రాలతో తీర్చి దిద్దిన ఘనత ఖమ్మం చిత్రకారులకు ఉంది తెలంగాణ వాల్ ప్రాజెక్టులో ఖమ్మం పట్టణ చిత్రకారులకు అవార్డు కూడా దక్కింది కానీ ఈ రోజుల్లో ఖమ్మం పట్టణంలో 100 మందికి పైగా పెయింటింగ్ ఆర్టిస్టుల చిత్రకారులు ఉన్నారు ఇప్పుడున్న పరిస్థితుల్లో ఏ ఆర్టిస్ట్ కి చేతినిండా పని లేక ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా ముల్గే నక్క మీద తాటిపండు పడ్డచందాగా చిత్రకారుల కుటుంబాలు పరిస్థితి అగమ్య గోచరంగా తయారయింది. చిత్రకారులు ఆవేదన చెందుతున్నారు ఇలాంటి పరిస్థితులలో ప్రభుత్వాలు గానీ స్వచ్ఛంద సంస్థలు గాని పారిశ్రామికవేత్తలు గాని తోటి వారికి సేవా దృక్పథంతో పని కల్పించి ఆదుకోవాలని చిత్రకారులు కుటుంబాలు ముక్తకంఠంతో కోరుతున్నారు గతంలో ఖమ్మం పట్టణంలో నగరపాలక సంస్థ గోడల మీద పెద్ద పెద్ద బొమ్మలు వేసి నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దారు ఈ తరుణంలో నూతన టెక్నాలజీ ప్లెక్సీల ప్రిం టింగ్ లతో చిత్రకారులకు పని లేకుండా పోయింది. ఈ తరుణంలో జిల్లా కలెక్టర్, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, ఖమ్మం కార్పొరేషన్ కమిషనర్, ఖమ్మం కార్పొరేషన్ మేయర్, ఖమ్మం పట్టణ రాజకీయ ప్రముఖులు ఖమ్మం పట్టణంలో ఉన్న ఆర్టిస్టులకు ప్రభుత్వ కార్యాలయంలో పెయింటింగ్ చిత్రాలు వర్క్ కల్పించి చిత్రకారుల కుటుంబాలను ఆదుకోవాలని ఆర్టిస్టుల చిత్రకారులు కోరుతున్నారు.

### ప్రభుత్వ కార్యాలయాలకు పక్కా భవనాలు నిర్మించాలి

**బీజేపీ జిల్లా కార్యదర్శి కరుణాకర్**

ఇల్లందకుంట, ఫిబ్రవరి 5 (మనం న్యూస్)ః ఇల్లందకుంట మండల కేంద్రంలో ఎంపిడిఓ, తహసీల్దార్, పోలీసు స్టేషన్లకు పక్కాభవనా లను నిర్మించాలని బిజెపి జిల్లా కార్యదర్శి, ఇల్లందకుంట సంస్థాగత ఇంచార్జ్ బింగి కరుణాకర్ డిమాండ్ చేశారు. ప్రస్తుతం ఆ కార్యాలయాలు కొనసాగుతోన్న భవనాలను ఖాళీ చేసి దేవాలయానికి వచ్చే భక్తుల కోసం కేటాయించాలని సూచించారు. బిజెపి మండల అధ్యక్షులు సింగిరెడ్డి తిరుపతి రెడ్డి అధ్యక్షతన ఆదివారం మండల కేంద్రంలో మండల పార్టీ కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన కరుణాకర్ మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలలో రైతులందరికి త్రి ఫెజ్ నాణ్యమైన 24 గంటల విద్యుత్ సరఫరా చేయాలని, లేనిపో రైతులందరితో కలిసి ఉద్యమిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ప్రతీ నాయకుడు, ప్రతీ కార్యకర్త కష్టపడాల్సిన అత్యవసర పరిస్థితి ఇదన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధానకార్యదర్శి ఆరెల్లి శ్రీనివాస్, జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు కంకణాల రవీందర్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు తడిగోప్పుల రమేష్, అబ్బీడి తిరుపతి రెడ్డి ,జిల్లా నాయకులు కందాల రాజేందర్ , మండల కార్యదర్శి మురహరి గోపాల్,మహిళా మోర్చా అధ్యక్షురాలు తాళ్ల లావణ్య పాపిరెడ్డి, మైనార్టీ మోర్చా మండల అధ్యక్షులు రియాజ్ , జంగం సమ్మయ్య, తోడేటి హరీష్,కొక్కుల దేవేందర్, జోడు సంపత్, కలాల సంజీవరెడ్డి , నాతడి రత్నాకర్, మండల మల్లయ్య, గుడికందుల రమేష్, తోడేటి శ్రీనివాస్, బూత్ అధ్యక్షప్రధానకార్యదర్శులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కన్వీనర్గా హలీం(సెల్లో)

తాండూర్ టౌన్ ఫిబ్రవరి 5( మనం న్యూస్) తాండూర్ పట్టణంలోని ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ పదవి కాలం నేటికీ ముగియడంతో ఈరోజు నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. గత ఎన్నో సంవత్సరాలుగా ముస్లిం వెల్ఫేర్ కు తనదైన శైలిలో సేవలందిస్తున్న, ముస్లిం వెల్ఫేర్ మన్నానాలు పొందిన, ఉపాధ్యక్షులుగా ఉన్నటువంటి హలీం( సెల్లో) పదవి కాలం నేటికీ ముగియడంతో ఆయన యొక్క సేవలను గుర్తించిన కమిటీ సభ్యులు కన్వీనర్ గా బాధ్యతలను అప్పగించారు. . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంత పెద్ద బాధ్యతను తనకు అప్పగించినందుకు శాయశక్తుల కృషి చేస్తానని, ముస్లిం వెల్ఫేర్ కమిటీ సభ్యులతో కలిసి మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ముస్లిం వెల్ఫేర్ మాజీ అధ్యక్షుడు బాబర్, సయ్యద్ ఉస్మాన్ ఘనీ, ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్లోకి చొరబడి దాడి చేసిన అందరిపై చర్య తీసుకోవాలి

### బీజేపీ నాయకుడు మురళి కృష్ణ గౌడ్ను పార్టీ నుండి సస్పెండ్ చేయాలి దళిత ప్రజాసంఘాల డిమాండ్




తాండూర్ 5 మనం న్యూస్ :- వికారాబాద్ జిల్లా యాలాల మండలంలో జరిగిన శివ మాల ధరణ స్వాములపై చర్య తీసుకోవాలంటూ దళిత ప్రజాసంఘాల ఆధ్వర్యంలో తాండూర్ పట్టణంలోని మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ యాలాల మండలం దేవనూరు దళిత యువకుడుపై జరిగిన ఘటనలో బీజేపీ నాయకుడితో పాటు మరో 5మంది శివ స్వాము లను అరెస్ట్ చేయడంతో జిల్లా పోలీస్ లతో పాటు తాండూర్ పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిదంగా ఈ ఘటన వెనకాల శివస్వాములను ప్రోత్సహించిన ఇతర బీజేపీ నాయకుల పై కూడ ఎస్సీ,ఎస్టీకేసు నమోదు చేసి వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్, బజరంగ్ దళ్, కృష్ణ ధర్మ రక్షణ పేరుతొ కుట్రపూరితంగా ఎస్సీ,ఎస్టీ, బీసీ ల మధ్య చిచ్చులు పెడుతూ ఓట్లు గుంజుకునే కార్యక్రమానికి తెరాలేపరాని హెచ్చరించారు.చరిత్ర లో మతోన్మాదులు, అగ్రకుల మతోన్మాదులు ,భూ స్వాములు, పెట్టుబడి దారులు,చేసిన కుట్రలు ఎదుర్కొని నిలబ డ్డామని గుర్తు చేశారు.

ఇప్పటికి ఎవరు ఎన్ని కుట్రలు చేసిన దళిత ప్రజా సంఘాలు ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నామని చెప్పారు. యాలాల పోలీస్ స్టేషన్ ఆవరణలో ముకుమ్మడిగా దాడి చేసిన శివ స్వాములలో సిసి పుటేజిల ఆధారంగా పోలీస్ స్టేషన్ ప్రాంగణంలోకి వచ్చిన ప్రతి ఒక్క రిపై చర్య తీసుకోని వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. భారత రాజ్యాంగంలోఅన్ని మతాలు సమానం,ప్రజా స్వమ్య దేశం లో చట్టాన్ని చేతులోకి తీసుకొని దళిత యువకుడి పై దాడి చేసి చంపడానికి ప్రయత్నం చేసిన శివ స్వముల ని అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.మాలల వేసి పవిత్రం గా ఉండాలిసిన శివ స్వాములు బూతు మాటలు తిట్టడం ఇది సరైన సంస్కారం కాదని అన్నారు.దళిత యువకుడిపై ముకుమ్మడి గా దాడి చేసి చంపడానికి ప్రయత్నం చేసిన శివ స్వాములను వెంటనే అరెస్ట్ చేయాలని లేనిపో తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కెవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు కొత్తూరు చంద్రయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు యు. బిగ్గప్ప ఎమ్మార్పీఎస్ జిల్లా మాజీ అధ్యక్షుడు మెట్లి ఆశన్న, అరుణ్ రాజ్ కెవెన్ పిఎస్ జిల్లా కో కన్వీనర్ కిష్టప్ప, దళిత నాయకులు శ్రీకాంత్, కే విజయ్ కూమర్,రవి,దళిత యువ నాయకులు మెట్లి కృష్ణ, బలరాం, వీరేశం,యం రాజేష్, శ్రీకాంత్, యం ప్రవీణ్ కుమార్, నవీన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## నల్గొండ
సూర్యాపేట-యాదాద్రి

### బాధితులకు బాసటగా నిలుస్తున్న వాకిటి శ్రీలత చంద్రశేఖర్ రెడ్డి

బీబీనగర్, ఫిబ్రవరి 5 (మనం న్యూస్) : కొండమడుగు గ్రామంలో నిరుపేదలకు, విద్యార్థులకు అదేవిధంగా ఆరోగ్య సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న బాధితులకు బీఆర్ఎస్ నాయకులు వాకిటి శ్రీలతచంద్రశేఖర్ రెడ్డి తన వంతు సహాయ సహకారాలు అందజేస్తూ బాసటగా నిలుస్తుండం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గ్రామ పంచాయతీ సిబ్బంది సయ్యద్ సాధత్ అలీ గుండె సంబంధిత వ్యాధి బారిన పడి సర్జరీ చేయించుకొని ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నాడు. ఈ నేపథ్యంలో ఆదివారం శ్రీలతచంద్రశేఖర్ బాధితుడిని తన నివాసంలో పరామర్శించి, తన వంతుగా నగదు, నిత్యావసర సరుకులను అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ శ్రీ వాకిటి గణేష్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చీర ఐలయ్య, మాజీ ఎంపీటీసీ కడెం చంద్రశేఖర్, కో ఆప్షన్ మెంబర్ పెంటబోయిన ఎట్టయ్య, నాయకులు భువనగిరి బాల్ నర్సింహ, ఆరుముల్ల బలరాజు, దూసరి మహేష్ గౌడ్, గాండ్ల బాలరాజు, ఎండీ మున్నా, అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

### పాల డైరీని ప్రారంభించిన ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు మల్లగారి శ్రీనివాస్

బీబీనగర్, ఫిబ్రవరి 5 (మనం న్యూస్) : మండల కేంద్రం లోని గోకుల్ నగర్ కాలనీలో నెల్లుట్ల మాధవిశ్రీశైలం ఆ. ద్వర్యంలో నూత నంగా ఏర్పా టు చేసిన పాల డైరీని ఆదివారం ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్య క్షులు మల్లగారి శ్రీనివాస్ ప్రారంభించారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొ న్న ప్రజాప్రతినిధులు, నాయకులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్ర మంలో మండల కోఆప్షన్ సభ్యుడు అక్బర్, ఉపసర్పంచ్ దస్తగిరి, వార్డు సభ్యులు పంజాల సురేష్ గౌడ్, నెల్లుట్ల ప్రశాంతిశ్రీశైలం, బెండ ప్రవీణ్, నాయకులు నెల్లుట్ల బాలరాజు, మేగోటి ప్రశాంత్, పొద్దుటూరి నవీన్, రాళ్లబండి నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.

### ఆర్థిక సహాయం అందజేత

నల్లగొండ, ఫిబ్రవరి 5 (మనం న్యూస్) : తిప్పర్తి మండలం నూ కల వారి గూడెంకు చెందిన నూకల పర మేశ ఇటివల మృతి చెందగా వారి కుటుం బానికి తిప్పర్తి జడ్పి టిసి జడ్పీ ఫ్లోర్ లీడర్ పాశం రాంరెడ్డి మృ తుని కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియపరుస్తూ పది వేల రూపాయలు ఆర్థిక సహా యాన్ని అందజేశారు ఈ కార్యక్రమంలో తిప్పర్తి సర్పంచ్ రొట్టెల రమేష్ , మాజీ సర్పంచ్ జాకటి మోష ,గుండెబోయిన రామచంద్రు గుండెబోయిన నాగరాజు ,టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు గుండెబోయిన సైదులు, మైనార్టీ అధ్యక్షులు ఎండి బాబర్ ,టిఆర్ఎస్ నాయకులు నలప రాజు శ్రీనివాస్, నూకల సత్యనారాయణ, చెరుకుపల్లి సురేందర్ పాల్గొన్నారు.

### రహీంఖాన్‌గూడెంలో క్రికెట్ పోటీలను ప్రారంభించిన పాట్లోళ్ల శ్యామ్ గౌడ్

బీబీనగర్, ఫిబ్రవరి 5 (మనం న్యూస్) : మండలంలోని రహీంఖాన్ గూడెం గ్రామంలో శ్రీ ఆలివేలు మంగ సమేత వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా నిర్వహిస్తున్న ప్రీమియర్ లీగ్ సీజన్-6 క్రికెట్ పోటీలను బీజేపీ జిల్లా నాయకుడు పాట్లోళ్ల శ్యామ్ గౌడ్ చేతుల మీదుగా ప్రారంభించారు. టోర్నమెంట్ కు తన వంతు సహాయంగా క్రీడాకారులకు జెర్సీ (టీ షర్ట్)లను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యువతకు ఎల్లవేళలా తన వంతు తోడ్పాటునందజేస్తానని తెలిపారు. అదే విధంగా టోర్నమెంటు ప్రైజ్ మని దాత జడ్పీటీసీ గోళి ప్రణీతాపింగల్ రెడ్డి, క్రీడా సామాగ్రి దాత సందిగారి శివరాం ప్రసాద్, గ్రౌండ్ మైంటనెన్స్ దాత రావుల నవీన్ కుమార్, టెంట్ సామగ్రి దాత మంచాల ప్రభాకర్, అన్నదాన దాత ఆలయ చైర్మన్ దండబోయిన స్వామి యాదవ్, సౌండ్ సిస్టమ్ దాత కేవీ డెవలపర్స్ వారికి టోర్నమెంట్ నిర్వాహకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు మంచాల రవికుమార్, ఉపసర్పంచ్ రాపాక జంగయ్య, నాయకులు సత్తిరెడ్డి, సత్యనారాయణ, శేఖర్, శరత్ రాఘవేందర్, నగేష్, ప్రభాకర్, కుమార్, కాటమయ్య, తదితరులు పాల్గొన్నారు

### యువత క్రీడలపై దృష్టి సారించాలి - బీజేపీ జిల్లా అధ్యక్షుడు శ్యాంసుందర్ రావు



బీబీనగర్, ఫిబ్రవరి 5 (మనం న్యూస్): యవత చెడు వ్యస నాలకు దూ రంగా ఉంటూ క్రీడలపై దృ ష్టి సారించాలని బీజే పీ జిల్లా అధ్యక్షుడు శ్యాంసుందర్ రావు అన్నారు. జంపల్లి గ్రామ పరిధిలోని మి షన్ తండలో మిత్ర సేవాదళ్ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంటు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్యామ్ సుందర్ రావు హాజరై, పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర యువ మోర్చ కోశాధికారి అంబటి తరుణ్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అశోక్, మండల అధ్యక్షుడు సురకంటి జంగారెడ్డి , యువమోర్చ జిల్లా ఉపాధ్యక్షులు పొట్ట నవీన్, భట్టుగూడెం మాజీ ఎంపీటీసీ దాసమోని వెంకటేష్, నాయకులు దేవరుప్పుల శ్రీధర్, చెవ్వగోని గణేష్,వెంపటి సుదర్శన్, సత్యనారాయణ, యువ మోర్చా మండల అధ్యక్షుడు పాదం వినయ్, పెంచికల సాయి కుమార్ అకుల సాయి కుమార్, తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వచ్చేఎన్నికల్లో ఉత్తమ్ అడ్రస్ గల్లంతు

**- ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అవినీతి గురించి మాట్లాడటం సిగ్గుచేటు**

**- కోదాడ-హుజూర్‌నగర్‌లో ఉత్తమ్‌పద్మావతి నగర్ పేరుతో అక్రమ వెంచర్లు**

**- 50వేల మెజార్టీ కాదు... 50వేల ఓట్లు తెచ్చుకో....**

**-హుజూర్‌నగర్ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తా : ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి**

హుజూర్‌నగర్, ఫిబ్రవరి 5, మనం న్యూస్ః హుజూర్‌నగర్ నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తానని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. పట్టణంలో రూ. 68లక్షలతో నూతనంగా నిర్మిస్తున్న గ్రంథాలయ భవన నిర్మాణపనులకు నల్గొండ ఎమ్మెల్యే కంచెర్ల భూపాల్‌రెడ్డితో కలిసి ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి మాట్లాడుతూ.... హుజూర్‌నగర్ పట్టణాన్ని దుమ్ములేని నగర్‌గా తీర్చిదిద్దుతానని ఇప్పటికే దాదాపు ప్రధాన రహదారి విస్తరణ పనులు పూర్తి చేసామని, కోర్టులో కేసుల వలన ఒక ప్రక్కన ప్రధాన రహదారి విస్తరణ పనులు అగిపోయాయని వాటిని కూడా త్వరితగతిన పూర్తి చేస్తామన్నారు. ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి ఎప్పుడు రాజకీయాలు, పదవులు, అధికారం కావాలన్న ఆశే తప్ప హుజూర్‌నగర్ కు ఆయన చేసింది ఏమి లేదన్నారు. ఈ సారి ఎన్నికల్లో 50వేలు మేజార్టీ తెచ్చుకుంటానని ప్రగల్భాలు పలుకుతున్నారని 50వేల మెజార్టీ కాదు కదా 50వేల ఓట్లు తెచ్చుకోమని ఎంపీ ఉత్తమ్‌కు సవాల్ విసిరారు. హుజూర్‌నగర్ నియోజకవర్గ ప్రజలు, కాంగ్రెస్ కార్యకర్తలు ఉత్తమ్‌మాటలు వినే పరిస్థితిలో లేరని అన్ని గమనిస్తున్నారని హుజూర్‌నగర్, కోదాడ నియోజకవర్గాల్లో ఉత్తమ్‌పద్మావతి నగర్ పేరుతో వెంచర్లు పెట్టి ఆయా మున్సిపాలిటీలకు లే ఆవుట్ స్థలాలు ఇవ్వకుండా ప్రభుత్వానికి ఆదాయం రాకుండా చేసిన ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అవినీతి గురించి మాట్లాడం ఆశ్చర్యంగా ఉందన్నారు.

ఈ సారి ఎన్నికల్లో ఉత్తమ్ అడ్రస్ గల్లంతు అని, ఆసలు పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఉత్తమ్‌కు టిక్కెట్ ఇస్తాడోలేదో అని ఆ పార్టీ నాయకులే చర్చించుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గెల్లి అర్చనరవి, వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వర్‌రావు, కౌన్సిలర్లు ములకలపల్లి రాంగోపి, ఓరుగంటి నాగేశ్వర్‌రావు, దొంగరి మంగమ్మ, గుండా ఫణికుమారి, మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్, మాజీ మార్కెట్‌కమిటీ చైర్మన్ కడియం వెంకట్‌రెడ్డి, ముఖ్యనాయకులు పాల్గొన్నారు. ఎమ్మెల్యేక్యాంపు కార్యాలయం పరిశీలన.... నల్గొండ ఎమ్మెల్యే కంచెర్ల భూపాల్‌రెడ్డితో కలిసి స్థానిక ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి ఇటీవల ఫణిగిరి కాలనీ వద్ద నూతనంగా ప్రారంభించిన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని సందర్శించారు. ఫణిగిరి సీతారామచంద్రస్వామి కల్యాణ ఏర్పాట్లు, సాంస్కృతి కార్యక్రమాల ఏర్పాట్లను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. కల్యాణమహోత్సవానికి భక్తులు అధిక సంఖ్యలో హజర్ కావాలని పిలుపునిచ్చారు. అనంతరం స్థానిక ఏరియా ఆసుపత్రిలో రేపూరు గ్రామం వద్ద మిరపకాయ కూలీ పనులకు వెళ్ళుతున్న ఆటో బోల్తా కొట్టి ప్రమాధానికి గురైన బాధితులను పరామర్శించారు. వారి వెంట స్థానిక ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

చిట్యాల, ఫిబ్రవరి 5 (మనం న్యూస్): చిట్యాల మండలం ఎలికట్ట గ్రామంలో ఐతరాజు శంకరయ్య గత కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో చనిపోయినారు. ఈరోజు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు శేపూరి రవీందర్ వారి కుటుంబానికి ఆర్థిక సహాయంగా 5000 రూపాయలను భారతీయ జనతా పార్టీ జిల్లా నాయకులు పల్లపు బుద్ధుడు ద్వారా శంకరయ్య కుటుంబానికి అందజేశారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలుపుతూ శేపూరి రవీందర్ ఎల్లప్పుడు మీకు అందుబాటులో ఉంటూ ఆపదలో ఆదుకోవడానికి సిద్ధంగా ఉంటామని హామీ ఇచ్చారు. నకిరేకల్ నియోజకవర్గంలో బడుగు బలహీన వర్గాలను బలోపేతం చేయడానికి నేను ప్రతినిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి కష్టాల్లో ఆపదలో తోడుంటానన్నారు. ఆయా గ్రామాల్లో ఎట్టి సమస్యలున్న యువకులు ఆ సమస్యలు పరిశీలించి వెంటనే తమకు తెలియపరచాలని అట్టి సమస్యల పైన భారతీయ జనతా పార్టీ ఉద్యమించి ప్రతి సమస్య పరిష్కారానికి తోడ్పాటును అందిస్తానన్నారు. కార్యక్రమంలో బిజెపి మండల ఉపాధ్యక్షులు పులుగు శ్రీనివాస్, బూత్ కమిటీ అధ్యక్షులు గుడిపాటి సందీప్, చర్లపల్లి లింగస్వామి, కొండ వెంకన్న, ఉయ్యాల వెంకన్న, ఉయ్యాల శివ, శవగొని దేవానంద్, కొండ వెంకన్న గొలనుకొండ మదన్ మోహన్,ఎస్ కే సోహెల్ ఉయ్యాల ప్రసాద్ అయితే రాజు లింగస్వామి ఆవుల మహేష్ నరేష్ వనమాల నరేష్ గొలనుకొండ నరేష్ కొండకింది వెంకటరెడ్డి , ఐతరాజు నరసింహ, ఉయ్యాల శివాలు, ఐతరాజు రాజు కొండ శ్రీనివాస్ విగ్నేష్ తదితరులు పాల్గొన్నారు.

### ఫణిగిరిగట్టు జాతరకు తరలివచ్చిన భక్తకోటి

హుజూర్‌నగర్, ఫిబ్రవరి 5,మనం న్యూస్ః పట్టణంలోని శ్రీ వేణుగోపాల సీతారా మచం ద్రస్వా మి వా రి కల్యాణ మహో త్సవం సంద ర్భంగా ఆదివారం ఫణిగిరి గట్టు వద్దకు భక్తులు అధికసంఖ్యలో తరలివచ్చారు. గట్టు వద్ద దేవాలయంలో ప్రాతఃకాలంలో నిత్యహోమం, ప్రాభోధిక పూజలు జరిగాయి. శ్రీరామ, లక్ష్మీ, రామానుజ, అష్టోత్తరాలు చేసి తిరుప్పావై సేవాకాలం పటించారు. స్వయం వ్యక్త శ్రీ సీతారామచంద్రస్వామి వారిని పట్టువస్త్రాలతో పూలమాలలతో అలంకరించి, పల్లకి సేవలో మేళతాళాలతో దేవాలయం ప్రాంగణంలో గుట్టచుట్టూ ప్రదక్షిణం గావించారు. బలిహరణ చేసిన అనంతరం భక్తుల గోత్రనామాలతో అర్చకులు పూజలను చేశారు. ఈ సందర్భంగా ఆలయ శిఖరానికి రంగులతో, విద్యుత్ దీపాలతో అలంకరించారు. భక్తులకు ఎలాంటి ఆసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఈవో గుజ్జుల కొండారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీసభ్యులు, అర్చకులు, స్థానాచార్యులు, భక్తులు పాల్గొన్నారు.

### యువత చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి

బీబీనగర్, ఫిబ్రవరి 5 (మనం న్యూస్): యువత చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని, అదేవిధంగా క్రీడలతో యువత మధ్య సత్సంబంధాలు ఏర్పడుతాయని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి అన్నారు. ఎంపీపీ యర్కల సుధాకర్ గౌడ్ ఆధ్వర్యంలో రాయరావుపేట గ్రామంలో నిర్వహిస్తున్న మండల స్థాయి క్రికెట్ పోటీలకు ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బొర్ర సంతోషారమేష్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు స్వాగతం పలికి ఘనంగా సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే పోటీలను ప్రారంభించి, యవతతో మమేకమై ఉత్సాహంగా బ్యాటింగ్, బౌలింగ్ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. టోర్నమెంట్లో అందజేస్తున్న మొదటి బహుమతికి రూ. 15వేలు, ద్వితీయ బహుమతికి రూ. 10 వేలు తన వంతుగా అదనంగా అందజేస్తానని యువతలో నూతనోత్సాహాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి, వైస్ ఎంపీపీ వాకిటి గణేష్ రెడ్డి,ఎంపీటీసీ యర్కల విజయలక్ష్మి పాండురంగం గౌడ్ గారు, సింగిల్ విండో డైరెక్టర్ సంకూరి నాగరాజు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు సురకంటి సుధాకర్ రెడ్డి, చీర ఐలయ్య, సర్పంచులు కొమ్మిడి ప్రేమలత సుభాష్ రెడ్డి, తలబోయిన గణేష్ యాదవ్, అరిగె సుదర్శన్, మొరిగాడి బాలమల్లేష్, దేవరకొండ వేణుగోపాల్, జయమ్మ వెంకటేష్, బీఆర్ఎస్ నాయకులు యర్కల బాలకృష్ణ గౌడ్, పంజాల సతీష్ గౌడ్, పాలకూర జంగయ్య, గోడ్లోళ్ల బాలరాజ్ గౌడ్, వివిధ గ్రామాల క్రీడా కారులు, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

### బాల్య మిత్రుడికి ఆర్థిక సాయం అందించిన అంజి యాదవ్

అనంతగిరి, ఫిబ్రవరి 5 (మనం న్యూస్) : బాల్య మిత్రుడికి ఆర్థిక సహాయాన్ని అందించినట్లు రాష్ట్ర బీసీ సంఘం అధ్యక్షులు మల్లె పోయిన అంజి యాదవ్ తెలిపారు. మండల పరిధిలోని ఖానాపురం గ్రామానికి చెందిన రెడ్డబోయిన రంగయ్య ఇటీవల రోడ్డు ప్రమాదం జరగడంతో కాలుకు తీవ్ర గాయాలు అయ్యాయి... ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఇంటి వద్దనే విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ క్రమంలోనే కుటుంబాన్ని నడిపించే యజమాని మంచానికే పరిమితం కావడంతో ఆ కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులు పడుతుంది. చిన్ననాటి స్నేహితుడు కావడంతో విషయం తెలుసుకున్న తెలంగాణ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మల్లె బోయిన అంజి యాదవ్ ఆదివారం ఖానాపురం గ్రామంలో ఇంటి వద్ద రంగయ్యను పరామర్శించి ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు... అనంతరం 5,000 రూపాయల ఆర్థిక సాయం అందించి ఆయన కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని చెప్పి మీ కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు... అనంతరం అదే గ్రామానికి చెందిన గ్రామ మాజీ సర్పంచ్ గాదే వెంకన్న గత వారం రోజుల క్రితం రోడ్డు ప్రమాదానికి గురై కాలుకు తీవ్ర గాయాలు కావడంతో వెంకన్నను పరామర్శించారు. ఆయన వెంట బీసీ సంఘం నాయకులు కొలిచలం శ్రీను, కత్తి మాల వెంకన్న శ్రీకాంత్ మిత్రులు ధరావత్ సైదులు రాంబాబు పాల్గొన్నారు.

### దేవాలయాల పూర్వ వైభవానికి తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుంది

#### ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్

అనంతగిరి, ఫిబ్రవరి 5 (మనం న్యూస్) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దేవాలయాల పూర్వ వైభవానికి కృషి చేస్తుందని కోదాడ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. మండల కేంద్రంలోని హనుమంత గిరి కొండపై గల హరి హర పుత్ర అయ్యప్ప స్వామి ఆలయ ప్రథమ వార్షికోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కోదాడ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ వార్షికోత్సవ సందర్భంగా విశేష పూజలు నిర్వహించారు మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం మూల మంత్ర హోమాలు సహస్ర ఘటాభిషేకం పడిపూజ వైభవం గా నిర్వహించారు. అనంతరం నూతన అన్నదాన మండపాన్ని మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు ప్రారంభించినారు.కార్యక్రమంలో ఎంపీపీ చుంచూరు వెంకటేశ్వరావు సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు జొన్నలగడ్డ శ్రీనివాసరావు ఆలయ ట్రస్ట్ చైర్మన్ కొండపల్లి వాసు వివిధ గ్రామ సర్పంచ్లు వేనేపల్లి వెంకటేశ్వరావు ముత్తినేని కోటేశ్వరావు లింగా రాఘవ రెడ్డి సింగిల్ విండో చైర్మన్ దేగబాబు లక్ష్మాల వెంకటప్పయ్య అర్వపల్లి సత్యనారాయణ జగిని ప్రసాద్ పందిరి వీరయ్య కత్రం బాపూజీ రెడ్డి దేగ కొండయ్య యరసాని కుమార్ ఈదుల కృష్ణయ్య వెంకటేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

### నియోజకవర్గంలో మరో 5 హెల్త్ సబ్ సెంటర్ల నిర్మాణానికి నిధులు మంజూరు



చిట్యాల, ఫిబ్రవరి 5 (మనం న్యూస్): నకిరేకల్ నియోజకవర్గ పరిధిలో మరో 5 నూతన హెల్త్ సబ్ సెంటర్ల నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయని నకిరేకల్ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య ఒక ప్రకటనలో తెలిపారు. నకిరేకల్ నియోజకవర్గ పరిధిలో ఇటీవలే ఏడు హెల్త్ సెంటర్లకు నిధులు మంజూరు అవ్వగా, మరికొన్నింటికి ప్రతిపాదనలు పంపగా తాజాగా ఐదు సబ్ సెంటర్లకు నిధులు మంజూరయ్యాయని వాటిలో నార్కట్ పల్లి మండలంలోని నార్కట్ పల్లి, తొండ్లాయి మరియు చిట్యాల మండలంలోని చిట్యాల, వెంకటాపురం, వట్టిమర్తి గ్రామాల్లో ఐదు సబ్ సెంటర్లకుగాను 20 లక్షల చొప్పున 1 కోటి రూపాయలు మంజూరయ్యాయని ఆయన పేర్కొన్నారు. టెండర్ల ప్రక్రియ పూర్తవగానే పనులు ప్రారంభమవుతాయని తెలిపారు. నిధుల మంజూరుకు సహకరించిన ముఖ్యమంత్రి కేసీఆర్ గారికి, నిధులు మంజూరు చేసిన వైద్య ఆరోగ్య ఆర్థిక శాఖ మంత్రి హరీష్ రావు కి ఈ సందర్భంగా ఆయన ధన్యవాదాలు తెలిపారు.

### వైభవంగా వేణుగోపాలస్వామి కల్యాణం

గరిడేపల్లి/మఠంపలి, ఫిబ్రవరి 5,మనం న్యూస్ః గరిడేపల్లి మండల పరిధిలోని పాసుగోడు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ వేణుగోపాల స్వామి దేవాయలంలో ఆదివారం జరిగిన రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాలస్వామి కల్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. వేధపండితుల ఆధ్వర్యంలో ఉత్సవమూర్తులకు ప్రత్యేక పూజలు చేసిన అనంతరం సాంప్రదాయబద్దంగా భక్తిశ్రద్దలతో ఘనంగా కల్యాణోత్సవం నిర్వహించారు. ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి దంపతులు కల్యాణమహోత్సవంలో పాల్గొని ఉత్సవమూర్తులను దర్శించుకున్నారు. అనంతరం ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జోగు సరోజిని, మాజీ మార్కెట్‌కమిటీ చైర్మన్ కడియం వెంకట్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ పెండెం శ్రీనివాస్, గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

### బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే

మఠంపల్లిలో.... మండల కేంద్రంలో ఇటీవల గ్రే గోల్డ్ సిమెంట్ పరిశ్రమలో ప్రమాధవశాత్తు మరణించిన మునగపాటి సైదులు, పట్టేటి సాయిల నివాసానికి వెళ్ళి వారి కుటుంబాలను ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి పరామర్శించి వారి అండగా ఉంటామని తెలిపారు. అదే గ్రామంలో ప్రమాధంలో గాయపడిన గుండెబోయిన సైదులుని పరామర్శించి చికిత్సకు ఆర్థికసాయం చేస్తానని హమీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మఠంపల్లి బీఆర్ఎస్ నాయకులు మన్నెం శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీటీసీ బానోతు సైదమ్మ, మండల బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### భారతీయ జనతా పార్టీ త్రిపురారం మండల కార్యవర్గ సమావేశం

త్రిపురారం, ఫిబ్రవరి 5 (మనం న్యూస్) : ఈరోజు త్రిపురారం మండల కార్యాలయంలో భారతీయ జనతా పార్టీ మండల కార్యవర్గ సమావేశం మండల ప్రధాన కార్యదర్శి మేదరి సైదులుగారి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నాగార్జునసాగర్ నియోజకవర్గ కన్వీనర్ చలమల వెంకటరెడ్డి గారు,నియోజకవర్గ నాయకురాలు కంకణాల నివేదిత రెడ్డి పాల్గొన్నారు...వారు మాట్లాడుతూ మండలంలోని ప్రతీ పోలింగ్ బూత్ కమిటీనీ పటిష్ఠంగా నియమించి బూత్ స్థాయిలో భారతీయ జనతా పార్టీ చేపట్టే కార్యక్రమాలను, వివిధ సంక్షేమ పథకాలను వారికి చేరే విధంగా ప్రతి ఒక్క కార్యకర్త పనిచేయాలని అదేవిధంగా ఈ నెల 10 నుండి 25వ తారీకు వరకు రాష్ట్ర వ్యాప్తంగా బిజెపి కార్నర్స్ మీటింగ్ ఉన్నాయి.కావున ఆ యొక్క సమావేశాలను అన్ని శక్తి కేంద్రాల పరిధిలో విజయవంతంగా నిర్వహించాలని పార్టీ శ్రేణులకు నిర్దేశం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి నల్గొండ పార్లమెంటు ఐటి మరియు సోషల్ మీడియా కన్వీనర్ కటకం మల్లికార్జున్, జిల్లా కార్యవర్గ సభ్యులు సామర్థపు నరసింహ,మహిళా మోర్చా జిల్లా కార్యదర్శి సింగం జ్యోతి, మండల ప్రధాన కార్యదర్శి, చెదురుపల్లి శ్రీనివాస్, మండల సీనియర్ నాయకులు కీలారు సైదులు, మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు సోల్లేటి నవ్య, బీజేవైఎం మండల అధ్యక్షులు పోసుగోటి హరీష్, ఓబీసీ మోర్చ మండల అధ్యక్షులు మెరుగు మహేష్, మండల ఉపాధ్యక్షులు గండికోట గోపి, మండల నాయకులు గోవింద్, హరిచంద్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సంత్ రవిదాస్ మహారాజ్ జయంతి

కరీంనగర్, ఫిబ్రవరి 5 (మనం న్యూస్)ః భారతీయ జనతా పార్టీ దళిత మోర్చా జిల్లా అధ్యక్షులు సోమిడి వేణు ప్రసాద్ ఆధ్వర్యంలో స్థానిక పార్లమెంట్ నియోజకవర్గ కార్యాలయంలో సంత్ రవిదాస్ మహారాజ్ జయంతి కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ 14వ శతాబ్దంలో జన్మించిన యుగపురుషుడు సంత్ రవిదాస్ అన్నారు. భారతదేశాన్ని విచ్ఛిన్నం చేయడానికి విదేశీ శక్తులు కుట్ర పన్నుతూ, కులాల మధ్య చిచ్చురేపి, మతమార్పిడులకు గురి చేస్తున్న సమయంలో సంతు రవిదాస్ ధర్మం వైపు నిలబడి, జాతిని ఐక్యం చేయడంలో కీలక పాత్ర వహించారని కొనియాడారు. భక్తి ఉద్యమం ద్వారా, కవిత్వం ద్వారా నిమ్నవర్గాలను చైతన్య పరిచి, మతమార్పిడులకు గురైన వారిని తిరిగి స్వధర్మంలోకి తీసుకురావడానికి కృషి చేశారన్నారు.

దేశమంతా పర్యటిస్తూ జాతీయ భావాన్ని స్వాభిమానాన్ని జాగృతం చేశారని తెలిపారు. చెప్పులు కుట్టుకుంటూ జీవనం సాగిస్తూనే ధర్మం వైపు నిలబడి నేడు భారత జాతికి ఆదర్శంగా నిలిచిన వ్యక్తి సంత్ రవిదాస్ మహారాజు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి జాడి బాల్ రెడ్డి, బిజెపి పార్లమెంట్ నియోజకవర్గ కన్వీనర్ ప్రవీణ్ రావు, దిశా కమిటీ మెంబర్ జానపట్ల స్వామి, అధికార ప్రతినిధి సత్యనారాయణ, ఎస్సీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శులు తూర్పాటి రాజు, పుల్లమల్ల ప్రసాద్, అధికార ప్రతినిధి ఎర్రోళ్ల ప్రశాంత్, ట్రెజరర్ వేణుగోపాల్, ఉపాధ్య క్షులు ఎలుక రాజేష్, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు కాల్వ పూర్ణచం దర్ రెడ్డి, ఓబిసి మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు నాగుల వెంకటేష్ గౌడ్ , పశ్చిమ జోన్ బిజెపి కార్యవర్గ సభ్యులు దుర్గం ఆంజనేయులు, పశ్చిమ జోన్ కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి గోల బాలకృష్ణ, పశ్చిమ జోన్ ఓ బిసి కార్యదర్శి చంద్రగిరి వేణు, జాడి కనకయ్య, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శాలివాహన(కుమ్మర) సంఘం మండల కమిటీ ఎన్నిక

చిగురుమామిడి,ఫిబ్రవరి 05,(మనం న్యూస్) : చిగురుమామిడి శాలివాహన కుమ్మర సంఘం గ్రామ శాఖ ఎన్నిక ఆదివారం జరిగింది. అధ్యక్షులుగా నారాయణపురం రమేష్, ఉపాధ్యక్షులుగా నారాయణపురం తిరుపతి, ప్రధాన కార్యదర్శిగా నారాయణపురం వెంకటయ్య, కోశాధికారిగా నారాయణపురం రవీందర్, కార్యవర్గ సభ్యులుగా నారాయణపురం బాలయ్య, ఐలయ్య, మొండయ్య, వెంకటి, నారాయణపురం తులసి రాములు, సారయ్య, సంతోష్‌లు ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నాంపల్లి కొమురయ్య, ఉపాధ్యక్షులు దరిపెల్లి స్వామి, ప్రధాన కార్యదర్శి నారాయణపురం శ్రీకాంత్, కోశాధికారి నారాయణపురం సంపత్, గౌరవ అధ్యక్షులు దర్పల్లి శ్రీనివాస్, దర్పల్లి బాలయ్య, లీగల్ కన్వీనర్ అజయ్, రాజు, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## నిరుపేద కుటుంబానికి ఎమ్మెల్యే చేయూత

చిగురుమామిడి,ఫిబ్రవరి 05,(మనం న్యూస్) : మండలంలోని ముదిమాణిక్యం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ విద్యార్థి విభాగం గ్రామ శాఖాధ్యుక్షోనేటి రాజు తీవ్ర అనారోగ్య గురై నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా పేద కుటుంబం కావడంతో చికిత్స చేయించుకునే స్తోమత లేకపోవడంతో పరిస్థితిని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు.ఈ మేరకు రూ. 5 లక్షల ఎల్ఓసిని ఆదివారం బాధిత కుటుంబానికి అందజేశారు.ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ గీకురు రవీందర్, మాజీ మండల పార్టీ అధ్యక్షులు రామోజు కృష్ణమాచారి, గ్రామ ఉప సర్పంచ్ ముంజ శీరిష ప్రకాష్‌గౌడ్ఖ, పట్టణ శాఖాధ్యక్షులు బుర్ర శ్రీనివాస్‌గౌడ్, మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు ఎండీ సర్వర్‌పాషా తదితరులు ఉన్నారు.

## మృతురాలి కుటుంబానికి పరామర్శ

చిగురుమామిడి,ఫిబ్రవరి 05,(మనం న్యూస్) : మండల కేంద్ర సర్పంచ్ బెజ్జంకి లక్ష్మణ్ మాతృమూర్తి బెజ్జంకి రాజవ్వ అనారోగ్యంతో మృతి చెందింది. ఈ మేరకు ఆదివారం మృతదేహానికి జెడ్పీటీసీ గీకురు రవీందర్ నివాళులర్పించారు. మృతురాలి కుమారుడిని పరామర్శించి ప్రగాడ సానుభూతి, సంతాపాన్ని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి జిల్లా సభ్యులు సాంబారి కొమురయ్య, బీఆర్ఎస్ పట్టణ శాఖ అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్, అనుబంధ శాఖ అధ్యక్షులు బెజ్జంకి అంజయ్య, ఎండీ సర్వర్‌పాషా, మాజీ సర్పంచ్ కొంకటి రవి, వార్డు సభ్యులు మ్యాకల సంపత్,కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ప్రజాప్రతినిధులు.. అధికారులు

చిగురుమామిడి,ఫిబ్రవరి 05,(మనం న్యూస్) : మండలంలోని బొమ్మనపల్లి గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ సురేందర్‌రెడ్డి సహోదరుడి కుమారుడు బడుకోలు రఘునాథరెడ్డి-రచనారెడ్డిల రిసెప్షన్ ఆదివారం జరుగగా నియోజకవర్గంలోని ప్రజాప్రతినిధులు, అధికారులు, జర్నలిస్టులు హాజరై నూతన వదువరూలను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐ దాస సుధాకర్, జెడ్పీటీసీ గీకురు రవీందర్, సింగిల్ విండో చైర్మన్‌లు జంగ వెంకటరమణారెడ్డి, బొలిశెట్టి శివయ్య, మ్యూపల్ కౌన్సిలర్ కేసిరెడ్డి లావణ్య నరసింహారెడ్డి, టీఆర్ఎస్ నాయకులు కర్ర శ్రీహరి, కొత్త శ్రీనివాస్‌రెడ్డి, సీపీఐ నాయకులు ముస్కు అంజిరెడ్డి, బూడిద సదాశివ, జర్నలిస్టులు నన్నే అజయ్, పిట్టల తిరుపతి, పునానం రాజు, ప్రకాష్, కొంకటి బాలయ్య, లక్ష్మీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సీనియర్ జర్నలిస్ట్ గాధ రఘునాథరెడ్డి, రవీందర్ తదితరులు ఉన్నారు.

## పెగడపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన పంచముఖ ఆంజనేయ స్వామి దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే విజయ రమణారావు

కాల్వశ్రీరాంపూర్,ఫిబ్రవరి 05 మనం న్యూస్ ః ఆదివారం రోజున పెద్దపల్లి నియోజకవర్గంలో కాల్వశ్రీరాంపూర్ మండలంలోని పెగడపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన ఆంజనేయ స్వామి ఆలయంలో శ్రీశ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి నూతన విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొన్న పెద్దపల్లి మాజీ శాసనసభ్యులు టీపీసీసీ ఉపాధ్యక్షులు చింతకుంట విజయరమణరావు,ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగాని సారయ్యగౌడ్,పెగడపల్లి సర్పంచ్ ఆరెల్లి రమేష్‌గౌడ్,శ్రీనివాస్‌రెడ్డి,ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## డప్పు కళాకారులను కాపాడుకుందాం

### సర్పంచ్ దుగ్యాల శ్వేతా సంతోషరావు

ఎలిగేడు,ఫిబ్రవరి 05 మనం న్యూస్ ః కళాలను,డప్పు కళాకారులను కాపాడుకుందాం అని ఎలిగేడు పరిధిలోని శివపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ దుగ్యాల శ్వేత సంతోష్‌రావు అన్నారు. గ్రామంలోని డప్పు కళాకారులకు ఆదివారం ఆమె డప్పులు అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కళాకారులు డప్పు ఆటపాటలతో సమాజాన్ని చైతన్య పరుస్తున్నారన్నారు. తెలంగాణ ఉద్యమంలో డబ్బు క ళాకారులు కీలక పాత్ర పోషించారని ఆమె చెప్పారు. 16 మంది డప్పు కళాకారులకు డప్పులు అందించినట్లు ఆమె తెలిపారు. డప్పు చాటింపు ద్వారా సమాచారాన్ని ప్రజలకు చేరవేయడంలో డప్పు కళాకారుల పాత్ర కీలకమన్నారు.

# బీజేపీ మండల కార్యవర్గ సమావేశం

ఎల్లారెడ్డిపేట, ఫిబ్రవరి 5 (మనం న్యూస్)ః ఎల్లారెడ్డిపేట మండలం నారాయణపూర్ గ్రామ రెడ్డి సంఘ భవనంలో ఆదివారం భారతీయ జనతా పార్టీ మండల కార్యవర్గ సమావేశం మండల అధ్యక్షులు పొన్నాల తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు శీలం రాజు, అసెంబ్లీ కన్వీనర్ కరేండ్ల మల్లారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డబోయిన గోపి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్క కార్యకర్త రాబోయే ఎన్నికల్లో బిజెపి అధికారం సాధించడమే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రజలతో మమేకమవుతూ, రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం అనుసరిస్తోన్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రచారం చేయాలని సూచించారు. గ్రామాల వారీగా ప్రజల సమస్యల పరిష్కారం కోసం ప్రజలతో కలిసి పోరాటం సాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన మోర్చా అధ్యక్షులు కోనేటి సాయిలు, దళిత మోర్చా ప్రధాన

కార్యదర్శి మస్తుర్తి శ్రీను, బిజెపి నాయకులు మినహాజ్ ఖాన్, నేఱెరి శ్రీనివాస్ రెడ్డి, పిట్లా శ్రీశైలం, రామచంద్ర రెడ్డి, భాస్కర్, దాసరి గణేష్, రేపాక రామచంద్రరెడ్డి, కృష్ణహరి, వంగల రాజు, బొమ్మాడి స్వామి, జితేందర్ రెడ్డి, శరత్ రెడ్డి, సల్ల సత్యంరెడ్డి, కమ్మరి ఆంజనేయులు, భాస్కర్, రాజు, సనత్, కిరణ్ నాయక్, సత్యరెడ్డి, సాగ లక్ష్మణ్, రాకేష్, కేశవరెడ్డి, లక్ష్మణ్, సురేష్, కిట్టు, పరశురాంరెడ్డి, భాను, నరసింహులు, మల్లన్న, ప్రశాంత్, రాజు, బాలాగౌడ్, మురళి, దిలీప్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కేశనపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడిగా పెగడ కుమార్

ముత్తారం,ఫిబ్రవరి 05 మనం న్యూస్ః ముత్తారం మండలంలోని కేశనపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నూతన గ్రామ కమిటీని మంథని ఎమ్మెల్యే దుద్దిల్ల శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దొడ్డ బాలాజీలు ఆదివారం గ్రామ కమిటీ వేయగా గ్రామశాఖ అధ్యక్షుడిగా పెగడ కుమార్,ఉపాధ్యక్షులు వైద్య రాజేందర్,కందుల సమ్మయ్య,ప్రధాన కార్యదర్శిగా బుర్ర రవి,కోశాధికారిగా సింగనవేన సమ్మయ్య,సంయుక్త కార్యదర్శిగా సాతిని లింగయ్య, బీసీ సెల్ అధ్యక్షుడిగా కశివోజ్జుల శ్రీనివాస్,ఉపాధ్యక్షులుగా కోళ్ల

మహేష్,ప్రధాన కార్యద ర్శిగా కలవేన లింగయ్య, కిసాన్ సెల్ అధ్యక్షుడిగా పాశం మొగిలి,ఉపాధ్యక్షుడిగా పాల రవి,ప్రధాన కార్యదర్శిగా పప్పు కొమురయ్య,ప్రచార కార్యదర్శిగా తిప్పని శంకర్‌గౌడ్,ఎన్ రెడ్డి,జనార్థన్,ఎసి సెల్ గ్రామశాఖ అధ్యక్షుడిగా కల్లేపల్లి భాస్కర్,ఉపాధ్యక్షుడిగా రామగళ్ళ కుమార్,పెరిక అశోక్,ప్రధాన కార్యదర్శి కుర్రి కృష్ణ,మైనార్టీ సెల్ మండల వైస్ ప్రెసిడెంట్‌గా ఎండి షరీఫ్ ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు మద్దెల రాజయ్య,ముత్తరం మండలం సోషల్ మీడియా ఇన్చార్జ్ కోళ్ల విజయ్,గిట్ల జనార్థన్ రెడ్డి,బక్కతట్ల కుమార్,తిప్పని మొగిలి,కలవేన రమేష్,సింగనవేనా సదయ్య,పాంచాలా కృష్ణమూర్తి,సాగర్ల మల్లేష్,తాత రాజయ్య,బుర్ర కృష్ణ,బక్కతట్ల వినిత్,పెగడ రాజేందర్,రమేష్,తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ మండల కార్యవర్గ సమావేశం

ధర్మపురి,ఫిబ్రవరి 05 మనం న్యూస్ ః మండలంలోని రాయపట్నం గ్రామంలో భారతీయ జనతా పార్టీ మండలశాఖ అధ్యక్షులు సంగెపు గంగారం ఆధ్వర్యంలో ఆదివారం రోజున సమావేశం నిర్వహించారు. భారతీయ జనతా పార్టీ విస్తరణ కోసం వాడవాడలలో సమావేశాలను ఏర్పాటు చేయాలని పార్టీ విధివిధానాలను కేంద్ర ప్రభుత్వం అందించే పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లా ముందుకు సాగాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో దళిత మోర్చా రాష్ట్ర కార్యదర్శి ఓరగంటి చంద్రశేఖర్,తుమ్మేనాల ఎంపీటీసీ ఆకుబత్తిని తిరుపతి,జిల్లా కార్యవర్గ సభ్యులు రాందేని బాపు,బీజేపీఎం జిల్లా అధికార ప్రతినిధి అమ్ముల నరేష్,సీనియర్ నాయకులు నలమాసు వైకుంఠం,దళిత మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు వెలుగు గంగాధర్,మండల ప్రధాన కార్యదర్శులు కోరుట్ల మల్లికార్జున్,కాండ్రపు రమేష్,కోశాధికారి దుర్గం సుధాకర్, దళిత మోర్చా మండల అధ్యక్షులు కడారి గంగాధర్,కిసాన్ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి సోగాల కిషన్,బీజేపీఎం మండల అధ్యక్షులు నరాల విజయ్,గాజుల రామదాసు, రామన్న,శంకర్,వీరేషం,కిరణ్,తిరుపతి,మల్లేశం, లక్ష్మణ్,కార్యకర్తలు పాల్గొన్నారు.



# జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షులుగా జోజిరెడ్డి

కరీంనగర్, ఫిబ్రవరి 5 (మనం న్యూస్)ః కరీంనగర్ జిల్లా బ్యాడ్మింటన్ అసోషియేషన్ అధ్యక్షులుగా అంబటి జోజిరెడ్డి ఎన్నికయ్యారు. ఈ అసోసియేషన్‌కు గౌరవాధ్యక్షులుగా జిల్లా అదనపు కలెక్టర్ జివి.శ్యాంప్రసాద్‌లాల్ వ్యవహరించనున్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలో జరిగిన అసోసియేషన్ సమావేశంలో జోజిరెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా బ్యాడ్మింటన్‌కు మరింత ఆదరణ తీసుకువచ్చేలా కార్యక్రమాలను రూపొందించనున్నట్లు చెప్పారు. క్రీడాకారులందరినీ ఏకతాటిపై తీసుకువచ్చి, జిల్లా, రాష్ట్ర స్థాయి బ్యాడ్మింటన్ పోటీలను నిర్వహించనున్నట్లు తెలిపారు. వివిధ పోటీల నిర్వహణ ద్వారా క్రీడాకారుల్లోని ప్రతిభను వెలికి తీసి, జిల్లా నుంచి జాతీయ స్థాయి క్రీడాకారులుగా తీర్చిదిద్దేందుకు కృషి చేయనున్నట్లు పేర్కొన్నారు. వచ్చే నెల 3వ తేదీ నుంచి మూడు రోజుల పాటు జిల్లాస్థాయి బ్యాడ్మింటన్ టోర్నమెంట్ నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లాలోని బ్యాడ్మింటన్ క్రీడాకారులు సభ్యత్వం తీసుకొని క్రీడల్లో పాల్గొనాలని జోజిరెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో బ్యాడ్మింటన్ క్రీడాకారులు గుంటపల్లి స్వామి, రాజేందర్ రెడ్డి, శంకర్, రాజరెడ్డి, రాజ్ కుమార్, ప్రభాకర్, నామ రమేష్, నరేష్, జయేందర్ రెడ్డి, పవన్ కుమార్, భాస్కర్ రావు, రమేష్, ప్రవీణ్, సురేష్, శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ పెద్దపల్లి

## ఊరంతా కదలాలి.. బోనం ఎత్తాలి

ఎల్లారెడ్డిపేట, ఫిబ్రవరి 5 (మనం న్యూస్)ః ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో ఈ నెల 8 నుంచి 10వ తేదీ వరకు మూడు రోజుల పాటు జరుగనున్న గిద్దె చెరువు మైసమ్మ, దుర్గమ్మ దేవతా విగ్రహాల పునఃప్రతిష్టాపన మహోత్సవంలో ప్రజలంతా పెద్ద ఎత్తున పాల్గొని బోనం ఎత్తాలని సర్పంచ్ నేవూరి వెంకట్ రెడ్డి పిలుపునిచ్చారు. విగ్రహాల పునఃప్రతిష్టాపన కార్యక్రమాల్లో భాగంగా మండల కేంద్రంలోని వడ్డెర, యాదవ, మున్నూరు కాపు సంఘ సభ్యులతో ఆదివారం ఆయన వేర్వేరుగా సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకట్ రెడ్డి మాట్లాడుతూ పునఃప్రతిష్టాపన కార్యక్రమాల అనంతరం ఈ నెల 11వ తేదీన సాయంత్రం ఐదు గంటలకు నిర్వహించనున్న బోనాల జాతర మహోత్సవంలో ప్రజలంతా పాల్గొని దుర్గమ్మకు బోనాలు సమర్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి సభ్యులు ఒగ్గు బాలరాజుయాదవ్, మండల రెడ్డి సంఘం మాజీ అధ్యక్షులు గన్న మల్లారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ రూరల్ మండల కార్యవర్గ సమావేశం

కొత్తపల్లి, ఫిబ్రవరి 5 (మనం న్యూస్)ః భారతీయ జనతా పార్టీ కరీంనగర్ రూరల్ మండల కార్యవర్గ సమావేశం మండల అధ్యక్షులు మాడిశెట్టి సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో స్థానిక హరిహర గార్డెన్స్‌లో ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు, అసెంబ్లీ కన్వీనర్ దుబ్బాల శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామ గ్రామాన పార్టీ సంస్థాగతంగాబలోపేతం కావడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. బిజెపి అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల వద్దకు చేర్చడానికి ఈనెల 10వ తేదీ నుండి 25వ తేదీ వరకు శక్తి కేంద్రం వారిగా స్ట్రీట్ కార్నర్ మీటింగ్ నిర్వహించి ప్రజల వద్దకు వెళ్లాలన్నారు. ఈ సందర్భంగా మండల ప్రధాన సమస్యలపై పోరాటం చేయాలని, ప్రజలకు నాయకులు అందుబాటులో ఉండాలని మండల పలు సమస్యలపై చర్చించి తీర్మాణించారు.బిజెపి మండల ప్రధాన కార్యదర్శి తిరుపతి గోపాల్, రాష్ట్ర ఓబిసి సభ్యులు మల్లయ్య యాదవ్, బిజెపి నాయకులు రమణారెడ్డి, రామచంద్రం, నారాయణ, శ్రీధర్, శ్రీనివాస్, హరీష్, శేఖర్, తిరుపతి, లక్ష్మణ్, శ్రీకాంత్, సునీల్, మహేష్, శ్రీకాంత్, సచిన్, సంజయ్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీ వెంకటేశ్వర స్వామి జాతర

కోరుట్ల, ఫిబ్రవరి 5 (మనం న్యూస్)ః కోరుట్ల మండలం గుమ్లాపూర్ గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి జాతర ఆదివారం అత్యంత వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ఉదయం నుండి గ్రామ ప్రజలు స్వామివారి దర్శనం కోసం బారులు తీరారు. అర్చకులు స్వామివారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి తీర్థ ప్రసాద వితరణ చేశారు. గ్రామ విడిసి ఆధ్వర్యంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా అన్ని రకాల ఏర్పాట్లు చేశారు. అనంతరం జాతరకు వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నం లావణ్య అనిల్, జువ్వాడి కృష్ణారావు, సురభి నవీన్‌రావు, జెఎన్.సునిత, గ్రామ సర్పంచ్ యాదగిరి అమ్మాయి, ఉపసర్పంచ్ జంగిలి గంగ నరసయ్య, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అమ్మవారికి ఘనంగా సహస్ర దీపారాధన

కొత్తపల్లి, ఫిబ్రవరి 5 (మనం న్యూస్)ః కరీంనగర్ మండలం నగునూర్‌లోని శ్రీ దుర్గాభవానీ దేవాలయంలో పౌర్ణమిని పురస్కరించుకుని వేదపండితులు పురాణం మహేశ్వర శర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు జరిగాయి. ఈ సందర్భంగా దుర్గా భవానీ అమ్మవారికి పల్లకీ సేవ, సహస్ర దీపారాధన నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు పవన్‌కృష్ణ శర్మ ఉయ్యాల సేవలతోపాటు విశేష హారతి, పూజ కార్యక్రమాలను కన్నుల పండువగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ కమిటి బాధ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## దళితబంధు యూనిట్‌ను ప్రారంభించిన తోట ఆగయ్య

ఎల్లారెడ్డిపేట, ఫిబ్రవరి 5 (మనం న్యూస్)ః రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం మల్లుపల్లె గ్రామానికి చెందిన మరాఠి మంజులకు దళిత బంధు పథకం కింద మంజూరైన పిండి గిర్నిని ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య , స్థానిక సర్పంచ్ నేవూరి వెంకట్ రెడ్డిలు కలిసి ఆదివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డిపేట సింగిల్ విండో అధ్యక్షులు గుండారపు కృష్ణారెడ్డి, ఎంపిటిసి సభ్యులు ఎలగందుల అనసూయ, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు బండారి బాల్ రెడ్డి, సీనియర్ నాయకులు ఎలగందుల నర్సింహులు, పందిర్ల పర్షరాములు గౌడ్, కర్రె ఎల్లయ్య, దళిత బంధు పథకం లబ్ధిదారు మరాఠి మంజుల మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## సీపీని కలిసిన హమ్ స్వచ్ఛంద సంస్థ సభ్యులు

కరీంనగర్, ఫిబ్రవరి 5 (మనం న్యూస్)ఃకరీంనగర్ సిపిగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన ఎల్. సుబ్బారాయుడును హమ్ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు ధనపురి సాగర్, కార్యదర్శి కె.శ్రీనివాస్, కోశాధికారి టి.తిరుపతిలు ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పూల మొక్క అందించి శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రమాదబీమా చెక్కు అందజేత

చిగురుమామిడి,ఫిబ్రవరి 05,(మనం న్యూస్) : మండలంలోని భీంపల్లి గ్రామానికి చెందిన సులుగూరి విజయ్‌కుమార్ 108 అంబులెన్స్‌లో పైలెట్‌గా ఉద్యోగం చేస్తుండగా ఇటీవల గుండెపోటుకు గురై మృతి చెందాడు. విజయ్‌కుమార్ మూడు సంవత్సరాల క్రితం హెచ్‌డిఎఫ్‌సిలోరూ. 25 లక్షల టర్మ్ పాలసిని తీసుకున్నారు. విజయ్‌కుమార్ మృతి చెందటంతో రూ. 25లక్షల ప్రమాద బీమా చెక్కును మృతుడి భార్య సులుగూరి రజితకు హెచ్‌డీఎఫ్‌సి ఏజెన్సీ లీడర్ ఉప్పలపాటి శ్యాంప్రసాద్, ఫెన్షానియల్ కన్సల్టెంట్ పోలోజు సదాచారి, పైనాన్సిల్ అడ్వైజర్ రాకం కరుణాకర్, మృతుడి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## రేణుకా ఎల్లమ్మ తల్లి గుడి నిర్మాణానికి రూ.50వేలు అందించిన నల్ల మనోహర్‌రెడ్డి

ఎలిగేడు, ఫిబ్రవరి 5, మనం న్యూస్: ఎలిగేడు మండల పరిధిలోని నర్సాపూర్ గ్రామంలోని ఉన్న రేణుకా ఎల్లమ్మ తల్లి గుడి నిర్మాణానికి నల్ల మనోహర్‌రెడ్డి 50వేల రూపాయలు అందించారు. నర్సాపూర్ గౌడ కులస్థులు నల్ల మనోహర్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## మహబూబ్‌నగర్
### నారాయణపేట-వనపర్తి

### టీయూడబ్ల్యూజేహెచ్ మహాసభను జయప్రదం చేద్దాం

నాగర్‌కర్నూల్, ఫిబ్రవరి 5, మనం న్యూస్: నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో టియుడబ్ల్యూజే ఉమ్మడి జిల్లా మహాసభ నిర్వహించనున్నట్లు ఆ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి అబ్దుల్లాఖాన్, యూనియన్ నేతలు జెమిని సురేష్,చందు నాయక్, దినకర్ రావు, నాగశేష్యయ్య,అహ్మదుల్లా ఖాన్. నేషనల్ స్టేట్ కౌన్సిల్ సభ్యులు ఎండి. రావుఫ్ ,నాగ శేషయ్య, అచ్చంపేట శీను. చంద్రశేఖర్ రావు, రాజేష్ గౌడ్, తిప్పర్తి విజయ్ కుమార్‌లు తెలిపారు. మంగళవారం ఉదయం 10 గంటలకు నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలోని శ్రీపురం రోడ్డు న గల రూబీ గార్డెన్ లో సభ ప్రారంభం అవుతుంది అన్నారు. అంతకుముందు ఉయ్యాలవాడ సమీపంలో జర్నలిస్టులకు కేటాయించిన నాలుగు ఎకరాల స్థలంలో జర్నలిస్టు భవన్ కు మంత్రులు నిరంజన్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్,మీడియా అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ, ఎంపీ రాములు, ప్రభుత్వ విప్ గువ్వల బాలరాజు, ఎమ్మెల్యేలు మరి జనార్దన్ రెడ్డి,బీరం హర్షవర్ధన్ రెడ్డి, జయపాల్ యాదవ్, ఆందోల్ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్, ఎమ్మెల్సీలు నారాయణరెడ్డి, కూచుకుళ్ళ దామోదర్ రెడ్డిలు పూజ నిర్వహిస్తారని వారు తెలిపారు. అనంతరం పట్టణంలోని రూబీ గార్డెన్స్ లో జరిగే మహాసభలకు వీరు ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగిస్తారని వారు తెలిపారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా నుంచి నాగర్ కర్నూల్ జిల్లా జర్నలిస్టులు పెద్ద ఎత్తున హాజరై సభలను విజయవంతం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. వీరితోపాటు నాయకులు ఉమా శంకర్,పి వెంకటస్వామి, ఖానాపురం ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

### అర్హులైన పేదలందరికీ డబల్ బెడ్ రూమ్ ఇండ్లు
**- స్థలాలు ఉన్నవారికి మూడు లక్షల రూపాయలు ఇవ్వాలి**
**- జిల్లా ప్రధాన కార్యదర్శి వర్ధన్ పర్వతాలు**

నాగర్‌కర్నూల్, ఫిబ్రవరి 5, మనం న్యూస్: నాగర్ కర్నూల్ పట్టణంలోని అర్హులైన పేదలందరికీ డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని సీపీఎం జిల్లా ప్రధాన కార్యదర్శి వర్ధన్ పర్వతాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం ప్రజా సంఘాల ఐద్వా సిఐటియు కెమిపిఎస్ ఆధ్వర్యంలో వివిధ కాలనీలో 7 వార్డులో బూడుగజంగాలు కాలనీలలో సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని అనేకమంది పేదవాళ్లు ఇండ్లు లేక గుడిసెలలో రేకుల షెడ్యూల్లో జీవనం కొనసాగిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు స్వాతంత్రం వచ్చి ఇన్ని సంవత్సరాలు గడిచిన నేటికీ ఇల్లు లేక జాగలేక డేరలు వేసుకొని వర్షాకాలం వచ్చిందంటే వీరి బతుకులు దుర్భారంగా ఉంటాయని అన్నారు. ప్రభుత్వం ఎంతో ఆర్భాటంగా ప్రకటించిన డబల్ రూమ్ ఇండ్లు ఇప్పటివరకు పంపిణీ చేయకపోవడం విడ్డూరమని ఆయన విమర్శించారు. అదేవిధంగా స్థలం ఉండి ఇంటిని నిర్మించుకోవడానికి 5 లక్షల రుణం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. వీటిలో ఎటువంటి రాజకీయం చేయకుండా నేరుగా నిజమైన లబ్ధిదారులకే డబల్ బెడ్ రూమ్ ఇండ్లు పంపిణీ చేయాలని ఆయన అన్నారు. సర్వే చేసిన సందర్భంగా వచ్చిన వ్యక్తిగత దరఖాస్తులు తీసుకొని ఈనెల 6న జరిగే ధర్నాకు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐద్వా మహిళా సంఘం జిల్లా కార్యదర్శి కే గీత ,కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు అంతటి కాశన్న, లబ్ధిదారులు ఎల్ల స్వామి, రామాంజనేయులు, మల్కయ్య లక్ష్మమ్మ ఎల్లమ్మ రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.

### నేడు జిల్లా కేంద్రంలో హాత్ సే హాత్ జోడో ప్రారంభం
**- ఎల్ ఐ సీ కార్యాలయం ఎదుట ధర్నా**
**- డీసీసీ అధ్యక్షుడు జి.మధుసూదన్ రెడ్డి**

మహబూబ్ నగర్, ఫిబ్రవరి 5, మనం న్యూస్: జిల్లా కేంద్రంలో నేడు ఉదయం 10 గంటలకు హాత్ సే హాత్ జోడో కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జి.మధుసూదన్ రెడ్డి ఆదివారం ఓ ప్రకటనలో తెలియజేశారు. హాత్ సే హాత్ జోడో కార్యక్రమంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఇంటింటికి వెళ్లి ప్రజలకు వివరిస్తామని తెలిపారు. హాత్ సే హాత్ జోడో కార్యక్రమంలో జిల్లాలోని నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

**– ఎల్ ఐ సీ కార్యాలయం ఎదుట ధర్నా.....**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ అవలంభిస్తున్న కార్పొరేట్ విధానాలతో సామాన్య ప్రజలు ఆందోళన చెందుతున్నట్లు డీసీసీ అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి తెలిపారు. కొంతమంది కార్పొరేట్ పెద్దలకు లాభం చేకూర్చేలా ఎల్ ఐ సీ, ఎస్బీఐ లాంటి సంస్థల్లో పెట్టుబడులు పెట్టించారని పేర్కొన్నారు. ఎల్ ఐ సీ లో పెట్టిన పెట్టుబడి వల్ల పాలసీదారులు నష్టపోయారని తెలిపారు. దీనిని నిరసిస్తూ జిల్లా కేంద్రంలోని ఎల్ ఐ సి కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుంచి ర్యాలీగా ఎల్ ఐ సి వద్దకు వెళ్లి అక్కడ ధర్నా చేపడుతామని, జిల్లాలోని నాయకులు, అనుబంధ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో వచ్చి విజయవంతం చేయాలని ఆయన కోరారు.

### బీఆర్ఎస్ పార్టీ డిపాజిట్లు గల్లంతయ్యేలా
# పోరాటాలు చేయాలి

**- కేసీఆర్ శకం ముగిసింది**
**- కాంగ్రెస్‌ను గెలిపించాలి**
**- అందరికీ అందుబాటులో ఉంటా**
**- కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ మంత్రి నాగం జనార్థన్ రెడ్డి**

నాగర్‌కర్నూల్, ఫిబ్రవరి 5, మనం న్యూస్: నాగర్‌కర్నూల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ డిపాజిట్లు గల్లంతయ్యేలా అందరం కలిసి కష్టపడి పని చేసి కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని మాజీ మంత్రి నాగం జనార్థన్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని నాగం స్వగృహంలో కాంగ్రెస్ పార్టీ సమావేశంలో పాలెం, బిజినపల్లి, గుడ్లనర్వ, లట్టుపల్లి, వడ్డెమాన్, కానాపురం, గంగారం, వట్టెం, మంగనూరు గ్రామాల నుండి బీఆర్ఎస్, బిజేపి పార్టీ నుండి నాగం సమక్షంలో పార్టీలో 150 యువకులు చేరారు. ఆ యువకులకు కాంగ్రెస్ కండువాలను వేసి పార్టీలోకి నాగం ఆహ్వానించారు. ఈ సందర్భంగా నాగం జనార్థన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో చేరిన వారందరికీ తాను అండగా ఉంటానని ఎల్లవేళలా నా సాయ శక్తుల మీకు

అండగా ఉండి కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. గతంలో జరిగిన అభివృద్ధి గురించి మాట్లాడుతూ నాగర్‌కర్నూల్ నియోజకవర్గంలో ఏ అభివృద్ధి జరిగిన తన హయాంలో జరిగిందని అన్నారు. కాంగ్రెస్ పేద ప్రజల పార్టీ అని ప్రజలకు మేలు చేసింది అంటే కాంగ్రెస్‌సే అని అన్నారు. నాగర్‌కర్నూల్ నియోజకవర్గంలో పోలీస్ రాజ్యం అయ్యిందని, ప్రశ్నిస్తే పోలీసులు దాడులు చేస్తున్నారని అన్నారు. బీఆర్ఎస్ పార్టీలోకి కాంగ్రెస్ పార్టీలో ఉన్న కార్యకర్తలపై కేసులు నమోదు చేస్తే ఆ పార్టీలోకి చేరుతున్నారని ఈ విధంగా ఎమ్మెల్యే మర్రి జనార్థన్‌రెడ్డి భయాందోళనకు గురి చేస్తున్నారని నాగం ఆరోపించారు. కేసీఆర్ శకం ముగిసిందని నీవు సమాధీ కాక తప్పదని బీఆర్ఎస్ పార్టీని బొంద పెట్టాలని అన్నారు. నీళ్లు, నిధులు, నియామకాలు చెప్పినంత అమలు లేదని ప్రజలందరు బాధలో ఉన్నారని తెలంగాణ హింస చెలరేగుతుందని నాగం ఆరోపించారు. నాగర్‌కర్నూల్ నియోజకవర్గంలో హాత్ సే హాత్ జోడో యాత్ర విజయవంతం చేయడానికి ప్రతి కార్యకర్త, నాయకులు కృషి చేయాలని అన్నారు. రాహుల్ గాంధీ పిలుపుమేరకు రాష్ట్రంలో పీసీసీ రాష్ట్ర అధ్యక్షులు రేవంత్ రెడ్డి పాదయాత్ర చేసే కార్యక్రమం విజయవంతం కావాలని అందులో భాగంగా మన నియోజకవర్గంలో పాదయాత్రలు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీసీసీ జిల్లా కార్యదర్శి అర్థం రవి, జడ్పీటీసీ రోహిణి, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు రాము, బిజినపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు సుహాసిన్ రెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, జడ్పీటీసీ రోహిణి, కాంగ్రెస్ నాయకులు రాములు, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# పద పద పోదాం సర్కారు బడికి..!

**- బడిబాట భావితరాలకే భవిష్యత్తు..!!**
**- బడి బాటలో నడవండి మంచి భవిష్యత్తు ఎంచుకోండి..!!**
**- మన ఊరు-మన బడి కార్యక్రమంలో ఎమ్మెల్యే బీరం**

వీపనగండ్ల, ఫిబ్రవరి 5, మనం న్యూస్: వీపనగండ్ల మండల కేంద్రానికి సంబంధించిన సంగినేనిపల్లి గ్రామంలో ఆదివారం నాడు స్థానిక ఎమ్మెల్యే కొల్లాపూర్ నియోజకవర్గ శాసన సభ్యులు బీరం హర్షవర్ధన్ రెడ్డి మన ఊరు-మనబడి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సర్కారు బడిలో ఎందరో టీచర్లు పోలీసులు తాసిల్దార్లు అయ్యారు.ఆంగ్ల భాషలో సర్కారు బడిని తీసుకొచ్చాడు.మన కేసీఆర్ ప్రతి ఒక్కరూ మంచిగా చదువుకొని ఉన్నతమైన స్థానంలో ఉండాలని విద్యార్థులకు తెలిపాడు. అదే కాకుండా తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సీఎం కేసీఆర్ నేతృత్వంలో తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్కోరంగం పై ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధి చేస్తుందన్నారు. వ్యవసాయ రంగ అభివృద్ధికి ప్రాజెక్టుల,నిర్మాణం, చెరువులు, పునరుద్ధర

ణ ,రైతుబధు, రైతుబీమా పథకాలను తీసుకువచ్చిందన్నారు. అలాగే పాఠశాలల్లో మౌలిక వసతుల పాటు నాణ్యమైన విద్యను అందించడానికే మన ఊరు-మన బడి కార్యక్రమం ప్రారంభించినట్లు చెప్పారు. కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలల కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు రూపొందించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కథలప్ప, మండల జెడ్పీటిసి మాధురి, గ్రామ సర్పంచ్ మౌలాలి, వీపనగండ్ల ఎంపిటిసి భాస్కర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సత్యనారాయణగౌడ్, ఎంఈఓ ఏటూరి కురుమయ్య, కిరణ్ గౌడ్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# గవర్నర్ వ్యవస్థను రద్దు చేయాలి

**- ఆదాయం, అక్రమాస్తులపై విచారణ చేపట్టాలి**
**- సీసీఐ ఎంఎల్ ప్రజా పంథా రాష్ట్ర కార్యదర్శి పాటూరి రామారావు**



నారాయణపేట, ఫిబ్రవరి 5, మనం ప్రతినిధి: దేశంలో గౌతం ఆదాని అక్రమాస్తులు రోజురోజుకు పెరిగిపోతున్నాయని ప్రధానమంత్రి మోడీ అండదండలతో ఆదాని ఆస్తులు దేశంలో పెరిగిపోతున్నాయని పేద ప్రజల సొమ్మును అక్రమంగా కేంద్ర ప్రభుత్వం అండదండలతో కాజేయడం సమంజసం కాదని సిపిఐ ఎంఎల్ ప్రజాపాంత రాష్ట్ర కార్యదర్శి పాటూరి రంగారావు అన్నారు. నారాయణపేట జిల్లా కేంద్రంలో గత రెండు రోజుల నుండి రాష్ట్ర కమిటీ సమావేశాలకు ముఖ్య అతిథిగా హాజరైన అనంతరం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈ మధ్యకాలంలోనే గౌతమ ఆదాని ఆస్తులు ఎనిమిది లక్షల కోట్ల షేర్స్ పడిపోవడం పేద ప్రజల సొమ్మును ఏ విధంగా దోచుకున్నారు అర్థమవుతుందని ఆయన అన్నారు బిజెపి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తామని మోడీ ప్రగల్భాలు పలికినప్పటికీ ఆచరణ లోమాత్రం ఎక్కడ కూడా రైతులకు గిట్టుబాటు ధర కల్పించకుండా మోసం చేసిన ఘనత మోదీ ప్రభుత్వానికి దక్కుతుందని ఆయన అన్నారు దేశంలో నల్ల చట్టాల రద్దు కోసం సంవత్సరం కాలం పాటు రైతులు ధర్నాలు చేసే పరిస్థితి ఈ ప్రభుత్వంలో నెలకున్నదని ఆయన అన్నారు గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తూ పేద ప్రజలకు పని దక్కకుండా బడ్జెట్ కేటాయించకుండా ఈ పథకాన్ని నిర్వీర్యం చేయడం సమంజసం కాదని ఆయన అన్నారు ఈ బడ్జెట్ లో నైనా గ్రామీణ ఉపాధి హామీ పథకానికి బడ్జెట్ కేటాయించి ప్రతికూలికి 200 రోజులు పని కల్పించాలని మా రాష్ట్ర కమిటీ ద్వారా డిమాండ్ చేస్తున్నామని ఆయన అన్నారుప. దేశంలో బడాబడా పెట్టుబడిదారులకు ఆదాయం అంబానీలకు లక్షల కోట్ల రూపాయలు రాయితీలు ఇస్తూ పేద ప్రజలను మాత్రం కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆయన ఈ ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు పక్కనే పారుతున్నటువంటి కృష్ణానది నుండి తొమ్మిది టీఎంసీల నికరజలాలను ఈ

ప్రాంతానికి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా నీటిని తరలిస్తే నారాయణపేట కోడంగల్ ప్రాంతాలు సాగునీరు త్రాగునీరు అందుతుందని ఆయన అన్నారు రాష్ట్రంలో ఈ గవర్నర్ వ్యవస్థను రద్దు చేయాలని సిపిఎంఎల్ రాష్ట్ర కమిటీ ద్వారా డిమాండ్ చేస్తున్నామని అన్నారు గవర్నర్ వ్యవస్థ కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్రాలలో కొరియర్ వ్యవస్థ ల మారిందని అందుకోసం గవర్నర్ వ్యవస్థని రద్దు చేయాలని ఆయన అన్నారు నారాయణపేట పట్టణ కేంద్రంలో పేద ప్రజలకు 1998, 2004 ఇచ్చిన ఇళ్ల పట్టాలకు ఒక్క వెయ్యి ఆరు మందికి వెంటనే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు లేదా ఐదు లక్షల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాలని వారన్నారు ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య రాష్ట్ర నాయకులు కృష్ణ, హనుమేష్ చారి, బి రాము రమా, కాశీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## నాగర్‌కర్నూల్
### గద్వాల-కల్వకుర్తి

### ఘనంగా ఏక్లాస్‌పూర్ తిమ్మప్ప జాతర

నారాయణపేట, ఫిబ్రవరి 5, మనం ప్రతినిధి: నారాయణపేట జిల్లా కేంద్రానికి మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న ఎక్లాస్పూర్ తిమ్మప్ప జాతర ఉత్సవాలు ఆదివారం నాడు ఘనంగా ప్రారంభమయ్యాయి. తిమ్మప్ప జాతర ఉత్సవాలను తిలకించేందుకు కర్ణాటక తెలంగాణ ప్రాంతం నుండి పెద్ద ఎత్తున భక్తులు హాజరై కోరుకున్న మొక్కులను చెల్లించుకుంటారు. అనంతరం స్వామివారికి దాసంగాలను పెడుతూ వారు కోరుకున్న కోరికల నెరవేర్చాలని తిమ్మప్ప స్వామిని వేడుకోవడం ఈ ప్రాంత భక్తుల ఆనవాయితీ అనంతరం రాత్రి 12 గంటలకు స్వామివారిని రథోత్సవం ఊరేగిస్తారు ఉత్సవాలను స్థానిక సర్పంచ్ ఆధ్వర్యంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు గురికాకుండా మంచినీరు వసతులను ఏర్పాటు చేశారు. స్థానిక పోలీసులు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిర్వహించారు.

### మీసాల రాము మాదిగ నంది అవార్డు గ్రహిత
**- హన్మకొండలో నంది అవార్డు అందుకున్న మీసాల రాము మాదిగ**

వీపనగండ్ల, ఫిబ్రవరి 5, మనం న్యూస్: వీపనగండ్ల మండల కేంద్రానికి చెందిన సీనియర్ కళాకారుడు మీసాల రాము మాదిగకి ఆదివారం నాడు హన్మకొండ జిల్లా కేంద్రంలోని తెలంగాణ ఉద్యమ కళాకారుల ఐక్య వేదిక రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఉద్యమ కళాకారులకు రాష్ట్రస్థాయి ఉత్తమ నంది అవార్డులతో సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా నంది అవార్డు గ్రహిత మీసాల రాము మాదిగ మాట్లాడుతూ కళాకారుడిగా నన్ను గుర్తించి, రాష్ట్రస్థాయి నంది అవార్డును తెలంగాణ ఉద్యమ కళాకారుల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు బుల్లెట్ వెంకన్న, దరువు ఎల్లన్న, ప్రజా గాయకుడు ఏపూరి సోమన్న చేతుల మీదుగా నంది అవార్డును తీసుకున్నట్లు మీసాల రాము మాదిగ తెలిపారు. నంది అవార్డు అందుకున్న సందర్భంగా తెలంగాణ ఉద్యమ కళాకారుల రాష్ట్ర కమిటీ సభ్యులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

### అన్నదానం మహాదానం
**లయన్స్ క్లబ్ కల్వకుర్తి ఆధ్వర్యంలో 800 మందికి అన్నదానం**

కల్వకుర్తి, ఫిబ్రవరి 5, మనం న్యూస్: అన్ని దానాల కన్న గొప్ప దానం అన్నదానమని కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం అన్నారు.ఆదివారం లయన్స్ క్లబ్ కల్వకుర్తి ఆధ్వర్యంలో పట్టణంలోని పశువుల సంత, హైదరాబాద్ నగరంలోని నీలోఫర్ ఆసుపత్రి ఆవరణలో పట్టణానికి చెందిన గుబ్బ ఈశ్వరయ్య సోదరుల సహకారంతో 800 మందికి అన్నదానం చేయడం జరిగిందని లయన్స్ క్లబ్ కల్వకుర్తి అధ్యక్షుడు కల్మిచెర్ల రమేష్ తెలిపారు.ఈ సందర్భంగా కల్వకుర్తి పట్టణంలోని పశువుల సంతలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని స్థానిక మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ పేదల ఆకలి తీర్చడం కోసం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. సామాజిక సేవల్లో లయన్స్ క్లబ్ లది ప్రత్యేక గుర్తింపు ఉందని ఆయన కొనియాడారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మెన్ శ్రీశైలం, లయన్స్ క్లబ్ కార్యదర్శి చిగుళ్లపల్లి శ్రీధర్,కోశాధికారి దుగ్గి వెంకటేష్, మెంబర్షిప్ కమిటీ చైర్మన్ గుబ్బ కిషన్, పిఆర్‌వో శ్రీనివాస్, సభ్యులు గోవింద్ శ్రీనివాస్, శివ్వ జగదీశ్వర్, బాదం రఘు, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# పొంగులేటి గూటికి విజయబాయి

**- రోజురోజుకి బలపడుతున్న శీనన్న వర్గం**
**- వైరా నుంచి మన వర్గ అభ్యర్థిగా విజయబాయి పోటీలో ఉంటుంది**
**- మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి**
**- శీనన్నతో కలిసి పనిచేసే అవకాశం రావడం నా అదృష్టం**
**- విజయబాయి**

ఖమ్మం, ఫిబ్రవరి 5 (మనం బ్యూరో): ఉమ్మడి ఖమ్మంజిల్లాలో రోజురోజుకి పొంగులేటి శీనన్న వర్గం బలపడుతుంది. తాజాగా వారం రోజుల క్రితం సీపీఐ పార్టీ పదవులకు, పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసిన వైరా నియోజకవర్గానికి చెందిన విజయబాయి పొంగులేటి గూటికి చేరింది. ఖమ్మంలోని శీనన్న క్యాంపు కార్యాలయంలో ఆమె అనుచర వర్గంతో ఆదివారం పొంగులేటి తీర్థం పుచ్చుకుంది. దీంతో మాజీ ఎంపీ వర్గం ఉమ్మడి ఖమ్మంజిల్లాలో మరింత బలపడినట్లయింది. చేరిక అనంతరం జరిగిన మీడియా సమావేశంలో పొంగులేటి మాట్లాడుతూ రాజకీయాల్లో ప్రవేశించింది మొదలు తనకు వైరా నియోజకవర్గంతో అవినాభావ సంబంధం ఉందని విజయబాయి చేరికతో ఆ అనుబంధం మరింత బలపడిందన్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో తమ వర్గ అభ్యర్థిగా విజయబాయి పోటీలో ఉంటుందని తెలిపారు. వామపక్ష భావజాలం కలిగిన సీనియర్ నేత ధర్మన్న కుమార్తె తమ వర్గంలోకి రావడం హర్షించదగిన పరిణామన్నారు. వైరాలో తమకున్న బలమైన క్యాడర్ ద్వారా విజయబాయిని గెలిపించుకుంటామన్నారు. అనంతరం విజయబాయి మాట్లాడుతూ శీనన్నతో కలిసి పనిచేసే అవకాశం రావడం నిజంగా తన అదృష్టమని పేర్కొన్నారు. ఇరవై రోజుల క్రితం శీనన్నను కలిసినప్పుడే ఎంత త్వరగా ఆయన గూటికి చేరాలని ఆరాట పడినట్లు తెలిపారు. తనపై నమ్మకముంచి తన వర్గ అభ్యర్థిగా వైరాలో పోటీ చేసే అవకాశం కల్పిస్తున్న పొంగులేటికి రుణపడి ఉంటానన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర మార్కెఫెడ్ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, వైరా మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్, కొణిజర్ల ఎంపీపీ గోసు మధు, వైరా మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుమ్మా రోశయ్య తదితరులు ఉన్నారు.

**ఖమ్మం నగరంలో మాజీ ఎంపీ పొంగులేటి పర్యటన :**

ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఖమ్మం నగరంలో ఆదివారం పర్యటించారు. పర్యటనలో భాగంగా బురహాన్ పురంలో జరిగిన దుద్దుకూరి వెంకటేశ్వర్ల నూతన గృహప్రవేశ వేడుకలో, కృష్ణ గెస్ట్ హౌస్ దగ్గర ప్రవీణ్ నూతన గృహప్రవేశ వేడుకలో పాల్గొన్నారు. పట్టువస్త్రాలను కానుకగా

సమర్పించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ పర్యటనలో పొంగులేటి వెంట రాష్ట్ర మార్కెఫెడ్ వైస్ ఛైర్మన్ బొర్రా రాజశేఖర్, డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, కార్పొరేటర్ మలీదు జగన్, మైనారిటీ నాయకులు ఇమామ్ భాయ్, తాళ్లూరి రాము, మియాభాయ్, అల్లీపురం నాగేశ్వరరావు, తోట ప్రసాద్, కొంగర జ్యోతిర్మయి, బోడా శ్రావణ్, యువనేత గోపి, మొగిలిచర్ల సైదులు, బాణాల ఆదిత్య తదితరులు ఉన్నారు.

## ఖమ్మం కొత్తగూడెం

## ధ్వజస్తంభ ప్రతిష్టలో పాల్గొన్న మల్లు నందిని

మధిర, ఫిబ్రవరి 5 (మనం న్యూస్): మధిర పట్టణంలో ఆదివారం శ్రీ మృత్యుంజయస్వామి వారి దేవస్థానములో ధ్వజస్తంభ ప్రతిష్ట కార్యక్రమంలో సీఎల్పీ నేత, స్థానిక ఎమ్మెల్యే మల్లు భట్టి విక్రమార్క సతీమణి మల్లు నందిని పాల్గొన్నారు. అనంతరం ఆలయ కమిటీ మల్లు నందిని శాలువలతో సత్కరించింది, తర్వాత మహా అన్నదాన కార్యక్రమంలో పాల్గొని తీర్థ ప్రసాదాలను అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ వంకాయలపాటి నాగేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ మధిర మండల అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్, ఎస్సి సెల్ అధ్యక్షుడు ధారా బాలరాజు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు, రంగా హనుమంతరావు దంపతులు,వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, అద్దంకి రవికుమార్, రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తల్లాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

తల్లాడ, ఫిబ్రవరి 5 (మనం న్యూస్): తల్లాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1978-79 సంవత్సరాల లో పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు, నాలుగు దశాబ్దాలు అనంతరం విద్యాసించిన వారంతా చదువులమ్మ గుడిలో చేరి జ్ఞాపకాలు దొంతరలు వారిని కమ్మి వేశాయి, తరగతి గదిలో నేర్చుకున్న విజ్ఞాన సౌరబాలు సుగం దాలు వెదజల్లాయి, గురువులతో పెనం వేసుకున్న నాటి అనుబంధాలు హత్తుకుపోయాయి ఉదయం నుండి సాయంత్రం వరకు పాత జ్ఞాపకాలను మననం చేసుకుంటూ ఆనాడు ఆ డిన ఆటలు పాటలు, గుర్తు చేసుకుంటూ ఆ రోజంతా పులకించిపోయారు ప్రతి సంవత్సరం ఇలాగే ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించాలని ఒకరికొకరు అండగా నిలవాలని ఆకాంక్షించారు, విశ్రాంత డిఎస్పి మిట్టపల్లి వాస్తవ్యులు మహమ్మద్ అలీ, ఎంపీడీవో, ఎండిఓ నవాబ్ పాషా , జిల్లా ట్రెజరీ అధికారి తొండపు వెంకటేశ్వర్లు, కళ్యాణ వెంకట్ నారాయణ, సులోచన తదితరులు పాల్గొన్నారు,

## ప్రాంతీయ శిక్షణా మేనేజర్ పదవి భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

ఖమ్మం, ఫిబ్రవరి 5 (మనం న్యూస్): జిల్లా కేంద్రంలోని డా. మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల శిక్షణా కేంద్రంలో ప్రాంతీయ శిక్షణా మేనేజర్ పదవి భర్తీకి ఆసక్తి గల అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈ నెల 10వ తేదీ, సాయంత్రం 5.00 గంటల (శుక్రవారం) లోపు ధరఖాస్తును ఐడిఓసి లోని జిల్లా రెవిన్యూ అధికారి, ఖమ్మం వారికి సమర్పించాలని ఆయన తెలిపారు. ఇట్టి పదవికి ప్రభుత్వ సర్వీసులో గెజిటెడ్ అధికారిగా రిటైర్ అయి, 65 సంవత్సరాల వయస్సు లోపు వారు అర్హులని ఆయన అన్నారు.ఆసక్తి గల అభ్యర్థులు దరఖాస్తు ఫారం ఐడిఓసి లోని జిల్లా కలెక్టర్, ఖమ్మం కార్యాలయం నుండి పొంది, నిర్ణీత గడువులోగా జిల్లా రెవిన్యూ అధికారికి సమర్పించాలని కలెక్టర్ ప్రకటనలో పేర్కొన్నారు.

## గవర్నర్ కార్యాలయంలో ఆధారాలతో కూడిన వినతి పత్ర సమర్పణ

ఖమ్మం, ఫిబ్రవరి 5 (మనం న్యూస్): ఖమ్మం నగరంలోని న్యాయవాద దంపతులైన మోజస్ క్రిష్టఫర్ అనురాధ దంపతులపై అమానుషంగా జరిగిన భౌతిక దాడి విషయములో ప్రధాన నిందితుడైన సిపిఐ పార్టీ నేలకొండపల్లి మండల కార్యదర్శి కర్నాటి భాను ప్రసాద్ మరియు అతని అనుచరులను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని ఈరోజు రాజ్ భవన్ లో గల గవర్నర్ కార్యాలయంలో సిడి పెన్ డ్రైవ్ లతో కూడిన వినతి పత్రాన్ని బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ ప్రజాసంఘాల ఐక్యవేదిక నాయకులు సమర్పించడం జరిగినది ఈ కార్యక్రమంలో ఐక్యవేదిక చైర్మన్ డాక్టర్ కె.వి కృష్ణారావు కన్వీనర్ గుంతేటి వీరభద్రం కో కన్వీనర్ బద్రు నాయక్ షేక్ అబ్దుల్ రహమాన్ పెరుగు వెంకటరమణ యాదవ్ పద్మాచారి ఆర్ఫిఐ పార్టీ ఖమ్మం నల్గొండ జిల్లాల ఇంచార్జ్ నకరికంటి సంజీవరావు మాల మహానాడు నాయకులు దాసరి శ్రీనివాస్ గుండెపోగు అఖిల్ విశ్రాంత ఆఫీసర్ ఫిరంగి రామదాసు ,తదితరులు పాల్గొన్నారు

## శ్రీ గురుపాదుకా పీఠం ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

ఖమ్మం, ఫిబ్రవరి 5 (మనం న్యూస్): ఖమ్మం కస్పాబజార్ శ్రీగురుపాదుకా పీఠం ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం ఆదిత్య చెవి , ముక్కు , గొంతు , థైరాయిడ్ వైద్యశాల సహకారంతో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు . ఈ వైద్య శిబిరంలో డాక్టర్ ఎస్.వి.వి.వి. ఆదిత్య కుమార్ 52 మందికి చెవి , ముక్కు , గొంతు థైరాయిడ్ వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.గురుపాదుకా పీఠం ట్రస్ట్ చైర్మన్ ఉరిమెళ్ల కృష్ణ ప్రసాద్ , డాక్టర్ నందనందన్ , డాక్టర్ అశోక్ , డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహర , పేదవారికి ఆహార పొట్లాలను పంపిణీ చేశారు .

## అంగరంగ వైభవంగా గో కళ్యాణం

దమ్మపేట, ఫిబ్రవరి 5 (మనం న్యూస్): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం దమ్మపేట గ్రామంలో అంగరంగ వైభవంగా గో కళ్యాణం నిర్వహించారు ఈ కార్యక్రమంలో భాగంగా శనివారం పురవీధుల్లో గోమాతను బసవయ్యను ఘనంగా ఊరేగించారు ఆదివారం ఉదయం హోమాలు పూజా కార్యక్రమాలతో పాటు ఘనంగా గో కళ్యాణం నిర్వహించారు వేలాది మంది భక్తులు పాల్గొని కళ్యాణ వేడుకను కనులారా చూసి తరించారు ఈ సందర్భంగా వేద పండితులు శ్రీ విజయ మారుతి శర్మ మాట్లాడుతూ లోక కళ్యాణ అర్థం ఈ గోకల్యాణాన్ని నిర్వహించడం జరిగిందని ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు జడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు ఆర్యవైశ్య మండల అధ్యక్షులు పసుమర్తి రామభద్రం మహిళ భక్తులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## నేడు అశ్వారావుపేట నియోజకవర్గ స్థాయి ఆత్మీయ సమ్మేళనం

ఖమ్మం టౌన్, ఫిబ్రవరి 5 (మనం న్యూస్): అశ్వారావుపేట నియోజకవర్గ స్థాయి పొంగులేటి శీనన్న అభిమానుల ఆత్మీయ సమ్మేళనం ఈ నెల 6న సోమవారం దమ్మపేట మండలంలోని నెమలిపేట మైదానంలో జరగనుంది.పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇంచార్జీ తుంబూరు దయాకర్ రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11.00 గంటలకు ప్రారంభమయ్యే సమ్మేళనానికి అశ్వారావుపేట నియోజకవర్గంలోని అన్ని మండలాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయగలరని దయాకర్ రెడ్డి కోరారు.

# పంచాయతీ కార్మికుల జీతాలు పెంచాలి

దమ్మపేట, ఫిబ్రవరి 5 (మనం న్యూస్): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం దమ్మపేట గ్రామంలో జరిగిన కార్యక్రమంలో మహా ప్రభు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి గారు మా గురించి కూడా కొద్దిగా పట్టించుకోండి గ్రామ పంచాయతీ వర్కర్స్ దమ్మపేట మండలం 31 గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ సమావేశం దమ్మపేటలో పందేటి చెన్నారావు అధ్యక్షా జరిగింది ఈ సందర్భంగా ఏఐటియుసి జిల్లా నాయకులు యార్లగడ్డ భాస్కరరావు ఏఐటీయూసీ మండల కార్యదర్శి బెజవాడ రాము మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కొంతమంది కార్మికులను వేరువేరుగా చూస్తున్నారని గ్రామపంచాయతీ వర్కర్స్ చాలి చాలని వేతనాలతో జీవనం వెళ్లబుచ్చుతున్నారని ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు పంచాయతీ కార్మికులు గొడ్డు జాకిరి చేస్తున్నారని కానీ వారికి వేతనాలు పెంచట్లేదని 8500 6000 4000 ఇస్తూ వారి చేత గోడు చాకిరి చేయించుకుంటున్నారని తక్షణం రేపు ఆరో తారీకు తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ సమావేశాల్లో బడ్జెట్ ప్రవేశపెడుతున్నారని ఆ బడ్జెట్లో గ్రామపంచాయతీ కార్మికులు వేతనాలు

గురించి కూడా బడ్జెట్లో పెట్టాలని లేనియెడల 12వ తారీకు అసెంబ్లీ ముగింపు సమావేశాల సందర్భంగా రాష్ట్ర పంచాయతీ కార్మికులు సమ్మెబాట పడతారని

ముఖ్యమంత్రి ఒక్కసారి పంచాయతీ కార్మికుల గురించి ఆలోచించాలని వారికి ఎతనాలు పెంచి వారికి ఆరోగ్య భద్రత కల్పించాలని వారికి బీమా సౌకర్యం కల్పించాలని నెల నెల ప్రభుత్వా నేరుగా కార్మికుడికి వేతనాలు చెల్లించాలని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు బడ్జెట్లో పంచాయతీ కార్మికుల వేతనాల గురించి లేనియెడల ఎల్లుండి ఎనిమిదో తారీఖున స్థానిక దమ్మపేట మండల పరిషత్ కార్యాలయం ముందు ఉదయం ఏడు గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ధర్నా చేస్తామని ఆరో తారీకు బడ్జెట్లో పంచాయతీ కార్మికులు ఊసే లేకపోతే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని ఈ సందర్భంగా తెలిపినారు.

ఈ కార్యక్రమంలో పెంకి ప్రభాకర్ ఆకుల వెంకటేశ్వరరావు గోదా నాగేశ్వరరావు చిన్న గొరెపాటి బసవయ్య పేరు మల్ల రాంబాబు సింగ్ అన్నవరం నాగు మోహనరావు నరసమ్మ యశోద తదితర పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు

## విశ్వకర్మలను గుర్తించినందుకు కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు

**- విశ్వకర్మలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కార్పొరేషన్ కల్పించాలి**
**- విశ్వకర్మల మండల అధ్యక్షులు గుంతోజు శివ**

ఆళ్లపల్లి, ఫిబ్రవరి 5 (మనం న్యూస్): కేంద్ర ప్రభుత్వం విశ్వకర్మలను గుర్తించినందుకు ఆళ్ల పల్లి విశ్వకర్మల మండల కమిటీ అధ్యక్షులు గుంతోజు శివ కృతజ్ఞతలు తెలిపారు. మండల కేంద్రంలో ఆదివారం వారు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మండల విశ్వకర్మ సభ్యుల ఆధ్వర్యంలో ఆయన మాట్లాడుతూ భారత పార్లమెంట్ బడుగు బలహీన వర్గాల పక్షాన శ్రమజీవులను శ్రామిక జీవులను ఉత్పత్తి కు గివి విలాలను ఉత్పత్తి సంస్థలు గా మార్చడానికి ఇఱు విశ్వకర్మ కౌన్సిల్ యోజన పథకాన్ని తీసుకురావడం చాలా ఆనందదాయకం ఈ పథకాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయవలసిన బాధ్యత అధికారుల పైన ఉన్నది ఈ పథకం పూర్తిస్థాయిలో అమలు జరిగిన ట్లయితే గాంధీజీ కలలుగన్న గ్రామస్వరాజ్యం ఏర్పడడానికి అవకాశం ఉన్నది ఈ దేశానికి

పల్లెలే పట్టుకొమ్మలు అలాంటి పల్లెల్లో చేతివృత్తులకు పూర్వ వైభోగం తీసుకురావడానికి ఈ పథకము యొక్క ముఖ్య ఉద్దేశం గా చేతివృత్తుల కుటుంబాలు భావిస్తూ ఈ పథకాన్ని ప్రవేశపెట్టినటువంటి భారత పార్లమెంట్‌కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాం. ప్రతి ఒక్క విశ్వకర్మ వారి వారి నైపుణ్య ఆధారంగా పరిశ్రమలు నెలకొల్పుకొని ఆర్థికంగా ఎదగడానికి ఈ పథకం ఎంతో దోహదపడుతుంది అని భావిస్తున్నాం. ఈ పథకాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని ఆర్థిక స్థితి మంతులుగా ఎదగడానికి ప్రయత్నం చేయాలని విశ్వకర్మ సమాజాన్ని కోరుతున్నాం, ఈ విషయాన్ని ప్రతి ఒక్క విశ్వకర్మ బంధుమిత్రులు గుర్తించి వారు సాధ్యమైన మేర వినియోగించుకోవాలని ఆర్థికంగా ఎదగడానికి ప్రయత్నం చేయాలని పత్రికా ముఖంగా తెలియజేస్తున్నాం ఈ కార్యక్రమంలో విశ్వకర్మ మండల ఉపాధ్యక్షులు తాటికొండ శ్రీనివాసాచారి, ప్రధాన కార్యదర్శి కోనేటి వీరభద్రా చారి, కమిటీ సభ్యులు గుంతోజు శ్రీనివాస్, గుంతోజు సద్గుణ చారి, గుంతోజు మధుసూదనాచారి, సత్యమోజ పరమేష్, సతీష్, వినోద్, అంజయ్య శంకర భక్తుల ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

# అపూర్వ కలయికగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

కారేపల్లి, ఫిబ్రవరి 5 (మనం న్యూస్): కారేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1993 -94 టెన్త్ క్లాస్ బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం కారేపల్లి హైస్కూల్లో ఘనంగా నిర్వహించారు. పూర్వ విద్యార్థి శ్రీనివాస బుక్ స్టాల్ కారేపల్లి ప్రొప్రైటర్, టిఆర్ఎస్ మండల బీసీ సెల్ అధ్యక్షులు పిల్లి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జరిగిన ఈ సమ్మేళనం అధ్యాంతం ఆహ్లాదకరంగా, చిన్ననాటి తీపి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ ఆనందంగా సాగింది. సుమారు 30 సంవత్సరాల తర్వాత కలుసుకోవడం పాఠశాల ఆధారంగా తమ యొక్క పదవ తరగతి సమయంలో ఉన్న స్మృతులన్నీ గుర్తుకు తెచ్చుకోవడంతో ఆనందంగా గడిపారు. ఆనాడు తమకు విద్యాబుద్ధులు నేర్పించిన గురువులను ఘనంగా సన్మానించుకున్నారు. పూర్వ విద్యార్థులు ఆనాటి చిలిపి పనులను గుర్తుకు తెచ్చుకుం టూ సరదాగా నవ్వుకున్నారు. అంతకుముందు కారేపల్లి హై స్కూల్ ముందు ఉన్న మెయిన్ రోడ్డు ఆవరణలో తమ గురువులు, చిన్ననాటి స్నేహితులు కలిసి మొక్కలు నాటారు. త్వరలో నే హైస్కూల్ ముందు ప్రహరీ కి ఆనుకొని ఉన్న ఖాళీ స్థలంలో గార్డెన్ ఏర్పాటు చేసి , తాము చదువుకున్న స్కూలు ఆకర్షణయంగా, ఆహ్లాదకరమైన వాతావరణం కనబడే విధంగా గార్డెన్ ఏర్పాటు చేసి, మా బడి రుణం తీర్చు కుంటామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. పూర్వ



విద్యార్థులు పిల్లి వెంకటేశ్వర్లు, పాలిక సారయ్య, సికిందర్, శైలజ, ప్రమీల ఇంద్రాణి, హరి, శంకర్, ఉమామహేశ్వరరావు, రత్నం, యాకూబ్ కడారి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## రావూరి శ్రీనివాసరావుని పరామర్శించిన ఎంపీ నామ

మధిర టౌన్, ఫిబ్రవరి 5 (మనం న్యూస్): బీఆర్ఎస్ పార్టీ మధిర మండల అధ్యక్షుడు రావూరి శ్రీనివాసరావు కి ఇటీవల హైదరాబాద్ లో ఓ ప్రైవేట్ హాస్పిటల్ నందు శస్త్రచికిత్స జరిగి విశ్రాంతి తీసుకుంటున్న రావూరి శ్రీనివాసరావుని ఆదివారం మధిర లో వారి నివాసానికి ఖమ్మం పార్లమెంట్ సభ్యులు, బీఆర్ఎస్ లోక్ సభాపక్ష నేత నామ నాగేశ్వరరావు, ఖమ్మం జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజులు వెళ్లి తన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట పలువురు కోట వెంకటకృష్ణ, వార్డు కౌన్సిలర్ యన్నం శెట్టి అప్పారావు,మరియు ప్రజాప్రతినిధులు, బీ ఆర్ యస్ పార్టీ నాయకులు ఉన్నారు.

## మడుపల్లి వినాయకుడి గుడిలో అన్నదానం

మధిర, ఫిబ్రవరి 5 (మనం న్యూస్):మధిర మున్సిపాలిటీ పరిధిలోని మడుపల్లి గ్రామంలో ఆదివారం వినాయకుడి గుడి 14వ వార్షికోత్సవం వేడుకలును పద్మశాలీలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథి భరత్ విద్యా సంస్థల అధినేత శీలం వెంకటరెడ్డి విద్యాలత దంపతులు చేతుల మీదుగా అన్నదానం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి భక్తులు అనేక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు అందుకున్నారు.

## హాత్ సే హాత్ పాదయాత్ర జయప్రదం చేయండి

మణుగూరు, ఫిబ్రవరి 5 (మనం న్యూస్): తెలంగాణ కాంగ్రెస్ చీఫ్ రేవంత్ రెడ్డి ప్రజా సమస్యలపై హాత్ సే హాత్ పాదయాత్ర చేయబోతున్నారని మణుగూరు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గురజాల గోపి తెలిపారు.ఆదివారం మండలంలోని స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు ఈనెల 6వ తేదీ ములుగు సమ్మక్క-సారక్క గుడి వద్ద నుంచి హాత్ సే హాత్ పాదయాత్ర మొదలుకాబోతున్నదని తెలియజేశారు.పాదయాత్రకు సంబంధించి ఆయన కాంగ్రెస్ అధిష్టానానికి షెడ్యూల్ కూడా ఇచ్చారని తెలిపారు.దీంతో ఇప్పటికే రేవంత్ రెడ్డి పాదయాత్ర గురించి ప్రకటన కూడా చేశారని ఆయన గుర్తు చేశారు.ప్రజా సమస్యల పై రేవంత్ రెడ్డి చేస్తున్నపాదయాత్రను పినపాక నియోజకవర్గంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులందరు విజయవంతం చేయాలనీ ఆయన పిలుపునిచ్చారు.రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక మెజారిటీతో గెలిచి రాష్ట్రంలో పేద ప్రజల ప్రభుత్వం ఏర్పడుతుందని ప్రజలకు తెలియజేశారు.ఈకార్యక్రమంలో నాయకులు మాజీ ఎంపీటీసీ ముక్కెర లక్ష్మణ్,మండల ఇంచార్జ్ షరీఫ్ నూరుద్దీన్,గొల్ల సాంబయ్య, మోహన్ నాయక్,కిషన్ నాయక్,గురజాల సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## కట్ట మైసమ్మ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో కందాళ విజయమ్మ

కూసుమంచి, ఫిబ్రవరి 5 (మనం న్యూస్): కూసుమంచి మండలం నాయకన్ గూడెం గ్రామంలోని కట్టమైసమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట,పూజ కార్యక్రమంలో. పాలేరు శాసనసభ్యులు కందాల ఉపేందర్ రెడ్డి సతీమణి కందాల విజయమ్మ పాల్గొన్నారు. పాల్గొని,అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కాసాని సైదులు,. వైస్ ఎంపీపీ పద్మా రెడ్డి, డిసిసిబి డైరెక్టర్ ఇంటూరి శేఖర్, మండల పార్టీ అధ్యక్షులు వేముల వీరయ్య,. ఆత్మ కమిటీ చైర్మన్ బాలకృష్ణారెడ్డి,.జిల్లా నాయకులు మల్లేడి వెంకన్న,. సర్పంచ్ లు మందండి పద్మ,. మార్కెట్ కమిటీ డైరెక్టర్ పడిశాల గోపి, ఆత్మ కమిటీ డైరెక్టర్ వాకా సుధారాణి, సోషల్ మీడియా అధ్యక్షుడు వడ్త్యా బాలకృష్ణ ,బానోత్ బిక్షం నాయక్, స్థానిక నాయకులు వార్డ్ మెంబర్లు ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సత్తెమ్మ తల్లి ఆశీస్సులు అందరికీ ఉండాలి

సత్తుపల్లి టౌన్, ఫిబ్రవరి 5 (మనం న్యూస్): ఎంతో మహిమ విశిష్టత కలిగిన సత్తెమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలందరికీ అందాలని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అన్నారు. సత్తుపల్లి మండల పరిధిలోని కిష్టారం - చెరుకుపల్లి - జగన్నాధపురం గ్రామాల నడుమ వేంచేసి ఉన్న సత్తెమ్మ తల్లి ఆలయం వద్ద నిర్వహించిన తిరునాళ్ల మహోత్సవంలో సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య పాల్గొన్నారు. సత్తెమ్మ తల్లి అమ్మ వారిని దర్శించుకుని నిర్వహించిన ప్రత్యేక పూజ కార్యక్రమాల్లో పాల్గొని అమ్మవారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ప్రారంభించారు.

## నియోజకవర్గ రూపురేఖలు తీర్చిదిద్దుతాం: ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి

ఎల్బీనగర్ ఫిబ్రవరి 5 (మనం న్యూస్): ఎల్.బి.నగర్ నియోజకవర్గ పరిధిలోని సాగర్ రింగ్ రోడ్డు నుంచి ఇబ్రహీంపట్నం వైపు వెళ్లే డివైడర్ మధ్యలో ఉన్న చెట్లను సుందరికరణ పనుల్లో భాగంగా ఈ రోజు ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి జోనల్ కమిషనర్ పంకజ మరియు ఇతర జీ.హెచ్.ఏం.సీ.అధికారులచే కలిసి సాగర్ రింగ్ రోడ్డు వద్ద పర్యటించారు.ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ డివైడర్ మధ్యలో ఉన్న చెట్లను అత్యంత సుందరంగా తీర్చిదిద్దుతామని తెలిపారు.నగరం అందంగా కనిపించాలి.రోడ్డపై వెళ్లే ప్రయాణించే ప్రయాణికులకు రోడ్లు శుభ్రంగా ఉండి కనువిందు చేసే విధంగా తీర్చిదిద్దుతామని తెలిపారు.ఎల్.బి.నగర్ నియోజకవర్గ రూపురేఖలు మార్చి అద్భుతంగా తీర్చిదిద్దుతాము అని తెలపడానికి ఇదే నిదర్శనం అని తెలిపారు.రెండు రోజుల్లో సుందరికరణ పనులు ప్రారంభం కానున్నాయి అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్.ఈ.అశోక్ రెడ్డి,సిటీ ప్లానర్ ప్రసాద రావు,హార్టికల్చర్ అధికారిరాజ్ కుమార్,ఎల్.బి.నగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సురేందర్ రెడ్డి మరియు ఇంజనీరింగ్,టౌన్ ప్లానింగ్ అధికారులు పాల్గొన్నారు.

## సప్తదశ ఆలయ వార్షికోత్సవ వేడుకలు

ఎల్బీనగర్ ఫిబ్రవరి 5 (మనం న్యూస్): ఆర్కే పురం డివిజన్ అల్కాపూరి లోని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి, ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయ సప్తదశ ఆలయ వార్షికోత్సవ సందర్భంగా ఆదివారము ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం ఆలయంలో దుర్గా హోమము, నవగ్రహ హోమము, ఆలయ దేవత హోమములు, మహా పూర్ణాహుతి, శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి వారి వ్రతం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారి కల్యాణోత్సవం ఆలయ అర్చకులు ఆధ్వర్యంలో కనుల పండుగ నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ లోకకళ్యాణార్థం దేశంలోని ప్రజలంతా సుఖశాంతులతో ఉండాలని కల్యాణోత్సవ నిర్వహించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో శృంగేరి శంకరమఠం బ్రాంచ్ హెడ్ శ్రీనివాస్, నిర్వాహకులు వీఆర్ గౌరీ శంకర్, విశ్వనాథ శోభనాద్రి, ఎడవెల్లి సూర్యనారాయణ రావు, గౌరీ భాస్కర్, శంకర శర్మ, వ్యాస్ కుమార్, నరసింహమూర్తి ,సుధాకర్ వర్మ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కేసీఆర్ పాలనలోనే ఆర్యవైశ్యులకు గుర్తింపు, గౌరవం దక్కింది

## కార్పొరేషన్ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్త

ఎల్బీనగర్ ఫిబ్రవరి 5 (మనం న్యూస్): ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలోని ఆర్యవైశ్యులకు తగిన గుర్తింపు, గౌరవం దక్కిందని తెలంగాణ రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్త అన్నారు. ఆదివారంఆదివారం హైదరాబాద్ లోని మేడిపల్లి లో జరిగిన ఆర్యవైశ్య సంఘం నూతన కార్యవర్గ పదవీ ప్రమాణ స్వీకార మహోత్సవము కార్యక్రమంలోముఖ్య అతిధి గా ఉప్పల శ్రీనివాస్ పాల్గొని నూతన కార్యవర్గ సభ్యుల చేత ప్రమాణ స్వీకారం చేయించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో ఇన్ని సంవత్సరాల కాలంలో ఆర్యవైశ్యులను గుర్తించి, వారికి ప్రాముఖ్యత ఇచ్చింది. న్యాయం చేసింది, సీఎం కేసీఆర్ ఒక్కరు మాత్రమే అని అన్నారు. ఉప్పల్ భాగాయత్ లో 5 ఎకరాల భూమిని కూడా ఇచ్చారని, రాజకీయంగా కూడా ఆర్యవైశ్యుల కు పదవులు ఇచ్చారని గుర్తు చేశారు. ముఖ్యంగా ఆర్యవైశ్యులకు 4 గురుకి స్టేట్ కార్పొరేషన్ చైర్మన్ పదవులు,11 మందికి మున్సిపల్ చైర్మన్ పదవులు, ఒకరికి ఎమ్మెల్సీ పదవి, ఒకరికి ఎమ్మెల్యే, పదవి, రవీందర్ గుప్తా కి తెలంగాణ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ గా కూడా అవకాశం దక్కింది అని అన్నారు. రాష్ట్రంలో వ్యాపారులు అందరూ ప్రశాంతంగా వ్యాపారం చేసుకుంటున్నారు. రాష్ట్రంలో 24 గంటల కరెంట్ ఇచ్చి కరెంట్ కోతలు లేకుండా చేసి నాణ్యమైన విద్యుత్ ఇస్తున్నారని పవర్ హాలిడేస్ లేకుండా చేశారు.ఆర్యవైశ్య పేదలు కూడా ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు ఉపయోగించుకోవాలని కోరారు.ఆర్యవైశ్యులు వ్యాపారం చేయడంలో మాత్రమే కాదు, సామాజిక సేవలోను ముందుంటారని అన్నారు.ఎటువంటి పదవులు ఇచ్చినా నీతి నిజాయితీ తో కష్టపడి పని చేస్తారని అన్నారు. ఐ వి ఎఫ్ ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నామని, ఆర్యవైశ్య పేదలకు ప్రిలిమినరీ పాస్ అయి, ఐఅఖి చదువుతున్న 24 మంది కి ఒక లక్ష రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో కె.మల్లికార్జున్,. కె.రాజశేఖర్ గుప్త, జిన్నం వేణు,శంభు పాండు గుప్త, గంగాధర్ గుప్త, నరేష్ గుప్త, ప్రకాష్ వార్షి, మేడిపల్లి ఆర్యవైశ్య సంఘం నూతన కార్య వర్గఅధ్యక్షులు వెంకటేష్ గుప్త, ప్రధాన కార్యదర్శి రాంబాబు గుప్త, కోశాధికారి మరియు కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బుద్ధవనంలో పర్యాటకుల సందడి



నాగార్జునసాగర్, ఫిబ్రవరి 5(మనం న్యూస్): ప్రపంచ పర్యాటక కేంద్రాలలో ప్రసిద్ధి చెందిన నాగార్జునసాగర్ ప్రాజెక్టుతో పాటు బుద్ధవనం ప్రాజెక్టు చూడటానికి సుదీర్ఘ ప్రాంతాల నుండి వందలాది మంది ప్రజలుతిలకి ంచడానికి వస్తున్నారు. బుద్ధుని యొక్క జాత క చక్రాలు, స్థూపాలు, జాతక కథలు ప్రసిద్ధి చెందుతూ వస్తున్నాయి. ఆదివారం రోజు ప్రత్యేకంగా ధ్యానకేంద్రం ఏర్పాటు చేయడం వలన మనసు ప్రశాం తంగా ఉండటానికి సుదీర్ఘ ప్రాంత ప్రజలు నాగార్జునసాగర్ బుద్ధవనం చేరుకోవడం విశిష్టత చేకూరుతుంది.

# మంథనిలో రానున్నది బహుజన రాజ్యమే..

### రేవంత్ రెడ్డి సర్వేలో కూడా అదే వెల్లడి..
### 40 ఏళ్లు పాలించిన కుటుంబం మంథనికి ఏం చేసింది..?
### శ్రీధర్ బాబుపై పుట్ట మధూకర్ ఫైర్..!
### నాచారంలో బీఆర్ఎస్‌లో భారీగా చేరికలు..

మల్హర్, ఫిబ్రవరి 05, మనం న్యూస్: మంథని నియోజకవర్గంలో రానున్నది బహుజన రాజ్యమేనని బీఆర్ఎస్ పార్టీ మంథని నియోజకవర్గం ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే, పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ అన్నారు. ఈ మధ్యకాలంలోనే కాంగ్రెస్ పార్టీ పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి చేయించిన సర్వేలో మంథని నియోజకవర్గ వ్యాప్తంగా బహుజన వాదం అంచనాలకు మించి బలపడిందని, మంథని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా బహుజన నాయకులను పరిశీలిస్తున్నట్లుగా కాంగ్రెస్ అధిష్టానం సర్వే రిపోర్ట్ లో పేర్కొన్నట్లు తెలిసిందని జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ అన్నారు. మంథని నియోజకవర్గ వ్యాప్తంగా బహుజన వాదం ఎంత బలంగా ఉందో సర్వే ద్వారా కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి కూడా తెలియడం సంతోషకరమన్నారు. ఆదివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ మండలం నాచారం గ్రామంలో జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్, బీఆర్ఎస్ పార్టీ భూపాలపల్లి జిల్లా యువజన నాయకులు జక్కు రాకేష్ తో కలిసి పర్యటించారు. నాచారం గ్రామ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆకుల సమ్మయ్య, కుసుమ లక్ష్మణ్, ఎడ్ల భిక్షపతి, పెద్ది శ్రీను, మొర్రి కుమార్, మొర్రి పవన్, ఉప్పుల చంద్రం కాంగ్రెస్ పార్టీని వీడి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వీరందరికీ బీఆర్ఎస్ పార్టీ మంథని నియోజకవర్గ ఇన్చార్జి, జెడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ గులాబీ కండువాలు కప్పి సాదారంగా పార్టీలోకి ఆహ్వానించారు. వీరితో పాటు మరో 200 మంది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు టిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ మాట్లాడుతూ.. 99 శాతం బహుజనులు ఉండే మంథని నియోజకవర్గాన్ని ఒక శాతం కూడా లేని ఒక బ్రాహ్మణ కుటుంబం పరిపాలించడమేంటని పుట్ట మధూకర్ ప్రశ్నించారు. దుద్దిల్ల శ్రీధర్ బాబు కోసం కాంగ్రెస్

పార్టీలో 40 ఏళ్ల నుండి జెండాలు మోసిన కార్యకర్తలకు, అనేక ఏళ్ల నుండి ఓట్లేసి గెలిపించిన మంథని నియోజకవర్గ ప్రజలకు చెంచడు నీళ్లు పోయని దుద్దిళ్ల కుటుంబం ఎన్నికలు వచ్చాయంటే బహుజనుల ఓట్ల కోసం మళ్లీ మోసపూరిత మాటలతో మన గ్రామాల్లో పర్యటిస్తారని పుట్ట మధూకర్ అన్నారు. మారుమూల గ్రామీణ ప్రాంతాల్లోని నిరుపేదలు కిడ్నీ సంబందిత వ్యాధులతో బాధపడుతూ డయాలసిస్ కోసం వరంగల్, హైదరాబాద్లాంటి ప్రాంతాలకు వెళ్లి ఇబ్బందులు పడుతుంటే ఆ విషయాన్ని గమనించి రాష్ట్ర ప్రభుత్వం మహదేవ్పూర్ ప్రభుత్వ ఆస్పత్రికి డయాలసిస్ కేంద్రాన్ని మంజూరీ చేస్తే ఆస్పత్రి చైర్మన్గా ఉన్న ఎమ్మెల్యే శ్రీధర్ బాబు కేంద్రం ఏర్పాటులో నిర్లక్ష్యం చేస్తున్నారని పుట్ట మధు మండిపడ్డారు. ఇదే విషయాన్ని బహుజనులు అందరి తరపున భూపాలపల్లి జడ్పీ చైర్ పర్సన్ జక్కు శ్రీహర్షిణి ప్రశ్నించారని, కానీ ఎమ్మెల్యే స్పందన లేదని అన్నారు. కేవలం అధికారం, పదవుల కోసమే ఆరాటపడే ఎమ్మెల్యేకు పేదవర్గాల కష్టాలు, కన్నీళ్లు అవసరం లేదన్నారు. ఒక బహుజన బిడ్డగా నేను మంథని ఎమ్మెల్యేగా గెలిస్తే జీర్ణించుకోలేని బ్రాహ్మణ కుటుంబం నాపై అనేక దృశ్రచారాలు చేశారని మండిపడ్డారు. ఎన్నికల్లో ప్రజలకు మోసపూరిత హామీలతో మంథని ఎమ్మెల్యేగా దుద్దిల్ల శ్రీధర్ బాబు గెలిచాడని పుట్ట మధూకర్ ఫైర్ అయ్యారు. ఎవరు ఎన్ని కుట్రలు చేసినా వచ్చే ఎన్నికల్లో మంథని నియోజకవర్గంలో బహుజన వాదం గెలుస్తుందన్నారు. ముందుగా నాచారం గ్రామంలోని ఎండీ ఫరూక్ తల్లి ఖాజాబీ మృతి చెందగా, కన్నూరి కవిత, శ్రీను ఇద్దరు మృతి చెందగా, బాసాని నర్సమ్మ మృతిచెందగా వారి కుటుంబాలను పుట్ట మధుకర్ జక్కు రాకేష్ కలిసి పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. పుట్ట మధూకర్ వెంట టిఆర్ఎస్ పార్టీ జిల్లా యువజన నాయకులు జక్కు రాకేష్, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కుంభం రాఘవరెడ్డి, రైతుబంధు సమితి మండల అధ్యక్షులు గోనె శ్రీనివాస రావు , పీఏసీఎస్ చైర్మన్ మల్క సూర్య ప్రకాష్ రావు, బీఆర్ఎస్ నియోకవర్గ యూత్ అధ్యక్షులు భూపెళ్ళి రాజు, సర్పంచుల ఫోరం అధ్యక్షులు సిద్ధి లింగమూర్తి, మండల యూత్ అధ్యక్షులు జగరి హరీష్, నాచారం సర్పంచ్ కాసాని రామయ్య, మంథని మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పుట్టపాక శ్రీనివాస్, మండల నాయకులు కోట రవి గౌడ్, తాజొద్దిన్, వాల యాదగిరి రావు, కాసాని శ్రీశైలం, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బోయిని రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

# బతుకు పోరులో ఆగిన నిరుపేద గుండె..

### - అంత్యక్రియలకు చిల్లిగవ్వలేని ధైన్యం
### - మృతుని భార్యకు చేదోడుగా నిలిచిన స్థానికులు
### - ఇంట్లోకి రావొద్దని తాళం వేసిన యజమాని
### - బంధువుల ఇంట్లో తలదాచుకుంటున్న నిర్భాగ్యురాలు

ఎల్లారెడ్డిపేట, ఫిబ్రవరి 5 (మనం న్యూస్): కడు పేదరికం.. పని చే ద్దామంటే సహకరించని శరీరం.. అయినా అతను 62 ఏళ్లు బతుకు బండిని లాగిస్తూ వచ్చాడు. సహకరించని శరీరంతో కూడా ఆయన టైలరింగ్ వృత్తి, అతని భార్య వ్యవసాయ కూలీగా పనిచేస్తూ పూట గడుపుతున్నారు. అన్ని కష్టాలకోరుస్తూ భరిస్తూ వచ్చిన ఆయన గుండె శనివారం ఆగిపోయింది. మృతి చెందిన భర్తకు అంత్యక్రియలు చేసేందుకు కూడా చిల్లిగవ్వ చేతిలో లేక ఆ ఇల్లాలు దిక్కులు చూసింది.. ఆమె దీనస్థితిని గమనించి మేమున్నామంటూ ముందుకు వచ్చిన ఇరుకుపొరుగు వారు దహన సంస్కారాలకు సహకరించారు. ఇంత జరిగినా వారు అద్దెకుంటున్న ఇంటి యజమాని మనసు మాత్రం చలించలేదు. దహన సంస్కారాల కార్యక్రమాలు ముగించుకుని వచ్చిన ఆ ఇల్లాలు ఇంట్లోకి రాకుండా తాళం వేసుకున్నాడు. చేసేదేమి లేని పరిస్థితిలో ఆ మహిళ బంధువుల ఇంట్లో తలదాచుకుంటోంది..ఎల్లారెడ్డిపేట మండల కేంద్రా నికి చెందిన పల్లె సత్యనారాయణ ( 62 ) గత నలభై ఏళ్లగా టైలరింగ్ పని చేస్తూ అతని భార్య శ్యామల వ్యవసాయ కూలీ గా పని చేస్తూ ఏపూటకు ఆ పూట జీవనాన్ని సాగిస్తున్నారు. వీరికి ఒక కూతురు. శనివారం మధ్యాహ్నం సత్యనారాయణ వారు అద్దెకు ఉన్న ఇంట్లో గుండె పోటుతో మృతి చెందారు. భర్త మరణంతో నిశ్చేష్టురాలైన ఆమెకు చేతిలో చిల్లిగవ్వ కూడా లేకపోవడం మరింత కలిచివేసింది. ఏమి చేయాలో పాలుపోక దిక్కులు పిక్కటిల్లేలా రోదిస్తున్న శ్యామలను ఇరుగుపొరుగు వారు ఓదార్చి, గిద్దె చెరువు స్మశాన వాటికలో అంత్యక్రియలకు ఏర్పాట్లు చేశారు. సత్యనారాయణ చితికి నిప్పు పెట్టే వారు కూడా లేకపోవడంతో అతని భార్య శ్యామలే ఆ కార్యక్రమాన్ని పూర్తి చేసింది. ఈ తతంగం ముగిసి ఇంటికి చేరేలోపే ఆ ఇంటి యజమాని ఇంటికి తాళం వేసి ఇంట్లోకి రావ డానికి నిరాకరించాడు. దీంతో ఆ మహిళ బంధువుల ఇంట్లో తలదాచుకుంటోంది. అంత్యక్రియలు పూర్తయినా సంప్రదాయం ప్రకారం తన భర్త కర్మకాండలను నిర్వహించేందుకు కూడా చేతిలో చిల్లిగవ్వ లేక దాతల సహాయం కోసం ఎదురుచూస్తోంది.

### ఇలాంటి వారికైనా డబుల్ బెడ్ రూం కేటాయించాలి

తినడానికి తిండి, నిలువ నీడ లేని శ్యామల లాంటి నిర్భాగ్యులకైనా మంత్రి కెటిఆర్ పెద్ద మనసు చేసుకుని డబుల్ బెడ్ రూం మంజూరు చేయాలనిబిఆర్ఎస్ పార్టీ పట్టణఅధ్యక్షులు బండారి బాల్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. భర్త చనిపోయి తీవ్ర ఆవేదన ఉన్న ఆమెను ఇంట్లోకి రానీయని ఇంటి యజమాని తీరును చూసైనా మరొకరికి ఇలాంటి దుస్థితి కలుగకుండా పాలకులు దృష్టి సారించి, నిలువనీడ కల్పించాలని స్థానికులు విజ్ఞప్తి చేశారు.

# జనసంద్రంగా మారిన కొత్తగట్టు క్షేత్రం

### - ఘనంగా శ్రీ మత్స్యగిరీంద్రుని జాతర

శంకరపట్నం, ఫిబ్రవరి 5, (మనం న్యూస్)ః శంకరపట్నం మండల పరిధిలోని కొత్తగట్టు గ్రామంలో శ్రీ మత్స్య గిరీంద్ర స్వామి జాతర ఆదివారం భక్తులతో కిక్కిరిసిపోయింది. స్వామి వారిని దర్శించుకునేందుకు పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఆలయ చైర్మన్ సాగి మలహల్ రావు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో చర్యలు చేపట్టారు. హుజురాబాద్ రూరల్ సిఐ జనార్ధన్, హుజురాబాద్ ఎసిపి కోట్ల విజయభాస్కర్ రెడ్డి, ఇల్లంతకుంట ఎస్సై తోట తిరుపతి, వీణవంక ఎస్ఐ శేఖర్ రెడ్డి, సైదాపూర్ ఎస్సై ఆరోగ్యం, ఎస్సై తిరుపతి, జమ్మికుంట ఎస్సై యూనిస్, అంజయ్యతోపాటు ఏఎస్ఐలు, హెడ్ కానిస్టేబుల్ కానిస్టేబుళ్లు, హోంగార్డులతో భారీ బందోబస్తు నిర్వహించారు.

కేశవపట్నం ఎస్సై దేశ్ చంద్రశేఖర్ల ఆధ్వర్యంలో సిబ్బంది ట్రాఫిక్‌కు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా చర్యలు తీసుకున్నారు. గుడి దగ్గర సిసి కెమెరాలను ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు పరిశీలించారు. గుట్టపైన భక్తులకు ఎమర్జెన్సీ వైద్య సేవలు, నీటి వసతి, పోలీస్ కంట్రోల్ రూమ్, విద్యుత్ సేవలను ఏర్పాటు చేశారు. కళ్యాణ మహోత్సవ వేడుక అనంతరం, భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ వేడుకల్లో

## ఆర్మీ ఉద్యోగాల్లో ఢిల్లీ ఢిపెన్స్ అకాడమీ సంచలనం

### - ఆర్మీకి ఎంపికైన 218 మంది విద్యార్థులు

కొత్తపల్లి ,ఫిబ్రవరి 5 (మనం న్యూస్): ఇటీవల సూర్యపేటలో నిర్వహించిన ఆర్మీ ఉద్యోగాల ఎంపిక ర్యాలీలో పాల్గొన్న కరీంనగర్ శివారు రేకుర్తిలోని ఢిల్లీ డిఫెన్స్ అకాడమీకి చెందిన విద్యార్థులు తెలంగాణలోనే అత్యధిక సంఖ్యలో సంచలనాత్మకంగా 218 మంది ఆర్మీ ఉద్యోగాలకు ఎంపికైనట్లు ఢిల్లీ డిఫెన్స్ అకాడమీ చైర్మన్ కొత్త సతీష్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వివిధ కేటగిరీల్లో ఆర్మీ ఉద్యోగులకు ఎంపికైన విద్యార్థుల అభినందన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మైత్రి ఛానల్ అధినేత కొత్త జైపాల్ రెడ్డి విద్యార్థులకు పుష్పగుచ్ఛాలు అందించి అభినందించారు. అనంతరం జైపాల్ రెడ్డి మాట్లాడుతూ ఆర్మీ ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థుల ను కలవడం ఎంతో గర్వంగా ఉందన్నారు. ఎన్ని వందల కోట్లు సంపాదించిన దక్కని గౌరవం ఆర్మీ ఉద్యోగులకు దక్కుతుందని, దేశ సేవ చేసే వృత్తిలో ఎంపిక కావడం ఎంతో అదృష్టదాయకమని విద్యార్థుల ప్రతిభను కొనియాడారు. ఢిల్లీ డిఫెన్స్ అకాడమీ చైర్మన్ కొత్త సతీష్ రెడ్డి మాట్లాడుతూ ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అగ్ని వీర్ స్కీం లో మొదటి బ్యాచ్‌లోకి తమ కళాశాల నుండి అత్యధిక సంఖ్యలు 218 మంది ఎంపీకావడం గర్వంగా ఉందన్నారు. అగ్ని వీర్ యొక్క అర్థం మానవ నాగరికతలో అగ్ని ఆవిష్కరించడం ఒక గొప్ప విషయమని, ఈ అగ్ని ఆవిష్కరణ ద్వారానే ప్రపంచ జీవుల్లో మానవుడు అత్యున్నతమైన స్థితిలో కొనసాగుతున్నాడని కావున అగ్నిదేవుని ఆరాధించే దేశంలో ఆర్మీ జవానులకు అగ్ని వీరులుగా నామకరణం చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొండగట్టు దేవాలయ డైరెక్టర్ దాసరి రాజేందర్ రెడ్డి , లక్ష్మీపూర్ మాజీ సర్పంచ్ జంకె రామచంద్రారెడ్డి, జన్నారం విద్యాసాగర్, ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులు వారి తల్లిదండ్రులు, అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

## నందిమేడారం పంప్ హౌస్ అద్భుత నిర్మాణం

### రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఉజ్జల్ భూయాన్

పెద్దపల్లి,ఫిబ్రవరి05(మనంప్రతినిధి) నంది మేడారం పంప్ హౌస్ నిర్మాణం ఒక అద్భుత నిర్మాణమని రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఉజ్జల్ భూయాన్ అన్నారు. ఆదివారం ధర్మారం మండలంలోని నంది మేడారం గ్రామంలోపర్యటించిన రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఉజ్జల్ భూయాన్ నంది మేడారం పంప్ హౌస్‌ను సందర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టు, నంది మేడారం విశిష్టత గురించి ఇరిగేషన్ ఈఎన్సి నల్ల వెంకటేశ్వర్లు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తికి వివరించారు. నంది మేడారం పంప్ హౌస్, అండర్ గ్రౌండ్ సర్జ్‌పూల్, సబ్ స్టేషన్, డెలివరి సిస్టంలను పరిశీలించిన హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి మరో లోకంలోకి వచ్చినట్లు ఉందని, అద్భుత నిర్మానాలు పూర్తి చేసిన ప్రభుత్వానికి, ఇంజనీర్లను హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి అభినందించారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర హైకోర్టు జడ్జి జస్టిస్ నవీన్‌రావు,అడ్మినిస్ట్రేషన్ జడ్జి జస్టిస్ ఎన్.వి.శ్రవణ్‌కుమార్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం.నాగరాజు,జిల్లా కలెక్టర్ సంగీత సత్యనారా యణ, పోలీస్ కమీషనర్ ఆర్ రాజేశ్వరి,ఈఎన్‌సీ ఎన్ వెంకటేశ్వర్లు, న్యాయాధికారులు,ఈఈ ఎన్ శ్రీధర్,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## సాతులూరి దివ్య భానుకు గోల్డ్ మెడల్

ఎన్జీఓస్ కాలనీ, ఫిబ్రవరి 5, మనం న్యూస్ : లయోలా అకాడమీ హైదరాబాద్ నుండి ఎమ్మెస్సీ ఫుడ్ సైన్స్ అండ్ న్యూట్రీషన్ లో సాతులూరి దివ్య భాను 20202022 అకాడమిక్ లో గోల్ మెడల్ అందుకున్నారు. శనివారం ఆల్వాల్ లోని లయోలా అకాడమీ లో జరిగిన 7వ స్నాతకోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన రిటైర్డ్ ఐఎఫ్ఎస్ అధికారి వినోద్ కుమార్ చేతుల మీదుగా దివ్య భాను గోల్డ్ మెడల్ అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు అన్ని రాంగాలలో రాణించి తల్లిదండ్రుల పేరు నిలబెట్టాలని అన్నారు. విద్యార్థులు తాము ఎంచుకున్న రంగంలో ఉన్నత శిఖరాలకు ఎదిగితేనే తాము చదివిన చదువుకు సార్థకత ఉంటుందని, అలాగే విద్యనభ్యసించిన కాలేజీకి కూడా పేరొస్తుందన్నారు. పది మందికి ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి చేరుకోవాలని అన్నారు. విద్యార్థులను ఉత్తములుగా తీర్చిదిద్దుతున్న అధ్యాపకులను ఆయన అభినంధించారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిగా ఉస్మానియా యూనివర్సిటీ పరీక్షల నిర్వహ ణాధికారి ప్రో రాములు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో లయోలా అకాడమీ ప్రిన్సిపాల్, ఇండియా గ్లేవియర్ బోర్డు ప్రెసిడెంట్ ఫాదర్ డా జోజిరెడ్డి, ప్రొఫెసర్లు అంజయ్య, శ్రీనివాస్, కృష్ణంరాజు, కరస్పాండెంట్ అమరరావు, వైస్ ప్రిన్సిపాల్ అరుల్ జ్యోతి, జోసెఫ్‌కుమార్, తైనీస్ తదితరులు పాల్గొన్నారు.

# అవినీతి ప్రభుత్వాన్ని గద్దె దింపుతాం

**- బీజేపీ రాష్ట్ర నాయకులు పెదగాని సోమయ్య**
**- కార్యకర్తల సమన్వయంతో కుటుంబ పాలనకు చరమగీతం**
**- లేగ రామ్మోహన్ రెడ్డి**

పెద్దవంగర, ఫిబ్రవరి 5 (మనం న్యూస్): రాష్ట్రంలో అవినీతి ప్రభుత్వాన్ని గద్దెదించేదాకా మా పోరాటాన్ని ఆపేది లేదనీ బిజెపి రాష్ట్ర నాయకులు పెద్దవంగర శక్తి కేంద్రాల ఇన్చార్జి పెదగాని సోమయ్య అన్నారు, ఆదివారం రోజున మండల కేంద్రంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో బిజెపి మండల అధ్యక్షులు బొమ్మరబోయిన సుధాకర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో పెదగాని సోమయ్య మాట్లాడుతూ మండలంలోని అన్ని బూత్ కమిటీలను, శక్తి కేంద్రాల కమిటీలను త్వరగా పూర్తి చేయాలని సూచించారు, ఫిబ్రవరి 10 నుండి 25వ తారీకు వరకు శక్తి కేంద్రాల్లో జరుగు స్ట్రీట్ కార్నర్ సమావేశాలను విజయవంతం చేయాలని, అదేవిధంగా కేసీఆర్ అవినీతి పాలనను అంతమొందించి బిజెపి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే దిశగా అడుగులు వేయాలని సూచిస్తూ, కెసిఆర్ ప్రభుత్వం పేదలకు డబుల్ బెడ్ రూమ్ లను విస్మరించిందని, దళితులకు మూడు ఎకరాల భూమి ఇవ్వలేదని, కేజీ టు పీజీ ఉచిత నిర్బంధ విద్యను ఊసే లేకుండా చేసిందని, అబద్ధాలు అనే పునాదులపై నిర్మించుకున్న ప్రభుత్వాన్ని వెంటనే కూలదోయాలని, అరచేతిలో వైకుంఠం చూపిస్తున్నటువంటి కల్వకుంట్ల కుటుంబానికి చరమగీతం తక్షణమే పాడాల్సిన అవసరం ఎంతైనా ఉందని పిలుపునిచ్చారు, అనంతరం ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు లేక రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ బిజెపి కార్యకర్తలు ప్రజల మధ్యలో నిత్యం ఉంటూ కేంద్రం ఇచ్చే సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరికి తెలిసేలా చెప్పాలని, అదేవిధంగా నిత్యం ప్రజల మధ్యలో ఉంటూ వారి సమస్యలను చూసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉన్నదని అందుకోసం తెలంగాణలో ఉన్నటువంటి ప్రతి బిజెపి కార్యకర్త నడుం బిగించి ముందుకు వచ్చి సమన్వయంతో పని చేయాలని సూచించారు, ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు రంగు రాముగౌడ్,జిల్లా ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షులు తలారి సోమయ్య, నాయకులు గడపురం భిక్షపతి, సాయిని రవి, జలగం ఆనంద్, జాటోత్ శంకర్, నవీన్, సోషల్ మీడియా కన్వీనర్ పెద్దగోని రాజు తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలి

**- బీజేపి మున్సిపల్ కార్యవర్గ సమావేశం**

గజ్వేల్, ఫిబ్రవరి 05, మనం న్యూస్ః గజ్వేల్ మున్సిపల్ పరిధిలో పెండింగ్‌లో ఉన్న పనులను వెంటనే పూర్తి చేయాలని బీజేపి గజ్వేల్ పట్టణ అధ్యక్షులు ఉప్పల మధుసూదన్ డిమాండ్ చేశారు. ఆదివారం రోజున పట్టణంలోని శివమందిర్‌లో బీజేపి కార్యవర్గ సమావేశాన్ని పట్టణ అధ్యక్షులు ఉప్పల మధుసూదన్ అధ్యక్షతన నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా పట్టణ ఇంచార్జ్ ధరమ్ గురువారెడ్డి హాజర య్యారు. ఈ సందర్భంగా బీజేవైయం జిల్లా ఉపాధ్యక్షులు మనోహర్ యాదవ్ రాజకీయ తీర్మానం ప్రవేశపెట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ గజ్వేల్ పట్టణానికి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు 5 వేల ఇండ్లు నిర్మాణం చేసి అర్హులకు అందిచాలని, పట్టణంలో పెండింగ్‌లో ఉన్న పనులను వెంటనే పూర్తి చేయాలన్నారు. కోటమైసమ్మ రోడ్డు నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని, నిధుల కొరతతో ఆగిపోయిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు త్వరగా పూర్తి చేయడంతోపాటు, పట్టణంలో క్రీడాకారుల సౌకర్యార్థం క్రీడా స్టేడియం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపిసీనియర్ నాయకులు యెల్లు రాంరెడ్డి, చిలివేరి జనార్ధన్, బీజేపి జిల్లా కార్యదర్శి కుడిక్యాల రాములు, బీజేపి కో కన్వీనర్ మహేష్, బీజేవైయం జిల్లా ఉపాధ్యక్షులు మనోహర్ యాదవ్, బీజేపి ఎస్సీ మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి నత్తి శివకుమార్, బీజేపి పట్టణ ప్రధాన కార్యదర్శిలు పెడియాల శ్రీనివాస్, కొలుపుల నరేందర్, పట్టన బీజేపి ఉపాధ్యక్షులు మైన విజయ్, నర్సింహాచారి, సూర్యరావు, మోర్చాల అధ్యక్షులు మర్కంటి ఏగొండ, రజ నీకాంత్, కార్తీక్‌తోపాటు పోలింగ్ బూత్ అధ్యక్షులు పాల్గొన్నారు.

## ఘనంగా బోయరాజశేఖర్ జన్మదిన వేడుకలు

**- శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే రఘునందన్‌రావు**

దుబ్బాక, ఫిబ్రవరి 05, మనం న్యూస్ః బీజేపి జిల్లా కార్యవర్గ సభ్యులు బోయ రాజశేఖర్ జన్మదిన వేడుకలు బీజేపి శ్రేణులు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఆదివారం రోజున అక్బర్‌పేట భూంపల్లి చౌరస్తాలోని ఫంక్షన్ హాల్‌లో బీజేపి జిల్లా కార్యవర్గ సభ్యులు బోయ రాజశేఖర్ జన్మదినం సందర్భంగా బీజేపి శ్రేణులు , అభిమానులు పెద్ద ఎత్తున జన్మదిన సంబరాలు నిర్వహించి రాజశేఖర్ చేతుల మీదుగా కేకు కట్ చేయించారు. ఈ సంబరాల్లో ఎమ్మెల్యే రఘునందన్‌రావు హాజరై రాజశే ఖర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపి పార్టీ కోసం రాజశేఖర్ ఎంతగానో శ్రమిస్తున్నారని, ఆయన మరిన్ని జన్మదిన వేడుకలు ఎంతో సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షిస్తున్నానన్నారు. అంతేకాకుండా భవిష్యత్తులో ఎన్నో అత్యుత్తమమైన బాధ్యతలు స్వీకరించి ఉన్నతమైన స్థానంలో ఉండాలని కోరుతున్నాన న్నారు. అనంతరం రాజశేఖర్ మాట్లాడుతూ తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి పేరుపేరున ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు. ప్రత్యేకంగా తనకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే రఘునందన్‌రావుకు ధన్యవాదాలు తెలిపారు. ఎమ్మెల్యే, ప్రజల ఆశీస్సులతో పార్టీకి, ప్రజలకు మరిన్ని సేవలు అందించేందుకు తాను సిద్ధంగా ఉన్నానన్నారు.

# కాబోయే భావి భారత ప్రధాని కేసీఆర్

**- మండుటెండల్లోనూ పారుతున్న వాగులు**
**- ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి**

గజ్వేల్, ఫిబ్రవరి 05, మనం న్యూస్ః తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను చూసి ఇతర రాష్ట్రాల్లోని ప్రజలంతా సీఎం కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని, కాబోయే భావిభారత ప్రధాని కేసీఆర్ అని రాష్ట్ర ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి అన్నారు. గజ్వేల్ మండలం బూరుగుపల్లి గ్రామంలోని కూడవెల్లి వాగులో చెక్‌డ్యాం వద్ద గంగమ్మతల్లికి ఆదివారం ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ప్రజలంతా సీఎం కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని, ఇందుకు నాందేడ్‌లో జరుగుతున్న భారీ బహిరంగ సభ నిదర్శనమన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల అవసరాల దృష్ట్యా కాళేశ్వరం, కొండపోచమ్మసాగర్, మల్లన్న సాగర్, రంగనాయక సాగర్ వంటి ఎన్నో ప్రాజెక్టుల నిర్మాణం చేసి మండుటెండల్లో సైతం రైతుల పొలాలకు గోదావరినీళ్లను పారించిన ఘనత సీఎం కేసీఆర్‌ది అన్నారు. చేబర్తి చెరువు నుండి ప్రారంభమై మార్కుక్, జగదేవ్‌పూర్, గజ్వేల్‌లోని కొడకండ్ల,బూరుగుపల్లి, సింగాటం, అహ్మదీపూర్, పిడిచెడ్, కొల్గూరు, సిరిసిల్ల నుండి హైయర్ మానేరు వరకు 36 చెక్‌డ్యామ్‌లు నిండుకుంటూ హైయ్యర్ మానేరు వరకు గోదావరి జలాలు పారుతున్నాయన్నారు. రాష్ట్రంలో ఇది ఒక చరిత్ర అని, గత ప్రభుత్వాలకు సాధ్యం కానిది సీఎం కేసీఆర్ స్వల్ప సమయంలోనే భారీ ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టి అసాధ్యాన్ని సుసాధ్యం చేశారన్నారు. నేడు కూడవెల్లి వాగు గోదావరి జలాలతో కళకళలాడుతుందన్నారు. మహాత్మాగాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం దిశగా తెలంగాణ పల్లెలు మారుతున్నాయన్నారు. కాబోయే భావి భారత ప్రధాని కేసీఆర్ అని, రాష్ట్రంలోని ప్రతి పౌరుడు, ప్రజలు కేసీఆర్ వెంటే ఉన్నారన్నారు. కేంద్రంలోని నరేంద్రమోదీ సర్కార్‌ను రాబోయే రోజుల్లో గద్దె దించడం ఖాయమన్నారు.

ఈ కార్యక్రమంలో సర్పంచ్ వంటేరు విజయవర్ధన్‌రెడ్డి, మండల కో ఆప్షన్ అబ్దుల్, రాజు, చంద్ర గౌడ్, స్వామి, భాస్కర్‌రెడ్డి, భరత్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, వాహద్, సత్తయ్య, బీఆర్ఎస్ పార్టీ నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పల్లెలు సుభిక్షంగా ఉండాలి

**- అభయాంజనేయ స్వామి ఆలయ భూమి పూజలో**
**- డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్**

మరిపెడ, ఫిబ్రవరి 5 (మనం న్యూస్): భగవంతుడి ఆశీసులతో ప్రజలు సుఖ సంతోషాలతో పాడి పంటలతో నిండుగా ఉండాలని, ఆలయ నిర్మాణాలతో గ్రామాలకు ఆద్యాత్మికత పెరుగుతుందని డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్ అన్నారు. ఆదివారం ఆయన మరిపెడ మండలంలోని లూనావత్ గ్రామపంచాయతీ పరిధిలో అభయాంజనేయ స్వామి దేవాలయ నిర్మాణం పనులకు భూమి పూజ కార్యక్రమానికి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్రావు, డోర్నకల్ యువనేత రవిచంద్రలతో కలిసి ముఖ్యఅతి థిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం గిరిజన తండాలు గ్రామపంచా యతీగా అభివృద్ధి చెందుతున్నాయని పేర్కొన్నారు. నిత్యం పాడిపంటలతో వర్ధిల్లాలి గ్రామీణ తండాలు సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. కాగా ఈ ఆలయ నిర్మాణం తన సొంత ఖర్చులతో నిర్మిస్తున్నట్లు సర్పంచ్ వీరమల్లు తెలిపారు. కేసీఆర్ విజన్, ఎమ్మెల్యే రెడ్యానాయక్ చొరవతో తండాలో ఎలాంటి లొటు పాట్లు లేవని, అదే విధంగా రానున్న రోజుల్లో గిరిజనుల్లో నూతన ఉత్సాహం నెలకొని ఆర్థికంగా మరింత వృద్ధి చెందాలని కోరుతు ఆలయ నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. అదే విధంగా ఆలయ నిర్మాణం కోసం స్థలం ఇచ్చిన ఎలేందర్ను అభినందించారు. ఈ ఆలయంతో తండాకు నూతన శోభ రానుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎండి అయుబ్ పాషా, మాజీ ఎంపీపీ జి వెంకన్న, లునవాత్ తండా సర్పంచ్ లునావతు వీరమల్లు, ఉప సర్పంచ్ బానోత్ సరోజ లింగ్యా, స్థల దాత ఏలేందర్, గామ పార్టీ అధ్యక్షుడు బద్రు నాయక్, ఉపాధ్యక్షులు కృష్ణ, బిక్షం, బి సైదులు, దేవుజా, రెడ్డి, తదితరులు ఉన్నారు.

## సిద్దిపేట

### మెస్ కాస్మోటిక్ చార్జీలకు అధిక నిధులు కేటాయించాలి

చిన్నకోడూరు, ఫిబ్రవరి 05, మనం న్యూస్ః సాంఘిక సంక్షేమ హాస్టళ్లలో చదువుకునే విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌లో మెస్, కాస్మాటిక్ చార్జీలకు అధిక నిధులు కేటాయించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రెడ్డమైన అరవింద్ అన్నారు. ఆదివారం రోజున ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో చిన్నకోడూరులోని ఎస్సీ హాస్టల్‌ను వారు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టనున్న బడ్జెట్‌లో హాస్టల్‌లో చదువుకునే విద్యార్థినీ విద్యార్థుల కోసం మెస్, కాస్మాటిక్ ఛార్జీలు పెంచే విధంగా బడ్జెట్ రూపకల్పన చేయాలన్నారు. ప్రస్తుతం ఇచ్చే రూ. 60లు దేనికీ సరిపోవడం లేదని, చాలీ చాలని డబ్బులతో విద్యార్థులు జీవనం సాగిస్తున్నారన్నారు. ప్రతి నెల 1, 2, 3 తేదీలలో సంక్షేమ హాస్టళ్లలో చదివే విద్యార్థుల కోసం మెడికల్ క్యాంప్ నిర్వహించాలని, మెస్, కాస్మాటిక్ ఛార్జీలను రూ. 200లకు పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి కర్రోల్ల నవీన్, నాయకులు శ్రీను, రాహుల్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాంకాలమ్మ ఆలయ గడప ప్రతిష్ఠ

కొండపాక, ఫిబ్రవరి 05, మనం న్యూస్ః కొండపాక మండల పరిధిలోని బందారం గ్రామంలో మహంకాళి అమ్మవారి ఆలయం పునర్నిర్మించబడింది. ఆలయ ప్రధాన ద్వార గడపను ఆదివారం రోజున వేద బ్రాహ్మణులచే ప్రతిష్ఠింపజేశారు. బందారం గ్రామంలో సుమారు వేయి సంవత్సరాల క్రితం నిర్మితమైన మహంకాళి అమ్మవారి ఆలయం శిథిలావస్థకు చేరుకోవడంతో గ్రామానికి చెందిన రెడ్డి కులస్తులు ఏకమై ఆలయాన్ని పునర్నిర్మించారు. ఈ కార్యక్రమంలో నిమ్మ దుర్గారెడ్డి, మల్లారెడ్డి, నరసింహారెడ్డి, యాదవరెడ్డి, గాలిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, గందె మహేష్, భిక్షపతి, మోహన్‌రెడ్డి, కర్ణాకర్‌రెడ్డి, రమేష్, యాదగిరి, గంగాదర్, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## క్షత్రియ రామజోగి అసోసియేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ

గజ్వేల్, ఫిబ్రవరి 05, మనం న్యూస్ః స్వరాష్ట్రం ఏర్పడ్డాక తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని కులాలకు అండగా నిలుస్తుందని ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి అన్నారు. ఆదివారం రోజున గజ్వేల్‌లోని సీఎం క్యాంప్ కార్యాలయంలో ఎఫ్‌డిసి చైర్మన్ ప్రతాప్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, రామజోగి అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రామ్ ప్రసాద్ ఆధ్వర్యంలో తెలంగాణ క్షత్రియ రామజోగి అసోసియేషన్ నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ నేతృత్వంలో అన్ని కులాలకు ప్రాధాన్యతనిస్తూ వస్తున్నారన్నారు. అందులో భాగంగా తెలంగాణ క్షత్రియ రామజోగి కులం సమాజానికి అన్ని విధాలా అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఉప్పల మెట్టయ్య, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు నవాజ్ మీరా, తెలంగాన క్షత్రియ రామజోగి అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు గుజ్జేటి వెంకటేశం, ఉపాధ్యక్షులు గుజ్జేటి శ్రీనివాస్, సభ్యులు రామచంద్రం, కిరణ్, రాజు, భారతి, లక్ష్మి, సుమలత, వసంత తదితరులు పాల్గొన్నారు.

# ఆస్ట్రేలియా జట్టుకి కోహ్లీ చుక్కలు చూపించడం ఖాయం

న్యూఢిల్లీ: ఆసియా కప్‌లో భాగంగా ఆఫ్ఘనిస్తాన్‌పై సెంచరీతో కంబ్యాక్ ఇచ్చినప్పటి నుంచి.. భారత స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీ పరిమిత ఓవర్ల క్రికెట్‌లో అద్భుతంగా రాణిస్తున్నాడు. సెంచరీలు, హాఫ్ సెంచ రీలతో చెలరేగిపోతున్నాడు. కానీ, టెస్టుల్లో అతడు సెంచరీ సాధించి 1000 రోజులపైనే అవుతోంది. దీంతో.. ఆస్ట్రేలి యాతో జరగనున్న టెస్టు సిరీస్‌లో సత్తా చాటాలని కోహ్లీ భావిస్తున్నాడు. ఈసారి శతకం చేయాలని గట్టిగా కసరత్తు చేస్తున్నాడు. నాగ్‌పూర్‌లోని ఓల్డ్ విదర్భ క్రికెట్ ఆసోషి యషన్ గ్రౌండ్‌లో కఠోర సాధన చేస్తున్నాడు. అటు అభి మానులు కూడా ఈసారి కోహ్లీ శతక్కొట్టడం ఖాయమని బలంగా నమ్ముతున్నారు.ఈ నేపథ్యంలోనే కోహ్లీని ఉద్దేశించి భారత మాజీ ఆటగాడు ఆకాశ్ చోప్రా కొన్ని ఆసక్తికర వాఖ్యలు చేశాడు. ఆస్ట్రేలియాతో మ్యాచ్ అంటేనే కోహ్లీ చెలరేగిపోతాడని, ఈ టెస్టు సిరీస్‌లో అతడు కనీసం రెండు సెంచరీలైనా సాధిస్తాడని అభిప్రా యపడ్డాడు. ''బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో భారత్, ఆస్ట్రేలి యా మధ్య ఎప్పుడూ తీవ్రమైన పోటీనే ఉంటుంది. ఇదొక చారిత్రత్మక సిరీస్ కాబట్టి, ఇందులో కోహ్లీ పరుగుల వర్షం కురిపించడం తప్పనిసరి. ఆస్ట్రేలియాతో మ్యాచ్ అంటేనే కోహ్లీ ఆకాశమే హద్దుగా చెలరేగిపోతాడు. గతంలోనూ అతడు ఆస్ట్రేలియాపై అద్భుతమైన ప్రద ర్శనలు చేశాడు. ఇప్పుడు ఈ సిరీస్‌లోనూ అతడు విరుచు కుపడతాడని నమ్ముతున్నాను. ఈ నాలుగు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌లో కోహ్లీ కనీసం రెండు సెంచరీలైనా చేస్తాడు'' అంటూ ఓ ఇంటర్వ్యూలో ఆకాశ్ చోప్రా చెప్పుకొ చ్చాడు.అయితే.. బంగ్లాదేశ్‌తో జరిగిన టెస్టు సిరీస్‌లో తాను ఒక విషయం గమనించానని, స్పిన్నర్లను ఎదుర్కొ వడంలో కోహ్లీ కాస్త ఇబ్బంది పడినట్లు కనిపించిందని ఆకాశ్ చోప్రా తెలిపాడు. బంగ్లా సిరీస్‌లో స్పిన్నర్ తైజుల్ ఇస్లాంకు కోహ్లీ రెండు సార్లు తన వికెట్ సమర్పించు కున్నాడని గుర్తు చేశాడు. రీసెంట్‌గానే న్యూజిలాండ్‌తో ముగిసిన వన్డే సిరీస్‌లోనూ.. స్పిన్‌లోనే కోహ్లీ తన వికెట్‌ని కోల్పోయాడన్నాడు. కాబట్టి.. స్పిన్నర్లపై కోహ్లీ దృష్టిపెడితే చాలు అని చోప్రా సూచించాడు.

## రెండు అంశాలపైనే దృష్టిపెట్టాం

### ఆస్ట్రేలియాతో టెస్టు మ్యాచ్‌పై భారత కోచ్ ద్రవిడ్ వ్యాఖ్యలు

న్యూఢిల్లీ: భారత్ - ఆస్ట్రేలియా టెస్టు సిరీస్ ప్రారం భానికి మరో నాలుగు రోజుల సమయమే మిగిలి ఉంది. ఇరు జట్లూ తమ ప్రాక్టీస్‌ను ముమ్మరం చేశాయి. ఈ క్రమంలో టీమ్ఇండియా ప్రధా న కోచ్ రాహుల్ ద్రవిడ్ కీలక వ్యాఖ్యలు చేశాడు. భారత దృష్టంతా కేవలం రెండు అంశా లపైనే ఉందని ద్రవిడ్ తెలిపాడు. నాగ్‌పూర్ వేదికగా ఫిబ్రవరి 9వ తేదీ నుంచి తొలి టెస్టు మ్యాచ్ ప్రారంభం కానుంది. ఈ క్రమంలో ద్రవిడ్ మాట్లాడిన వీడియోను బీసీసీఐ తన ట్విటర్ ఖాతాలో పోస్టు చేసింది. ''ప్రతి ఒక్కరూ ఉత్సాహంతో ఉన్నారు. మళ్లీ టెస్టులు ఆడతుండటం బాగుంది. గత నెలంతా వన్డేలు, టీ20లు ఎక్కువగా ఆడాం. కొంత మంది తెల్ల బంతి క్రికెట్ నుంచి టెస్టులకు మారతారు. దాని కోసం నెట్స్‌లో తీవ్రంగా శ్రమిస్తున్నారు. ఫీల్డింగ్‌లోనూ కష్టపడుతున్నారు. టెస్టులకు ఇదే కీలకం కానుంది. స్లిప్స్‌లో క్యాచ్‌లను ఒడిసిపట్టుకోవడం చాలా ముఖ్యం. కోచింగ్ సిబ్బందిగా మాకెంతో ఉత్సాహంగా ఉంది. ఎందుకంటే గతకొంతకాలంగా విరామం లేకుండా మ్యాచ్‌లను ఆడేశాం. దాదాపు రెండు వారాలు ఖాళీ దొరకడంతో ప్రణాళికలు, సన్నద్ధత కోసం తగినంత సమయం వెచ్చించాం. నెల రోజుల కార్యాచరణను ఈ నాలుగైదు రోజుల్లో చేయడానికి ప్రయత్నిస్తాం'' ''అయితే నా ప్రమాణాలకు నాలుగైదు రోజులు అనేవి స్వల్పమే. ఎందుకంటే నేనెప్పుడూ సుదీర్ఘంగా జరిగే క్యాంప్‌లనే ఇష్టపడతా. అయినా, ఇప్పుడు మాకు సమయం సరిపోతుంది. తప్పకుండా మా కుర్రాళ్ల సత్ఫలితాలను సాధిస్తారనే నమ్మకం ఉంది'' అని రాహుల్ ద్రవిడ్ తెలిపాడు. తొలిసారి 1996-97లో జరిగిన బోర్డర్ - గావస్కర్ ట్రోఫీని భారత్ కైవసం చేసుకొంది. అలాగే 2016-17, 2018- 2019, 2020-2021 సీజన్‌లో టీమ్ఇం డియానే ట్రోఫీని గెలుచుకొంది. ఇప్పుడు ఈసారి ట్రోఫీని కూడా సొంతం చేసుకొంటే.. నాలుగు టెస్టుల సిరీస్‌ను వరుసగా నాలుగో సారి సొంతం చేసుకొన్న జట్టుగా భారత్ అవతరించే అవకాశం ఉంది.

### ముందు ధోని, ఆ తర్వాతే దేశం..

### సురేశ్ రైనా ఆసక్తికర వ్యాఖ్యలు

న్యూఢిల్లీ: టీమిండియా మాజీ క్రికెటర్, మిస్టర్ ఐపీఎల్ సురేశ్ రైనా తాజాగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. అంతర్జాతీయ క్రికెట్ నుంచి ధోని వైదొలిగిన నిమిషాల వ్యవధిలోనే (30 నిమిషాలు) తాను కూడా రిటైర్మెంట్ ప్రకటన చేయడంపై ఎదురైన ప్రశ్నకు బదులిస్తూ రైనా ఇలా అన్నాడు. భారత జట్టుకు నేను ధోని కలిసి చాలా మ్యాచ్‌లలో ఆడాం. చాలా మ్యాచ్‌లలో జట్టును కలిసే గెలిపించాం.ధోని లాంటి గొప్ప మనసున్న వ్యక్తితో కలిసి ఆడటం, అతని సారథ్యంలో జట్టు సభ్యుడిగా కొనసాగడం నిజంగా నేను చేసుకున్న అదృష్టం. ముందుగా నేను ధోని కోసమే ఆడాను, ఆ తర్వాతే దేశం కోసం. అది మా ఇద్దరి మధ్య అనుబంధం అంటూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు సురేశ్ రైనా. ఈ వ్యాఖ్యలు రైనా ఏ ఉద్దేశంతో చేశాడో కానీ, భారత క్రికెట్ అభిమానులు మాత్రం వీటిపై భిన్నంగా స్పందిస్తున్నారు. రైనా దేశాన్ని తక్కువ చేసి, ధోనిని హీరోగా ఊహించుకుంటున్నాడని కొందరంటుంటే.. మరికొందరు రైనా వ్యాఖ్యలను పాజిటివ్‌గా తీసుకుంటున్నారు. మొత్తానికి రైనా చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారాయి.

## దుబాయ్ క్యాపిటల్స్ కెప్టెన్‌గా యూసుఫ్ పఠాన్..

న్యూఢిల్లీ: ఇంటర్నేషనల్ టీ20 లీగ్‌లో దుబాయ్ క్యాపి టల్స్ కీలక నిర్ణయం తీసు కుంది. దుబాయ్ క్యాపిటల్స్ తమ జట్టు కెప్టెన్సీ బాధ్యతలు నుంచి వెస్టిండీస్ స్టార్ ఆటగాడు రోవ్మాన్ పావెల్‌ను తప్పించింది. అతడి స్థానంలో టీమిండియా మాజీ ఆటగాడు యూసుఫ్ పఠాన్‌ను తమ జట్టు కొత్త కెప్టెన్‌గా దుబాయ్ నియమించింది. ఇక ఈ విషయాన్ని దుబాయ్ క్యాపిటల్స్ మెనేజ మెంట్ ట్విటర్ వేదికగా వెల్లడించింది. 'ఇంటర్నేష నల్ టీ20 లీగ్‌లో మిగిలిన మ్యాచ్‌లకు దుబాయ్ క్యాపిటల్స్‌కు యూసుఫ్ పఠాన్ సారథ్యం వహించనున్నాడు. కాగా ఈ టోర్నీలో రోవ్మాన్ పావెల్ అద్భుతమైన వ్యక్తిగత ప్రదర్శనలతో పాటు జట్టును కూడా విజయ పథంలో నడిపించాడు. అయినప్పటికీ పావెల్‌ను జట్టు పగ్గాలు నుంచి దుబాయ్ ఎందుకు తప్పించిందో వెల్లడించలేదు. ఇక యూసుఫ్ పఠాన్ విషయానికి వస్తే.. ఈ టోర్నీలో 8 మ్యాచ్‌లు ఆడిన పఠాన్ కేవలం 56 పరుగులు మాత్రమే చేశాడు.

## దయ చేసి.. ఇలాంటి జ్ఞాపకాలను నాశనం చేయొద్దు: షాహీన్

ఇస్లామాబాద్: పాకిస్థాన్ పేసర్ షాహీన్ అఫ్రిది ఓ ఇంటివాడైన విషయం తెలిసిందే. మాజీ కెప్టెన్ షాహిద్ అఫ్రిది కుమార్తెను షాహీన్ శనివారం వివాహం చేసుకొన్నాడు. అయితే తమ పెళ్లికి సంబ ంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో లీక్ కావడంపై షాహీన్ అఫ్రిది అసహనం వ్యక్తం చేశాడు. కొన్ని ఫొటోలను షాహీన్ తన ట్విటర్‌లో షేర్ చేసినప్పటికీ.. మరికొన్ని ఫొటోలు బయటకు రావడంపై విమర్శలు చేశాడు. వ్యక్తిగతమైన ఫొటోలను షేర్ చేయడం తగదని సూచిం చాడు.'నా భార్య, వారి కుటుంబ సభ్యుల ప్రైవసీకి భంగం కలిగింది. ఇది చాలా బాధాకరం. ఇప్పటికే చాలాసార్లు విజ్ఞప్తి చేసినా ఇలా చేయడం నిరుత్సాహానికి గురిచేస్తోంది. మరోసారి అందరికీ విజ్ఞప్తి చేస్తున్నా. దయ చేసి మా జీవితంలో గొప్ప రోజు జ్ఞాపకాలను నాశనం చేయొద్దు. అందుకోసం మీ అందరి సహకారం కావాలి'' అని షాహీన్ ట్వీట్ చేశాడు. ఈ జంట గతేడాది నిశ్చితార్థం చేసుకున్నారు. కరాచీ వేదికగా షాహీన్ వివాహం జరిగింది. షాదాబ్ ఖాన్, బాబర్ అజామ్, ఫఖర్ జమాన్, సర్ఫరాజ్ ఖాన్ తదితర క్రికెటర్లు హాజరయ్యారు. అంతకుముందు షాహిద్ అఫ్రిది కూడా తన కుమార్తె ఫొటోలను సోషల్ మీడియాలో షేర్ చేశాడు.

## అలా చేస్తే నా కెరీర్లో రిస్కులో పడుతుందని ఆయన చెప్పాడు

### ఆంధ్ర కెప్టెన్ హనుమ విహారి

న్యూఢిల్లీ: ఇటీవల మధ్యప్రదేశ్‌తో రంజీ క్వార్టర్స్‌లో ఆంధ్ర కెప్టెన్ హనుమ విహారి గొప్ప పోరాటం ప్రదర్శించిన సంగతి తెలిసిందే. తొలి రోజు అవేశ్ విసిరిన బౌన్సర్ తగిలి మణికట్టులో చీలిక వచ్చి 16 పరుగుల వద్ద రిటైర్డ్ హర్ట్‌గా వెనుదిరిగాడు. జట్టుకు వీలైనన్ని పరుగులు అందించాలనే ఉద్దేశంతో చేతికి కట్టు ఉన్నా రెండో రోజు పదకొండో స్థానంలో క్రీజులోకి వచ్చాడు. కుడిచేతి వాటం బ్యాటరైన అతను ఎడమచేతి వాటానికి మారి.. ఒక్క చేత్తోనే (కుడి) బ్యాటింగ్ కొనసాగించాడు. నొప్పి బాధిస్తున్నా జట్టు కోసం పోరాడాడు. 20 బంతులు ఎదుర్కొన్న అతను.. రెండు బౌండరీలూ కొట్టాడు. ముందు రోజు స్కోరుకు 11 పరుగులు జత చేసి చివరకు ఎల్బీగా వెనుదిరిగాడు. ఇలా సాహసోపేతమైన నిర్ణయం తీసుకుని గొప్ప పోరాట పటిమను చూపిన విహారిపై అభిమానులతోపాటు పలువురు క్రికెటర్లు ప్రశంసలు కురిపించారు. కెరీర్‌ను రిస్క్‌లో పెట్టి ఇలా చేయడం సరికాదని మరికొంతమంది అభిప్రాయపడ్డారు. జట్టు ఫిజియో కూడా విహారిని గాయంతో బ్యాటింగ్ చేసి కెరీర్‌ను ప్రమాదంలో పడేసుకోవద్దని హెచ్చరించాడట. ఈ విషయాన్ని విహారి ఓ టీవీ షోలో వెల్లడించాడు. 'నేను బ్యాటింగ్ చేయాలనుకుంటున్నాను అని చెప్పినప్పుడు.. బ్యాటింగ్ చేస్తున్నప్పుడు మళ్లీ చేతికి బంతి తగిలితే నా కెరీర్ ప్రమాదంలో పడుతుందని ఫిజియో నాకు 10 సార్లు చెప్పారు. ఈ మ్యాచ్ తర్వాత క్రికెట్ ఆడకుంటే ఇబ్బంది లేదని ఫిజియోకి చెప్పా. కానీ ఈ మ్యాచ్‌లోఆంధ్రా కోసం ఆడకుంటే అది నా మనసును ఎప్పటికీ బాధిస్తుంది. ఆంధ్రాకు కీల కమైన ఈ మ్యాచ్‌లో నేను సరిగ్గా బ్యాటింగ్ చేయలేకపోయా. చివరి వికెట్‌కు 10-15 పరుగులు జోడించగలిగినా ప్రయోజనం ఉంటుందనిభావించి ఆ నిర్ణయంతీ సుకున్నా.జట్టుకోసం ఏదైనా చేయాలనుకునప్పుడు ధైర్యం వస్తుంది' అని విహారి పేర్కొన్నాడు. టెస్టుల్లో టీమ్ఇండియా తరపున అవకా శాలు రాకపో వడంతో కొంతనిరాశతో ఉన్నానని వివరించాడు. విహారి భారత్ తరపున ఇప్పటివరకు 16 టెస్టులు ఆడి 33.56 సగటుతో 839 పరుగులు చేశాడు.

## కాంబ్లీపై ఎఫ్ఐఆర్ నమోదు! మద్యం మత్తులో భార్యపై దాడి..

న్యూఢిల్లీ: టీమ్ఇండియా మాజీ క్రికెటర్ వినోద్ కాంబ్లీ చిక్కుల్లో పడ్డాడు. తాజాగా అతడిపై పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. కాంబ్లీ సతీమణి ఆండ్రియా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం గమనార్హం. తనను దుర్భాషలాడటంతో పాటు దాడికి పాల్పడినట్లు కాంబ్లీపై ఆండ్రియా పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో ముంబయి పోలీసులు కాంబ్లీపై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఆండ్రియా తలకు గాయం కావడంతో ఆమెను ఆసుపత్రికి తరలించారు. మద్యం మత్తులో తనపై దాడి చేశాడని కాంబ్లీ భార్య ఫిర్యాదు చేసినట్లు పోలీసు అధికారులు వెల్లడించారు. ఇప్పటి వరకు వినోద్ కాంబ్లీని అదుపులోకి తీసుకోలేదని పేర్కొన్నారు. అయితే, భార్యపై దాడికి పాల్పడిన సంఘటన శుక్రవారం జరిగినట్లు తెలుస్తోంది. ఫిర్యాదులో పేర్కొన్న దానిని బట్టి.. కుకింగ్ పాన్‌ను విసిరి కొట్టడంతో కాంబ్లీ భార్య తలకు దెబ్బ తగిలిగిందని అధికారులు వెల్లడించారు. శుక్రవారం మధ్యాహ్నం 1.30 గంటల సమయంలో మద్యం తాగి వచ్చిన కాంబ్లీ విపరీతంగా దుర్భాషలాడుతూ ఆమెపై దాడి చేసినట్లు తెలిపారు. కాంబ్లీ భార్య ఫిర్యాదు మేరకు ఐపీసీ సెక్షన్ 324, ఐపీసీ సెక్షన్ 504 ప్రకారం కేసులు నమోదు చేసి విచారణ చేపడుతున్నట్లు పోలీసులు వివరించారు.

## విజయ్ దేవరకొండతో స్టార్ ప్రొడ్యూసర్ భారీ మూవీ?

యువ నటుడు విజయ్ దేవరకొండ ప్రస్తుతం శివ నిర్వాణ దర్శకత్వంలో ఖుషి మూవీ చేస్తోన్న సంగతి తెలిసిందే. స్టార్ నటి సమంత హీరోయిన్ గా నటిస్తున్న ఈ మూవీని మైత్రి మూవీ మేకర్స్ వారు నిర్మిస్తుండగా అతి త్వరలో దీని తదుపరి షెడ్యూల్ జరుగనుంది. రొమాంటిక్, లవ్ ఎమోషనల్ ఎంటర్టైనర్ గా రూపొం దుతున్న ఈ మూవీని అన్ని వర్గాల ఆడియన్స్‌ని అలరించేలా దర్శకుడు శివ నిర్వాణ ఎంతో అద్భుతంగా తెరకెక్కిస్తున్నట్లు చెప్తోంది యూనిట్. ఇక దీని తరువాత ఇప్పటికే గౌతమ్ తిన్ననూరి తో ఒక మూవీ అనౌన్స్ చేసారు విజయ్ దేవరకొండ. అయితే దాని అనంతరం ప్రముఖ టాలీవుడ్ స్టార్ ప్రొడ్యూసర్ దిల్ రాజు తో విజయ్ దేవరకొండ ఒక భారీ మూవీ చేయనున్నారు అనేది లేటెస్ట్ టాలీవుడ్ బజ్. ఇటీవల విజయ్ తో గీత గోవిందం వంటి బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ ని తెరకెక్కించిన పరశురామ్ పెట్ల దర్శకత్వంలో రూపొందనున్న ఈ మూవీకి సంబంధించి ప్రస్తుత స్టోరీ డిస్కషన్స్ ఆల్మోస్ట్ పూర్తి అయ్యాయని అతి త్వరలో ఈ మూవీకి సంబంధించి పూర్తి వివరాలు అధికారికంగా వెల్లడి కానున్నట్లు తెలుస్తోంది.

## గాయాల పాలైన సూర్య డైరెక్టర్!

స్టార్ డైరెక్టర్ సుధా కొంగర ప్రస్తుతం తమిళ బ్లాక్ బస్టర్ మూవీ సూరరై పొట్రు రీమేక్ అయిన అక్షయ్ కుమార్ తో తన హిందీ సినిమా షూటింగ్లో బిజీగా ఉన్నారు. ఈ చిత్రంలో రాధికా మదన్ కథానాయికగా నటిస్తోంది. షూటింగ్ సమయంలో డైరెక్టర్ గాయపడినట్లు వార్తలు వచ్చాయి. ఆమె అదే విషయాన్ని సోషల్ మీడియాలో వెల్లడించడం జరిగింది. సోషల్ మీడియా లో రెండు ఫోటోలను షేర్ చేయడం జరిగింది. తన విరిగిన చేతిని చూపిస్తూ, ఇది చాలా పెయిన్ గా ఉందని, చిరాకు గా ఉన్నాట్లు తెలిపారు. అంతేకాక ఇందుకు నెల రోజుల విశ్రాంతి అవసరం అని పేర్కొన్నారు. ఎలా జరిగిందనే వివరాలు ఇంకా తెలియలేదు. వర్క్ ఫ్రంట్లో, సుధా కొంగర కోలీవుడ్ స్టార్ హీరో సూర్యతో మళ్ళీ ఒక సినిమా చేయాల్సి ఉంది.

## మనం సినిమా

## ఇండియాలో రిలీజ్‌కి రెడీ అవుతోన్న పాకిస్తానీ చిత్రం!

విమర్శకుల ప్రశంసలు పొందిన పాకిస్తాన్ చిత్రం జాయ్‌ల్యాండ్ ఇతర దేశాలలో థియేటర్లలో విడుదల కి రెడీ అవుతోంది. సయీమ్ సాదిక్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంను ఆస్కార్ అవార్డుల కోసం పాకిస్తాన్ తరపున అధికారిక ప్రవేశం గా పంపడం జరిగింది. దురదృష్టవశాత్తు, తుది నామినేషన్లలో స్థానం సంపాదించడంలో విఫలమైంది ఈ చిత్రం. ఈ చిత్రంను ప్రముఖ మల్టీప్లెక్స్ చైన్ పివిఆర్ సినిమాస్ భారతదేశంలో రిలీజ్ చేయనుంది. దీంతో పాటుగా, 6 ఇతర దేశాలలో వేర్వేరు తేదీలలో విడుదల చేయబోతోంది. ఇండియా లో ఈ చిత్రం మార్చి 10, 2023న ప్రేక్షకుల ముందుకు రానుంది. విడుదలకు సంబంధించిన మరిన్ని వివరాలు త్వరలో వెల్లడి కానున్నాయి. అబ్దుల్లా సిద్ధిఖీ సంగీతం అందించిన ఈ చిత్రంలో అలీ జునేజో, రస్తీ ఫరూక్, అలీనా ఖాన్, సర్వత్ గిలానీ మరియు సల్మాన్ పీర్జాదా కీలక పాత్రలు పోషించారు.

## డిజిటల్ ప్రీమియర్‌కి సిద్ధమైన కళ్యాణం కమనీయం

టాలీవుడ్ యంగ్ నటుడు సంతోష్ శోభన్ హీరోగా, ప్రియా భవాని శంకర్ హీరోయిన్ గా నటించిన లేటెస్ట్ మూవీ కళ్యాణం కమనీయం. ఈ చిత్రం సంక్రాంతి పండుగ సందర్భంగా జనవరి 14, 2023 న థియేటర్ల లో విడుదల అయ్యింది. డైరెక్టర్ అనిల్ కుమార్ ఆళ్ల దర్శకత్వం వహించిన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద మంచి వసూళ్లను రాబట్టడం లో విఫలం అయ్యింది. ఇప్పుడు డిజిటల్ ప్రీమియర్ గా ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధం అవుతోంది.ఫిబ్రవరి 10, 2023 న ప్రముఖ ఓటిటి సంస్థ ఆహా వీడియో లో ప్రసారం కానుంది. ఇందుకు సంబంధించిన అధికారిక ప్రకటన ఇంకా వెలువడాల్సి ఉంది. యువి కాన్సెప్ట్స్ బ్యానర్ పై నిర్మించిన ఈ చిత్రంలో దేవీ ప్రసాద్, పవిత్ర లోకేష్, కేదార్ శంకర్ తదితరులు కీలక పాత్రల్లో నటించారు. శ్రావణ్ భరద్వాజ్ ఈ చిత్రానికి సంగీతం అందించారు. ఈ చిత్రం డిజిటల్ ప్రీమియర్ గా ఎలాంటి రెస్పాన్స్ ను సొంతం చేసుకుంటుందో చూడాలి.

## చరణ్ - శంకర్ సినిమాపై లేటెస్ట్ అప్డేట్!

పాన్ ఇండియా స్టార్ హీరో, మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా, డైరెక్టర్ శంకర్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న పొలిటికల్ యాక్షన్ థ్రిల్లర్ ఆర్‌సి15. ఈ చిత్రానికి ఇంకా టైటిల్ ను ఖరారు చేయాల్సి ఉంది. ఈ చిత్రం ను అనౌన్స్ చేసినప్పటి నుండి సినిమా పై అటు ప్రేక్షకుల్లో, ఇటు అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ పాన్ ఇండియా మూవీ లో కియారా అద్వానీ హీరోయిన్ గా నటిస్తుంది. ఈ చిత్రం కి సంబంధించిన షూటింగ్ శరవేగంగా జరుగుతుంది. అయితే నేడు హైదరాబాద్ లో పాటను చిత్రీకరించేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. లేటెస్ట్ సమాచారం మేరకు, హైదరాబాద్ లోని ఓల్ సిటీ లో షూటింగ్ జరగనుంది. ఇదే పాటకు సంబంధించి మిగతా పార్ట్ ను వైజాగ్ మరియు రాజమండ్రి ప్రాంతాల్లో చిత్రీకరించనున్నారు. భారీ బడ్జెట్ తో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని దిల్ రాజు తన హోమ్ బ్యానర్ పై నిర్మిస్తున్నారు. అంజలి, శ్రీకాంత్, ఎస్ జే సూర్య కీలక పాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రానికి మ్యూజికల్ సెన్సేషన్ థమన్ సంగీతం అందించారు. ఈ చిత్రం కి సంబంధించిన మరిన్ని వివరాలు త్వరలో వెల్లడి కానున్నాయి.

## రైటర్ పద్మభూషణ్‌కి యూఎస్‌లో మంచి వసూళ్లు!




యంగ్ నటుడు సుహాస్ హీరోగా నటించిన లేటెస్ట్ మూవీ రైటర్ పద్మభూషణ్. షణ్ముఖ ప్రశాంత్ దర్శకత్వం లో తెరకెక్కిన ఈ ఫ్యామిలీ ఎంటర్టైనర్ ఫిబ్రవరి 3 న థియేటర్ల లో విడుదల అయ్యి ప్రేక్షకులను విశేషం గా ఆకట్టుకుంటుంది. తొలి ప్రీమియర్ నుండే ఈ చిత్రానికి పాజిటివ్ టాక్ రావడం తో బాక్సాఫీస్ వద్ద మంచి వసూళ్లను రాబడుతోంది. ఈ చిత్రం యూ ఎస్ లో మంచి వసూళ్లను రాబడుతోంది. రైటర్ పద్మభూషణ్ చిత్రం యూఎస్ లో 100 కే డాలర్ల కి పైగా వసూళ్లను రాబట్టింది. ఈరోజు అదే దూకుడు కొనసాగే అవకాశం ఉంది. అనురాగ్ రెడ్డి, శరత్ చంద్ర, చంద్రు మనోహరన్ లు నిర్మించిన ఈ చిత్రం లో టినా శిల్పారాజ్, రోహిణీ, ఆశిష్ విద్యార్థి తదితరులు కీలక పాత్రల్లో నటించారు. శేఖర్ చంద్ర, కళ్యాణ్ నాయక్ లు ఈ సినిమా కి సంగీతం అందించారు. ఈ చిత్రం లాంగ్ రన్ లో బాక్సాఫీస్ వద్ద మంచి వసూళ్లను రాబట్టే అవకాశం ఉంది.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises Plot No: 98/1, CIE Phase II, Gandhinagar, Quthabullapur Mandal, Medchal-Malkajgiri, Hyderabad-500 037.Telangana state and Published From H.No:6-3-864/4/B, SBN Arcade, 2nd Floor, Green lands, Opp: Green Park Hotel, Hyderabad - 500016 Telangana State, CHIEF EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.TELTEL/2016/72952. Phone No.040-27819999. E-mail Id: editor@manamnews.com.